



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు


## పామ్ ఆయిల్ రైతులకు లాభదాయక ధరలు

- అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ చర్యలు
- ధరల నిర్ధారణ కమిటీ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు హామీ
- రైతులకు మెరుగైన సేవలే లక్ష్యంగా ఉద్యానశాఖ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి

5



దేశంలోనే తొలిసారి..

## ఏపీ క్యాన్సర్ అట్లాస్ తయారీ

- విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో క్యాన్సర్ నియంత్రణే లక్ష్యమని స్పష్టీకరణ
- క్యాన్సర్ వ్యాధిని నోటిఫై చేసిన మొదటి రాష్ట్రంగా ఏపీ నిలిచిందని వెల్లడి
- ప్రముఖ కాన్సర్ వైద్య నిపుణులు, ఏపీ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయుడితో కలిసి అట్లాస్ విడుదల చేసిన సీఎం

3

ప్రాజెక్ట్‌ల పూర్తిలో..

# దేశంలోనే మేటిగా ఏపీ నిలవాలి

### వచ్చే ఏడాదికి బెంగళూరు - విజయవాడ ఎకనామిక్ కారిడార్ పూర్తి

- రవాణా వ్యయం తగ్గించేలా రాష్ట్రంలో రహదారి ప్రాజెక్టులు
- ఏపీలో 2029 నాటికి రూ.1.4 లక్షల కోట్ల ఎన్‌హెచ్ పనులు పూర్తి లక్ష్యం
- ఓడరేవులు, ముఖ్యమైన ప్రాంతాలను అనుసంధానిస్తూ రోడ్ల నిర్మాణం
- రాష్ట్రంలో జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీశాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

2





అజిత్ పవార్ అంత్యక్రియలకు హాజరైన మంత్రి నారా లోకేష్

4

## గుంటూరు, కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన

- గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించనున్న సీఎం
- కుప్పంలో 3 రోజుల పాటు పర్యటించనున్న ముఖ్యమంత్రి
- పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం
- రూ.675.24 కోట్ల పెట్టుబడులకు ఏడు కంపెనీలతో ఎంఓయూలు

2

## నేతన్నలకు తీపి కబురు!

ఏప్రిల్ 1 నుంచి ఉచిత విద్యుత్

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడి
- మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- మొత్తం 1,03,534 కుటుంబాలకు లబ్ధి
- ప్రభుత్వంపై ఏడాదికి రూ.85 కోట్లకు పైగా భారం

5





### కల్తీనెయ్యిపై అబద్ధాలతో వైసీపీ నేతల యాగీ

- రెవెన్యూ మంత్రి అనగాని

5



### కల్తీకి కేరాఫ్ అడ్రస్ జగన్

- మంత్రి సవిత మండిపాటు

2



### కలియుగ దైవం పవిత్రతను దెబ్బతీసిన జగన్ రెడ్డి

- మంత్రి కొల్లు రవీంద్ర

3



### స్వామివారి ప్రసాదంతో చెలగాటం పాపం

- మంత్రి మండిపల్లి

6



### తిరుమల శ్రీవారికి జగన్ మహాపచారం

- మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు

7



### లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి నిజం

- బయోడైవర్సిటీ బోర్డ్ చైర్మన్ ఎన్.విజయ్‌కుమార్

7

## ప్రాజెక్టుల పూర్తిలో..

# దేశంలోనే మేటిగా ఏపీ నిలవాలి

- వచ్చే ఏడాదికి బెంగళూరు-విజయవాడ ఎకనామిక్ కారిడార్ పూర్తి
- రవాణా వ్యయం తగ్గించేలా రాష్ట్రంలో రహదారి ప్రాజెక్టులు
- ఏపీలో 2029 నాటికి రూ.1.4 లక్షల కోట్ల ఎన్‌హెచ్ పనులు పూర్తి లక్ష్యం
- ఓడరేవులు, ముఖ్యమైన ప్రాంతాలను అనుసంధానిస్తూ రోడ్ల నిర్మాణం
- రాష్ట్రంలో జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రస్తుతం చేపట్టిన రూ.1.40 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులు 2029 నాటికి పూర్తి కావాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జాతీయ రహదారుల సంస్థ, కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ చేపట్టిన వివిధ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా కార్యాచరణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో గురువారం జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారి ప్రాజెక్టులపై సీఎం సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారుల నెట్వర్క్ విస్తరణ, రాష్ట్ర రహదారులు, రోడ్ డెన్సిటీ పెంపు, ప్రస్తుతం ఏపీలో చేపట్టిన ఎన్‌హెచ్ ప్రాజెక్టుల పురోగతి, కొత్త రహదారుల నిర్మాణం, తదితర అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. సరుకు రవాణా వ్యయాన్ని గణనీయంగా తగ్గించటమే లక్ష్యంగా రాష్ట్రంలో రహదారి ప్రాజెక్టులు చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని మూలపేట, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం ఓడరేవులను ఈ జాతీయ రహదారులతో అనుసంధానించాలని ఆదేశించారు. ఈ పోర్టులకు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా సరుకు రవాణా చేసేలా హింటర్ ల్యాండ్‌ను కనెక్టు చేసేలా రోడ్లు నిర్మించాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టులను పూర్తి చేసే విషయంలో దేశంలోనే ఏపీ బెంచ్ మార్క్‌గా ఉండాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం రెండు లేన్లుగా ఉన్న జాతీయ రహదారులను 4 లేన్లుగా, 6 లేన్లుగా మార్చేందుకు ప్రణాళికలు చేపట్టాలని సీఎం సూచించారు. ప్రస్తుతం రూ.42,194 కోట్ల విలువైన జాతీయ రహదారుల నిర్మాణం పురోగతిలో ఉన్నాయని వచ్చే ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాజధాని అమరావతిని అనుసంధానించే బెంగుళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ పనులు 2027 కల్లా పూర్తి కావాలని సూచించారు. ఖరగ్‌పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్‌వే కి కూడా త్వరలోనే డీపీఆర్‌లు సిద్ధం చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయితే ప్రజలకు తక్షణం ప్రయోజనం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాల్సిన వివిధ రోడ్డు ప్రాజెక్టులకు కూడా అనుమతులు తీసుకుని వేగంగా పనులు చేపట్టాలని సూచించారు. కేంద్రానికి ఇవ్వాల్సిన ప్రతిపాదనల్ని కూడా తక్షణమే సమర్పించాలని స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నుంచి విజయవాడ మీదుగా మచిలీపట్నం, రాయపూర్-అమరావతి, మూలపేట పోర్టు-జగదల్ పూర్, రాయపూర్‌లను కూడా అనుసంధానించేలా రహదారుల నిర్మాణం జరగాలని సీఎం నిర్దేశించారు.

### రాష్ట్రంలో రహదారి నెట్వర్క్ విస్తరణ

ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న రహదారి నెట్వర్క్‌ను మరింత విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని రహదారులు భవనాల శాఖను ముఖ్యమంత్రి ఆదేశించారు. రూ.2500 కోట్లతో 6,054 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం చేపట్టేందుకు కార్యాచరణ చేపట్టామని అధికారులు తెలిపారు. ఆధునిక టెక్నాలజీ ద్వారా రహదారుల నిర్మాణం కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు వివరించారు. డేనిష్ ఫైబర్, వేస్ట్ ప్లాస్టిక్ బిటుమిన్, తిరుపతి ఐఐటీ రూపొందించిన నానో కాంక్రీట్ టెక్నాలజీ ద్వారా ప్రయోగాత్మకంగా రోడ్లను వేస్తున్నామని తెలిపారు. 45 వేల కిలోమీటర్ల రాష్ట్ర, జిల్లా రహదారుల్లో ఎక్కడా గుంతలు లేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. రహదారుల నిర్వహణకు అవసరమైన నిధులను సమకూర్చుకోవాలని సూచించారు. రామ్స్ టెక్నాలజీ ద్వారా రోడ్ల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పీపీపీ కింద 709 కిలోమీటర్ల మేర 12 రహదారులను కూడా చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పటిష్టంగా రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఈ సమీక్షకు రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు హాజరయ్యారు.

# గుంటూరు, కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన

- గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించనున్న సీఎం
- కుప్పంలో 3 రోజుల పాటు పర్యటించనున్న ముఖ్యమంత్రి
- పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం
- రూ.675.24 కోట్ల పెట్టుబడులకు ఏడు కంపెనీలతో ఎంఓయూలు



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుంటూరు,కుప్పంలో పర్యటించ నున్నారు. శుక్రవారం గుంటూరులో పర్యటించిన అనంతరం మూడు రోజుల కుప్పం పర్యటనకు సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు.గుంటూరు, కుప్పంలో చేపట్టే మూడు రోజుల పర్యటనలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో మాతా శిశు ఆరోగ్య కేంద్ర భవనాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. నార్త్ అమెరికాలో స్థిరపడిన గుంటూరు మెడికల్ కాలేజ్ పూర్వ విద్యార్థులు గుంటూరు మెడికల్ కాలేజీ అల్యూమిని ఆఫ్ నార్త్ అమెరికా-జింకానా పేరుతో ఏర్పాటు చేసుకున్న సంస్థ ద్వారా రూ.100కోట్ల విరాళాన్ని భవన నిర్మాణం కోసం అందచేశారు. 2018లో ఈ భవనానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ఆయనే ఈ మాతాశిశు కేంద్ర భవనాన్ని ప్రారంభించ నున్నారు. ఈ మాతా శిశు కేంద్రంలో అవసరమైన మెడికల్ ఎక్విప్మెంట్, ఫర్నిచర్ సహా ఇతర సౌకర్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.27కోట్లను కేటాయించింది. ఈ కార్యక్రమం అనంతరం సీఎం చంద్రబాబు నేరుగా తన సొంత నియోజక వర్గమైన కుప్పం వెళ్ల నున్నారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆదివారం సాయంత్రం వరకు కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా సుమారు రూ.690కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. శుక్రవారం మధ్యాహ్నం 2:35గంటలకు కుప్పం చేరుకోనున్న ముఖ్యమంత్రి... తన తొలి రోజు పర్యటనలో భాగంగా రూ.3 కోట్లతో నిర్మించిన అగస్త్య విద్యాచల్ అకాడమీని ప్రారంభించనున్నారు. అనంతరం రూ.10కోట్లతో నిర్మించనున్న 'లెర్నర్స్ అకామిడేషన్' ఫెసిలిటి సెంటర్... రూ.2కోట్లతో చేపట్టే ఓబెరాయ్ విజిటర్స్ సెంటర్‌కు సీఎం శంకుస్థాపన చేయనున్నారు.అలాగే కుప్పంలోని స్వర్ణ నవదిశ సెంటర్‌లో లైబ్రరీ, కో-వర్కింగ్ స్పేస్, ఆదిత్య బిర్లా మల్టీ-స్కిల్ సెంటర్‌ను ప్రారంభించనున్నారు. ఏటా 350 మంది యువతకు ఉపాధి శిక్షణ ఇచ్చేలా ఈ సెంటర్ తీర్చిదిద్దారు. దీంతోపాటు... పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా కాంగుంది హెరిటేజ్ విలేజ్,బౌల్డరింగ్ పార్క్, పున్నమి రిసార్ట్‌లను ప్రారంభించనున్నారు. దీంట్లో భాగంగా కుప్పంలో రూ.4 కోట్ల విలువైన సీఎస్ఆర్ నిధుల పర్యాటకాభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు.

### పెట్టుబడులపై ఎంఓయూలు... ఈ-సైకిళ్ల పంపిణీ

ఇక రెండో రోజు పర్యటనలో భాగంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి సీఎం వరుస సమావేశాలు, కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా బెగ్గలపల్లె పంచాయితీలో వివిధ వర్గాలకు సామాజిక భద్రత పెన్షన్లను స్వయంగా సీఎం పంపిణీ చేయనున్నారు. ఆ తర్వాత 5,555 ఈ-సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం శనివారం సాయంత్రం 4:00 గంటలకు 7 కొత్త పరిశ్రమలతో ఎంఓయూలు కుదుర్చుకునే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. వీటి ద్వారా రూ.675.24 కోట్ల పెట్టుబడులు, సుమారు 12,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. రూ.200 కోట్లతో ఎంఏఎఫ్ క్లాతింగ్, రూ.180 కోట్ల పెట్టుబడితో న్యూట్రీ ఫీడ్స్, రూ.137.1 కోట్ల పెట్టుబడితో ఇన్-ఫేజ్ వరల్డ్ పార్క్ వంటి సంస్థలు కుప్పం కేంద్రంగా పరిశ్రమలు స్థాపించనున్నాయి. ఇవే కాకుండా మరో నాలుగు కంపెనీలతో ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందాలు జరగనున్నాయి. ఇక కుప్పం నియోజకవర్గాన్ని 'నెట్ జీరో'గా మార్చే ప్రణాళికను ప్రారంభించడంతో పాటు, సుర్బానా జురాంగ్ రూపొందించిన కుప్పం మాస్టర్ ప్లాన్, మోడల్ బస్‌స్టాండ్ డిజైన్లను సీఎం సమీక్షిస్తారు. ఇక ఆదివారం పర్యటన చివరి రోజున పార్టీ కేడర్‌తో సమావేశం కానున్నారు. అలాగే కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథార్టీ అడ్వైజరీ కమిటీతో సమావేశమై... నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి కీలక సమీక్ష చేపట్టనున్నారు. ఆదివారం సాయంత్రం మూడు గంటల తర్వాత ముఖ్యమంత్రి కుప్పం నుంచి అమరావతికి తిరిగి పయనం అవుతారు.

## కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్

- తిరుమల లడ్డూ కల్తీ జరిగిందని సిట్ తేల్చినా బుకాయింపు
- మంత్రి సవిత మండిపాటు

అమరావతి (చైతన్యరథం): తిరుమల వెంకన్న ఆస్తులను దోచుకోవాలన్న కుట్రతో పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని జగన్ కల్తీ చేయించారని రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె



మాట్లాడుతూ తిరుమల లడ్డూ కల్తీ జరిగిందని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ స్పష్టం చేసిందన్నారు. పామాయిల్, ఇతర కెమికల్స్‌తో లడ్డూ కల్తీ జరిగిందని, అసలు నెయ్యే వాడలేదని సిట్ స్పష్టం చేసిందన్నారు. జంతుకొవ్వు లేదు కదా... అని చేసిన తప్పు కప్పిపుచ్చుకోడానికి వైసీపీ బ్యాచ్ బుకాయిస్తోందన్నారు. తిరుమల లడ్డూ కల్తీజరగడం వాస్తవమన్నారు. మద్యం కల్తీచేయడమే కాకుండా చివరికి వెంకన్న ప్రసాదాన్ని సైతం కల్తీ చేశారని మండి పడ్డారు. కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్ అని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. తిరుపతి లడ్డూ కల్తీ విషయంలో చట్టంతనపని తాను చేసుకు పోతుందని మంత్రి సవిత స్పష్టం చేశారు.

## దేశంలోనే తొలిసారి..

# ఏపీ క్యాన్సర్ అట్లాస్ తయారీ

- విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో క్యాన్సర్ నియంత్రణే లక్ష్యమని స్పష్టీకరణ
- క్యాన్సర్ వ్యాధిని నోటిపై చేసిన మొదటి రాష్ట్రంగా ఏపీ నిలిచిందని వెల్లడి
- ప్రముఖ కాన్సర్ వైద్య నిపుణులు, ఏపీ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయుడితో కలిసి అట్లాస్ విడుదల చేసిన సీఎం




అమరావతి (చైతన్యరథం): ఏపీలో వివిధ రకాల క్యాన్సర్లను నియంత్రించేలా కార్యాచరణ చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దేశంలో కేన్సర్ వ్యాధిని నోటిపై చేసిన తొలి రాష్ట్రంగా ఏపీ అవతరించింద న్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణులు, ఏపీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయుడితో కలిసి కాన్సర్ స్క్రీనింగ్ అట్లాస్‌ను సీఎం విడుదల చేశారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ స్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి రూపొందించిన ఈ అట్లాస్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలిదశలో 2.9 కోట్ల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి నమోదు చేసిన వివరాలతో ఈ అట్లాస్‌ను రూపొందించారు. విజన్ స్టేట్మెంట్ ద్వారా 2030 నాటికి అడ్వాన్స్ క్యాన్సర్ ట్రీట్మెంట్,మిషన్ స్టేట్మెంట్ ద్వారా ముందస్తు స్క్రీనింగ్ టెస్టులతో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను తగ్గించేలా అట్లాస్ ద్వారా కార్యాచరణ చేపట్టనున్నారు. హెల్త్ ఎడ్యుకేషన్, క్యాన్సర్ పట్ల ప్రజల్లో అవగాహన, ప్రివెన్షన్, స్క్రీనింగ్, ఎర్లీ డిటెక్షన్ వంటివి క్యాన్సర్ కేర్ స్ట్రాటజీలో వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ పురుషులు, మహిళల నుంచి నమోదు చేసిన సమాచారం ఆధారంగా చికిత్సలు, సర్జికల్, రేడియేషన్, మెడికల్ ట్రీట్మెంట్ వారీగా అట్లాస్‌లో వివరాలు పొందుపరిచారు.రాష్ట్రంలోని 28జిల్లాల్లో ఏ ప్రాంతంలో ఎంతమంది, ఏరకమైన క్యాన్సర్ రోగులు ఉన్నారో గుర్తించేందుకు, స్థానికంగా చికిత్సలు అందించేందుకు వీలుగా సమాచారం తెలిసేలా ఈ అట్లాస్‌కు రూపకల్పన చేశారు.

ప్రస్తుతం ఏపీలో 32,657మంది క్యాన్సర్‌బాధితులు ఉన్నారని...ఐసీఎంఆర్, ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం 2030 నాటికి 20శాతం కేసులు పెరుగుదల ఉంటుందని డాక్టర్ నోరి దత్తాత్రేయుడు వివరించారు. దేశంలోనే తొలిసారిగా ఏపీలో క్యాన్సర్ అట్లాస్ రూపకల్పన జరిగిందని స్పష్టం చేశారు. రోగులను మ్యాపింగ్ చేసి 23 బోధనా సుపత్రులు, జిల్లా ఆస్పత్రుల ద్వారా రోగులకు డే కేర్ కీమోథెరపీ, పాలియేటివ్ కేర్ చికిత్స అందించే అవకాశం ఉందని అన్నారు.

మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ అందించేందుకు వివిధ సంస్థలు,ఎన్ఆర్ఐల నుంచి కూడా సహకారం తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లో క్యాన్సర్ వ్యాధిపట్ల అవగాహన పెరిగిందని.. ముందస్తు పరీక్షలు చేయించుకునేందుకు ప్రజలు ముందుకు వస్తున్నారన్నారు.

## వైసీపీ హయాంలో రక్తం పారితే..

# పల్నాడులో నీళ్లు పారిస్తున్న కూటమి ప్రభుత్వం



- ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటాం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

నరసరావుపేట (చైతన్యరథం): తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశమని, పార్టీ ఆశయాలను, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కాలేజ్ గ్రౌండ్‌లో పల్నాడు టీడీపీ జిల్లా అధ్యక్షుడు జానీ సైదా ప్రమాణస్వీకార కార్యక్రమానికి గురువారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతనంగా నియమితులైన జిల్లా కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పల్నాడు జిల్లా గతంలో అరాచక శక్తుల కబంధహస్తాల్లో చిక్కుకుందని, అటువంటి పరిస్థితుల నుంచి ప్రజలను కాపాడింది తెలుగుదేశం పార్టీనేనని అన్నారు. పార్టీ కోసం చంద్రయ్య లాంటి అనేక మంది కార్యకర్తలు ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. అలాగే కోడెల శివప్రసాద్ లాంటి గొప్ప నాయకుడిని కూడా గత వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బంది పెట్టిందని పేర్కొన్నారు. టీడీపీ కార్యకర్తల అంకితభావం, కృషి వల్లే గత ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పార్టీ విజయాన్ని సాధించగలిగిందని మంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పల్నాడులో అనేక మంది నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, చిలకలూరిపేట ఎమ్మెల్యే పుల్లారావు, ఆయన కుమారుడిని కూడా వేధింపులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, కార్యకర్తల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు జిల్లా డీఆర్సీ సమావేశానికి ముందే పార్టీ కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమై వారి ప్రతీ అంశాన్ని చర్చిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కార్యకర్తలకు, నాయకులకు ప్రభుత్వం తరపు నుంచి పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్నాడు గ్రామాల్లో శాంతి, సామరస్యాలు నెలకొన్నాయని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

గత ప్రభుత్వం పల్నాడు జిల్లా గ్రామాల్లో రక్తం పారిస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం నీళ్లు పారిస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యి కుట్రదారులను వదిలేదే లేదు



- కలియుగ దైవం పవిత్రత దెబ్బతీసిన జగన్‌రెడ్డి
- పాలు సేకరించకుండా నెయ్యి ఎక్కడి నుండి తెచ్చారు
- హైందవ సంప్రదాయాలను అవమానించిన జగన్‌రెడ్డిని ప్రజలు క్షమించరు
- మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరిక

అమరావతి (చైతన్యరథం): ఒక్క లీటర్ పాలుకూడా సేకరించని కంపెనీ టీటీడీకి 60లక్షల లీటర్ల నెయ్యి ఏ విధంగా సరఫరా చేసిందో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు,ఎక్సైజ్‌శాఖల మంత్రి కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ.. స్వామివారికి సరిపడా నెయ్యి సరఫరా చేయాలంటే రోజుకి 4లక్షల లీటర్ల పాలు అవసరం.. కానీ, అసలు పాలే సేకరించని కంపెనీకి ఆర్డర్లు ఇచ్చి,వారిద్వారా హవాలా పద్ధతిలో వైసీపీ నేతల ఖాతాల్లోకి కోట్లాది రూపాయలు ఎలా వచ్చాయో సిట్ నివేదికల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అప్పటి టీడీడీ చైర్మన్ పీఏ అకౌంట్లోకి కోట్లాది రూపాయలు ఎందుకు.. ఎలా.. ఎవరి కోసం వచ్చాయి? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, ఏం జరగలేదు, కల్తీ లేదు.. అని బుకాయించడం సరి కాదు. 2019–24 మధ్య నిబంధనలను సడలించి, పాలు లేకుండానే నెయ్యిని ఎలా సేకరించారో ప్రజలందరికీ తెలుసు. మీ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎంత ప్రయత్నించినా, వాస్తవాలు దాగవు. కేవలం కాగితాల మీద కంపెనీలు సృష్టించి, తక్కువ ధరకే నెయ్యి ఇస్తామన్న కంపెనీలకు కాంట్రాక్టులు కట్టబెట్టి, ఆ ముసుగులో కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారు. ఎన్.డి.డి.బి ఇచ్చిన నివేదికలో తిరుమలకు సరఫరా చేసిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు స్పష్టంగా తేలింది. సుప్రీంకోర్టు కూడా దీనిపై సీబీఐ అధికారులతోకూడిన సిట్‌తో విచారణ జరిపిస్తోంది. జగన్‌రెడ్డికి హిందూ మతం మీద నమ్మకం లేదు. హైందవ సాంప్రదాయాలపై ఎలాంటి నమ్మకం లేదు. ఎన్.డి.డి.బి నివేదికలో జంతువుల కొవ్వు కలిసిందని తేలితే.. దానిపై బుకాయించాలని జగన్‌రెడ్డి చూస్తున్నారు. ఈ దుర్మార్గానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత జగన్‌రెడ్డిపై ఉందని మంత్రి కొల్లు డిమాండ్ చేశారు.

### హిందూ మతంపై నమ్మకంలేని జగన్

తిరుమల దేవాలయానికి ఇతర మతస్తులు వెళ్తే డిక్లరేషన్ ఇవ్వాలనే నియమం ఉంది. దేశ ప్రధాని, రాష్ట్రపతి, విదేశీ అధ్యక్షులు సైతం గౌరవంగా డిక్లరేషన్ ఇచ్చారు. గతంలో అబ్దుల్ కలాం వెళ్ళినప్పుడు ఇచ్చారు, విదేశీ అధ్యక్షులు వెళ్ళినప్పుడు ఇచ్చారు, సోనియా గాంధీ వెళ్ళినప్పుడు ఇచ్చారు. కానీ జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా ఆ డిక్లరేషన్ ఇవ్వలేదు. కానీ జగన్‌రెడ్డి 5 ఏళ్లలో ఒక్కసారి కూడా ఆ నియమాన్ని పాటించలేదు. పైగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించేటప్పుడు దంపతులతో కలిసి వెళ్లాలనే సాంప్రదాయాన్ని కూడా పక్కన పెట్టారు. అంటే వ్యవస్థలపై ఎంతటి నమ్మకం ఉందో అర్థం చేసుకోవచ్చు. డిక్లరేషన్ మీద సంతకం పెడితే, అన్యమతస్థులే అని ఒప్పుకున్నట్టు అవుతుంది కాబట్టి, రాజకీయంగా నష్టం వస్తుందనే ఉద్దేశంతోనే ఐదేళ్లపాటు ఆ డిక్లరేషన్ ఇవ్వకుండా, అక్కడ ఉన్నటువంటి అధికారులను భయపెట్టి లోపలికి వెళ్లారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో తిరుమలలో జరిగిన పాపాల పరిహారం కోసం నేడు ప్రక్షాళన జరుగుతుంటే, దాన్ని రాజకీయం చేయాలని వైసీపీ నేతలు చూస్తున్నారు. చేసిన తప్పును కప్పిపుచ్చు కోవడానికి కోర్టులకి వెళున్నారు. కోర్టులు కూడా మొట్టికాయలు వేస్తున్నాయి. ఇప్పటికైనా నిజం ఒప్పుకుని స్వామివారి ముందు క్షమాపణ కోరాలని మంత్రి కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు.

# చాగంటి కోటేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి అనిత

విశాఖపట్నం (చైతన్యరథం): భారతీయ సనాతన ధర్మం, మతసామరస్యం, నైతిక విలువలపై సమాజాన్ని మేల్కొలిపే దిశగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చేస్తున్న కృషి మరువలేనిదని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో ప్రభుత్వ సలహాదారు (నైతిక విలువలు), ఆధ్యాత్మిక ప్రవచన చక్రవర్తి చాగంటి కోటేశ్వరరావుని మంత్రి అనిత మర్యాదపూర్వకంగా కలిశారు. పాయకరావుపేట నియోజక వర్గ ప్రజలకు చాగంటి ప్రవచనాలు అందేలా చేయాలని, అలాగే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించు కోవాలని ఆయనను కోరారు. ఈ విన్నపానికి స్పందించిన చాగంటి కోటేశ్వరరావు, ఫిబ్రవరి నెలలో పాయకరావుపేట నియోజకవర్గానికి విచ్చేస్తానని హామీ ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి అనిత తెలిపారు. ఆధ్యాత్మిక ప్రవచనాల ద్వారా ప్రజల్లో నైతిక విలువలు మరింత బలపడతాయని ఆమె ఆకాంక్షించారు.



చైతన్యరథం









## అజిత్ పవార్ అంత్యక్రియలకు హాజరైన మంత్రి నారా లోకేష్

బారామతి/మహారాష్ట్ర (చైతన్యరథం): విమాన ప్రమాదంలో మృతి చెందిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ భౌతిక కాయాన్ని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం బారామతిలో నిర్వహించిన అజిత్ పవార్ అంత్యక్రియల్లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. దివంగత అజిత్ పవార్‌కు నివాళులర్పించిన వారిలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీనేత లావు కృష్ణదేవరాయలు, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఉన్నారు.







# కల్తీనెయ్యిపై అసెంబ్లీలో చర్చిద్దాం

### - డిప్యూటీ సీఎం పవన్



విశాఖపట్నం (చైతన్యరథం): గత పాలకులు నెయ్యే లేకుండా రసాయనాల మిశ్రమాన్ని తిరుమలకు సరఫరా చేశారని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ విమర్శించారు. జనసేన ఎమ్మెల్యేలతో గురువారం వర్చువల్‌గా జరిగిన సమావేశంలో పవన్ మాట్లాడుతూ రసాయనాలతో లడ్డూ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని చెప్పారు. భక్తుల ఆరోగ్యాన్ని దెబ్బతీసిన వైసీపీ అరాచకాలను ప్రజలకు చెబుదామన్నారు. శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంపై శాసనసభలో చర్చిద్దామని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా క్షేమమే ధ్యేయంగా బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనాలని సూచించారు.

**రైల్వేకోడూరు ఎమ్మెల్యే వ్యవహారంపై..**

రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై వచ్చిన ఆరోపణలపై సమావేశంలో చర్చ జరిగింది. త్రిసభ్య కమిటీ విచారణకు వచ్చి అరవ శ్రీధర్ వివరణ ఇవ్వాలని నిర్ణయించారు. కమిటీ నివేదిక ప్రకారం పవన్ కల్యాణ్ చర్యలు తీసుకుంటారన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే జనసేన లక్ష్యంగా వైసీపీ తప్పుడు ప్రచారం చేయిస్తోందని పవన్ దృష్టికి సభ్యులు తీసుకెళ్లారు.

**రెండు జిరాఫీల దత్తత**

విశాఖ నగరంలోని ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గురువారం సందర్శించారు. తన తల్లి అంజనా దేవి జన్మదినం సందర్భంగా జూపార్క్ లోని రెండు జిరాఫీలను ఏడాదిపాటు దత్తత తీసుకుంటున్నట్లు పవన్ ప్రకటించారు. రెండు జిరాఫీలకు ఏడాదిపాటు అయ్యే ఖర్చు మొత్తం భరించనున్నట్లు తెలిపారు. జంతు సంరక్షణకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జూ పార్కులో నూతనంగా నిర్మించిన ఎలుగుబంట్ల ఎన్‌క్లోజర్‌ను పవన్ ప్రారంభించారు. అనంతరం కంబాలకొండ ఎకో పార్కులో నగరవనాన్ని ప్రారంభించారు.



# మండలి ప్రివిలేజ్ కమిటీ సమావేశం

అమరావతి (చైతన్యరథం): శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ సమావేశం అసెంబ్లీ కమిటీ హాల్‌లో కమిటీ చైర్మన్ బీటీ నాయుడు అధ్యక్షతన గురువారం సుదీర్ఘంగా కొనసాగింది. ప్రొటోకాల్ ఉల్లంఘనపై ఆరుగురు ఎమ్మెల్సీలు చేసిన ఫిర్యాదులపై కమిటీ విచారణ చేపట్టింది. ఈ మేరకు సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసి కమిటీ ముందు హాజరుపరిచింది. అనంతపురం అప్పటి జిల్లా కలెక్టర్ గంధం చంద్రుడు, డీఆర్వో గాయత్రీ దేవి, ఎంపీడీవోలు డీఎంకే బాషా, దామోదర్ రెడ్డి, తహశీల్దార్లు పి.శ్రీనివాసులు, ప్రియదర్శిని, విశాఖపట్నం డీఆర్వో భవానీ శంకర్, ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య, తదితరులు కమిటీ ముందు హాజరై తమ వివరణ ఇచ్చారు. కొందరు అధికారులు పొరపాటు జరిగిందని అంగీకరిస్తూ భవిష్యత్తులో పునరా వృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జయేంద్ర భరత్, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పండుల రవీంద్రబాబు, తలశిల రఘురామ్, రాజగోల్ల రమేష్ యాదవ్‌తో పాటు శాసనమండలి ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# నేతన్నలకు తీపి కబురు!

## ఏప్రిల్ 1 నుంచి ఉచిత విద్యుత్

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడి
- మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- మొత్తం 1,03,534 కుటుంబాలకు లబ్ధి
- ప్రభుత్వంపై ఏడాదికి రూ.85 కోట్లకు పైగా భారం

అమరావతి (చైతన్యరథం): నేతన్నలకు ఎన్నికల్లో ఇచ్చిన మరో కీలక హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లను ఉచితంగా అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ పథకం అమలులో భాగంగా ఏడాదికి రూ.85 కోట్ల మేర ప్రభుత్వ ఖజానాపై భారం పడనున్నట్లు తెలిపారు. తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ జరిగిందని సుప్రీంకోర్టు నియమించిన సిట్ తేల్చిందని, ఆ తప్పులను కప్పిపుచ్చుకోడానికి జగన్ బ్యాచ్ బుకాయిస్తోందని మండిపడ్డారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబునాయుడు నేతలన్నలకు అండగా ఉంటున్నారన్నారు. 2014-19 టీడీపీ పాలన నేతన్నలకు స్వర్ణయుగమన్నారు. గత ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చుతోందన్నారు. దీనిలో భాగంగా నేతన్నలకు ఇచ్చిన కీలక హామీ ఉచిత విద్యుత్ పథకం అమలుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వచ్చే ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ పథకం అమలు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. మగ్గం కలిగిన నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం ఉన్న చేనేతలకు 500 యూనిట్లు ఉచితంగా అందజేయనున్నామన్నారు. మగ్గం కలిగిన 93 వేల కుటుంబాలు, మర మగ్గాలు వాడుతున్న 10,534 కుటుంబాలు మొత్తం 1,03,534 కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకంతో లబ్ధి కలుగనుందన్నారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వంపై ఏడాదికి రూ.85 కోట్లకుపైగా భారం పడనున్నట్లు వెల్లడించారు. మగ్గం వాడే నేతన్నకు నెలకు రూ.720లు, ఏడాదికి రూ.8,640లు ఆదా కానున్నట్లు తెలిపారు. మర మగ్గం వాడేవారికి నెలకు రూ.1800లు, ఏడాదికి రూ.21,600లు ఆర్థికంగా లబ్ధి కలుగుతున్నట్లు వెల్లడించారు.




### నేతన్నలకు ఆర్థిక భరోసా

రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, ఆర్థిక భరోసా కలిగించేలా నిర్ణయాలు తీసుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు. ఇందులో భాగంగా అధికారంలోకి రాగానే 50ఏళ్ల నిండిన నేతన్నలకు నాలువేల రూపాయల పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ఇలా రాష్ట్రంలో 87,280 మందికి నేతన్నలకు పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్లు పెంచడం వల్ల నేతన్నకు నెలకు రూ.1000 చొప్పున్న ఏడాదికి రూ.12 వేల మేర అదనపు ఆర్థిక లబ్ధి కలుగుతోందన్నారు. గడిచిన రెండు నెలల్లో ఆప్కో ద్వారా చేనేత సహకార సంఘాలకు రూ.7 కోట్ల మేర బకాయిలు చెల్లించామన్నారు. ఈ ఏడాది మొదటి విడత త్రిఫ్ట్ ఫండ్ నిధుల్లో భాగంగా రూ.1.67 కోట్లు మంజూరు చేశామన్నారు. ఎన్‌హెచ్డీసీ ద్వారా నూలుపై 15 శాతం రాయితీ అందజేస్తున్నామన్నారు. నేతన్నలకు ఇచ్చే ప్రాసెసింగ్ ఛార్జీలు పెంచామని మంత్రి సవిత వెల్లడించారు.

### నేతన్నలకు గౌరవప్రదమైన జీవనమే లక్ష్యం

నేతన్నలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పనలో భాగంగా కీలక ఒప్పందాలు చేసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. కో ఆప్టెక్స్, టాటా తనేరియా, బిర్లా ఆద్యం సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. ఆప్కోలో రెడీ మేడ్ దుస్తుల అమ్మకాలతో నేతన్నలకు ఉపాధి పెరిగిదన్నారు. ఈ కామర్స్ ద్వారా చేనేత వస్త్రాలను విక్రయిస్తున్నామన్నారు. విశాఖలో 5 ఎకరాల్లో రూ.172కోట్లతో యూనిటీ మాల్ నిర్మిస్తున్నామన్నారు. ఎమ్మిగనూరు, రాయదుర్గం, మైలవరం, పామిడిలో టెక్స్ టైల్స్ పార్కులు, మంగళగిరిలో మెగా టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేయనున్నామన్నారు. ధర్మవరంలో రూ.30 కోట్లతో మెగా క్లస్టర్ నిర్మిస్తున్నామన్నారు. పిఠాపురంలో మెగా క్లస్టర్ నిర్మాణానికి చర్యలు ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో రూ.10.44 కోట్లతో 10 మినీ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో ఏపీ చేనేత రంగం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. జాతీయ స్థాయిలో ప్రకటించిన ఓడీ ఓపీ అవార్డుల్లో రాష్ట్రానికి తొమ్మిది అవార్డులొస్తే, వాటిలో నాలుగు అవార్డులు చేనేత ఉత్పత్తులకే వచ్చాయన్నారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలకు గాను జాతీయ స్థాయిలో ఒక బంగారు పతకం లభించిందన్నారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు.

ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా పాల్గొన్నారు.

---

### కల్తీనెయ్యిపై అబద్ధాలతో
## వైసీపీ నేతల యాగీ
**- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్**

అమరావతి (చైతన్యరథం): శ్రీవారి లడ్డూ కల్తీపై నిజాలు నిగ్గు తేలటంతో వైసీపీ నేతలు దిక్కుతోచక నోటికొచ్చినట్లు మాట్లాడుతూ సర్కస్ ఫీట్లు చేస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. లడ్డూ కల్తీ జరిగిందని సాక్షాత్తూ సుప్రీంకోర్టు నియమించిన సిట్ తేల్చినా అలవాటైన అబద్దాలతో వైసీపీ నేతలు నానా యాగీ చేస్తున్నారని మండిపడ్డారు. చుక్క పాలు వాడకుండా రసాయనాలతో తయారైన కల్తీ నెయ్యిని వినియోగించి తయారుచేసిన శ్రీవారి లడ్డూలను ఏళ్ల పాటు భక్తులకు తినిపించారని విమర్శించారు. తప్పులు చేసి ఎదురు దాడి చేయడం వైసీపీ నేతలకు బాగా అలవాటు అన్నారు. లడ్డూ నాణ్యతలో రాజీ పడేలా అప్పటి వైసీపీ నేతలు టీటీడీ నిబంధనలను సైతం మార్చారని గుర్తుచేశారు. కల్తీ నెయ్యితో 300 కోట్ల రూపాయాలను దోచుకున్నారని ఆరోపించారు. శ్రీవారికి చేసిన మహా పాపానికే 11 సీట్లుకు వైసీపీ పరిమితమయిందని మంత్రి అనగాని దుయ్యబట్టారు.



## పామ్ ఆయిల్ రైతులకు లాభదాయక ధరలు

- అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ చర్యలు
- రైతుల ఆదాయం పెంపే లక్ష్యం, వారి సంక్షేమంపై దృష్టి
- ధరల నిర్ధారణ కమిటీ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు హామీ
- రైతులకు మెరుగైన సేవలే లక్ష్యంగా ఉద్యానశాఖ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి



అమరావతి (చైతన్యరథం): పామ్ ఆయిల్ సాగుచేస్తున్న రైతులసంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా, వడ్డేశ్వరంలోని ప్రైమ్ హిల్ క్రెస్ట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఉద్యాన, పట్టు పరిశ్రమలశాఖ డైరెక్టర్ కార్యాలయ నూతన భవనాన్ని మంత్రి అచ్చెన్నాయుడు గురువారం ప్రారంభించారు. ఈ నూతన కార్యాలయ ప్రారంభం ద్వారా ఉద్యాన, పట్టు పరిశ్రమలశాఖ పరిపాలనా కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించడానికి దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు. తదనంతరం 2025 - 26 నూనె సంవత్సరానికి పామ్ ఆయిల్ గెలల ధరను లెక్కించే సూత్రాన్ని నిర్ణయించేందుకు, ఆయిల్ పామ్ ధరల నిర్ధారణ కమిటీ సమావేశం..మంత్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆయిల్ పామ్ పరిశ్రమ, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఆయిల్ పామ్ రంగానికి సంబంధించిన వివిధకీలక అంశాలైన ఓ.ఇ.ఆర్. శాతం/ నూనె శాతం (Oil Extraction Rate), పామ్ నట్ రికవరీలు, తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయిల్ పామ్ విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 1.97లక్షల మంది రైతులు 2.49 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు చేస్తుండగా, ఇది 24 జిల్లాలు, 371 మండలాలకు విస్తరించిందన్నారు. హెక్టారుకు సగటు 19.81టన్నుల ఉత్పాదకతతో ఆయిల్ పామ్ రైతులకు మంచి ఆదాయం లభిస్తోందన్నారు. ఏపీ ఆయిల్‌పామ్ చట్టం - 1993, నియమాలు-2008 ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ ఫ్యాక్టరీ జోన్ల కేటాయింపు, నాణ్యమైన మొక్కల సరఫరా, సాంకేతిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 24 కంపెనీలు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుండగా, 15 ప్రాసెసింగ్ యూనిట్లు గంటకు 736 మెట్రిక్ టన్నుల క్రషింగ్ సామర్థ్యంతో పనిచేస్తున్నాయన్నారు. ఇండోనేషియా, మలేషియా, కోస్టారికా వంటి దేశాల నుండి దిగుమతి చేసుకున్న నాణ్యమైన విత్తన మొలకలతోపాటు దేశవాళీ రకాల మొక్కలను రైతులకు అందిస్తున్నామని, 30 నర్సరీలు, మూడు సీడ్ గార్డెన్ల అభివృద్ధితో భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. 2024-25 నూనె సంవత్సరానికి 19.42% ఓఈఆర్ అమలుతో మెట్రిక్ టన్నుకు సగటు రూ.19,579 ధర లభించగా, ఇది గత పదేళ్లలో అత్యధికమని, దీంతో రైతుల్లో నమ్మకం పెరిగిందన్నారు. 2025-26లో 24,535 హెక్టార్లలో కొత్తతోటల విస్తరణ సాధించామని, ఇప్పటి వరకు రూ.181.28కోట్ల నిధులు విడుదల చేసి రైతుల ఖాతాల్లో నేరుగా జమచేశామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న జాతీయ నూనె గింజల మిషన్ ద్వారా ఉచిత మొక్కలు, సాగు ప్రోత్సాహకాలు, అంతర పంటలకు సహాయం,బిందు సేద్యం పరికరాలపై రాయితీలు అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ లక్ష్య సాధక నిర్ణయాలతో ఆయిల్ పామ్ రాష్ట్ర రైతులకు స్థిరమైన,లాభదాయక ఆదాయపంటగా మారుతోందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, ఉద్యానవనశాఖ సంచాలకులు శ్రీనివాసులు, ఉద్యాన అదనపు సంచాలకులు, ఇతర ఉన్నతాధికారులు, ఆయిల్ పామ్ రైతులు, ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అరకు ఉత్సవ్

- ప్రారంభించిన మంత్రులు కందుల దుర్గేష్, సంధ్యారాణి
- టెంట్ సిటీ, హోమ్‌స్టేల అభివృద్ధికి శంకుస్థాపన
- అంతర్జాతీయ పర్యాటకంగా తూర్పు తీరం..
- కూటమి ప్రభుత్వ సంకల్పమని దుర్గేష్ వెల్లడి
- అరకు పర్యావరణహితంగా తీర్చిదిద్దుతామని హామీ
- తమిళ్‌లో ప్రసంగిస్తూ జిల్లా కలెక్టర్‌పై ప్రశంసలు



అరకు (చైతన్యరథం): రాష్ట్ర పర్యాటక ప్రాభవాన్ని ప్రపంచపటంలో నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్ర మంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో కలిసి 'అరకు ఉత్సవ్-2026'ను వైభవంగా ప్రారం భించారు. లంబసింగిలో టెంట్ సిటీ, పోలవరం జిల్లా మారేడుమిల్లిలో హోమ్‌స్టేల అభివృద్ధి ఏర్పాటు తదితర పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక కళాకారు లను మంత్రులు సన్మానించారు. రాబోయే పదేళ్లలో ప్రతి కుటుంబానికి ఒక పర్యాటక ఉపాధి" లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉద్ఘాటించారు. అరకు ఉత్సవ్ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌కు తమిళ్‌లో ప్రత్యేక అభినందనలు తెలిపారు. అరకును ఆంధ్రా ఊటీ అంటారు.. తమిళనా డు ఊటిని ఆంధ్రా అరకు అనేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మహారాష్ట్ర మాజీ సీఎం అజిత్ పవార్ అంత్యక్రి యలకు వెళ్లాల్సి రావడంతో నేటి కార్యక్రమానికి హాజరుకాలేదు.. త్వరలోనే వారు అరకు సందర్శిస్తారని తెలిపారు. శుక్రవారం ఉప సీఎం పవన్‌కళ్యాణ్ ఈ ఉత్సవాల్లో పాల్గొంటారని వెల్లడించారు. ఆసియాలోనే అతిపెద్ద సీ (సముద్రం - విశాఖ), సన్ (సూర్యుడు - అనకాపల్లి), స్కై (ఆకాశం - అరకు) పండుగగా ఈ ఉత్సవాలను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు తీరాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే తమ సంకల్పమని తెలిపారు. "జల్-జంగిల్-జమీన్" (నీరు-అడవి-భూమి) స్ఫూర్తితో అరకును పర్యావరణహిత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. మారేడుమిల్లి క్లస్టర్‌లోని 5 గ్రామాల్లో 33 గిరిజన హోమ్‌స్టేల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించామన్నారు.. తద్వారా ఎకో టూరిజం అభివృద్ధి చేయడంతో పాటు గిరిజనుల జీవన ప్రమా ణాలు పెంపునకు కృషి చేస్తున్నామన్నారు. లంబసింగిలో రూ. 6.50 కోట్లతో రాష్ట్రంలోనే తొలిసారిగా 15 జియోడెసిక్ టెంట్లతో కూడిన 'టెంట్ సిటీ'ని, రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ ద్వారా రూ.5 కోట్లతో క్యారవాన్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా అరకు పైనరీ, చింతపల్లి కాఫీ ఎస్టేట్, ముంచింగిపట్టు, మారేడుమిల్లి, గాంధీ నగర్ రిజర్వాయర్ వంటి ప్రాంతాల్లో రోడ్డు ఆధారిత గ్రామీణ పర్యాటకం కోసం క్యారవాన్, క్యాంపింగ్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పీఎం జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ పథకం ద్వారా రూ. 1.23 కోట్లతో గిరిజన హోమ్‌స్టేలు ఏర్పాటు చేస్తున్నామన్నారు అలాగే ఏటికొప్పాక వారసత్వాన్ని చాటేలా రూ.3 కోట్లతో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అరకు, పాడేరు, లంబసింగిలలో 60 హోమ్ స్టేలను గుర్తించామని తెలి పారు. అరకు కాఫీ తోటలను పర్యాటకంతో అనుసంధానం చేసి గిరిజన రైతులకు లాభం చేకూర్చేలా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. 2019-24లో పర్యాటకం, పర్యావరణం పూర్తిస్థాయిలో నాశనమైందని, కనీసం పర్యాటక ఉత్సవాలను కూడా గత ప్రభుత్వం నిర్వహించకుండా విస్మరించిందని మండిపడ్డారు.విశాఖ మన్యంలోని గిరిజన యువతకు తమ సొంత ఇళ్లే ఆదాయ వనరులుగా మారడం, స్థానిక వంటకాలకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం మేం సాధించిన అతిపెద్ద విజయమని తెలిపారు.ఆంధ్రుడి ఆతిథ్యం ఇప్పుడు ప్రపంచ పర్యా టకులకు 'సరికొత్త చిరునామాగా మారుతోందని ఆనందం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో అక్రమ మద్యంపై ఉక్కుపాదం

- వైసీపీ పాలనలో ఎక్సైజ్ వ్యవస్థను నాశనం చేశారు
- సొంత ఆదాయం కోసం అక్రమాలకు పాల్పడ్డారు
- కల్తీ మద్యంతో ప్రజల జీవితాలు నాశనం చేశారు
- నవోదయంతో సారా రహిత రాష్ట్రంగా ఏపీని మార్చాం
- ఏపీ ఎక్సైజ్ వ్యవస్థను దేశానికి ఆదర్శంగా మారుద్దాం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు




మంగళగిరి (చైతన్యరథం): గత ఐదేళ్ల పాలనలో అస్తవ్యస్తంగా మారిన ఎక్సైజ్ శాఖను మళ్లీ గాడిలో పెట్టామని, రాష్ట్ర ప్రజల సంక్షేమం ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళగిరి ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో ఎక్సైజ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎక్సైజ్ శాఖను నాశనం చేస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రక్షాళన చేశామన్నారు. ఎక్సైజ్ శాఖలో తీసుకున్న నిర్ణయాలు, పాలసీ అమలులో పారదర్శకత కారణంగా ఈ ఏడాది సంక్రాంతి పండుగను ప్రజలు చాలా సంతోషంగా జరుపుకున్నారు. పొరుగు రాష్ట్రాల నుండి స్వస్థలాలకు వచ్చిన వారితో రాష్ట్ర ఎక్సైజ్ పెరిగింది. గతంలో ప్రారంభించిన 'నవోదయం' కార్యక్రమం ద్వారా సారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నాము. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే నాన్-డ్యూటీ పెయిడ్ లిక్కర్, కల్తీ మద్యంపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కల్తీ మద్యం వల్ల చిన్న వయసులోనే మహిళలు వితంతువులుగా మారుతున్న ఉదంతాలు తనను కలిచివేశాయి. గతంలో జంగారెడ్డిగూడెంలో ఎంతో మంది చిన్న వయసులోనే వితంతువులుగా మారిన ఘటనలు చూశాను. అందుకే సారా నిర్మూలన విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించడం, సారా రహిత రాష్ట్రంగా ఏపీని ప్రకటించడం సంతోషంగా ఉంది. మొలకలచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం ఘటనల నేపథ్యంలో 'సురక్ష యాప్' వినియోగం ద్వారా శాఖపై ప్రజలకు నమ్మకం పెరిగింది. ప్రతి బాటిల్ నాణ్యతను తనిఖీ చేసే వ్యవస్థను బలోపేతం చేశామన్నారు. ఎక్సైజ్ శాఖలోని ఉద్యోగుల ప్రమోషన్లు ఇతర సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నీతిగా, నిజాయితీగా పనిచేసే అధికారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అక్రమ మద్యం రవాణా చేసే వారిపై, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## లడ్డూ కల్తీపై మేము చెప్పిందే నిజమైంది..

- రసాయనాలతో తయారీ మహా పాపం
- స్వామివారి ప్రసాదంతో చెలగాటం పాపం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



విజయవాడ (చైతన్యరథం): తిరుపతిలో లడ్డూ ప్రసాదాల తయారీలో జరిగిన కల్తీ వ్యవహారంపై గతంలో ప్రతిపక్షంలో ఉన్న పుడే అనుమానం వ్యక్తం చేశామని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. నాడు చెప్పినట్టే సుప్రీం కోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తులో నెయ్యి కల్తీ జరి గిందని, ఆ కల్తీ నెయ్యితోనే శ్రీవారి లడ్డూలు, ప్రసాదాలు తయారు చేసినట్టు నిగ్గు తేలిందన్నారు. చుక్క పాలు కూడా లేకుండా రసాయనాలతో నెయ్యి తయారు చేసి కోట్లాది లడ్డూలు సరఫరా చేయడం మహాపాపమని మంత్రి మండిపడ్డారు. తప్పు చేయలేదని చెప్పేవారు ఎందుకు ముందస్తు బెయిల్ కోసం కోర్టుల చుట్టూ తిరిగారని ప్రశ్నించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో 1.61 కోట్ల కిలో ల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో 60 లక్షల కిలోలు కల్తీ నెయ్యితో ప్రసాదాలు తయారయ్యాయని, దీనివల్ల కోట్ల రూపా యల శ్రీవారి నిధులు దుర్వినియోగమయ్యాయని ఆరోపించారు. టీటీడీ నిబంధనలను నీరుగార్చి అర్హత లేని కంపెనీలకు టెండర్లు కట్టబెట్టి తిరుమలను అక్రమాల పుట్టగా మార్చారని విమర్శించారు. ఇప్పటికైనా కల్తీ చేసిన వారు తప్పు తెలుసుకుని స్వామివారిని క్షమాపణ కోరాలని హితవుపలికారు.

## జనాభా లెక్కలపై అవగాహన కల్పించాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్
- కలెక్టర్లతో వీడియా కాన్ఫరెన్స్‌లో సమీక్ష



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో జనాభా లెక్కల సేకరణ 2027పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కలెక్టర్లకు స్పష్టం చేశారు. రానున్న 2027 జనాభా లెక్కల సేకరణ, 175 అసెంబ్లీ నియోజ కవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు, డిస్పెన్సరీలు, ఐఎంఎస్ ఆసుపత్రుల నిర్మాణానికి భూమి కేటాయింపు, పాజిటివ్ పబ్లిక్ పెరెసెప్షన్ అంశాలపై జిల్లా గురువారం సచివాలయం నుంచి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందుగా 2027 జనాభా లెక్కల సేకరణ సన్నాహక ఏర్పాట్లపై మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణకు ఇప్పటికే రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ తగిన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని, వాటిని తప్పక పాటించి ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని స్పష్టం చేశారు. ప్రజల్లో అవగాహనకు ప్రత్యేక ఐఈసీ మెటీరియల్‌ను ప్రచురించి అన్ని జిల్లాలకు పంపాలని సెన్సస్ డైరెక్టర్ జె.నివాస్‌ను ఆదేశించారు. అంతకుముందు రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు ప్రక్రియ ప్రగతిని కలెక్టర్లతో సమీక్షించారు. అనంతరం డిస్పెన్సరీలు, ఐఎంఎస్ ఆసుపత్రుల నిర్మాణానికి భూమి కేటాయింపు తదితర అంశాలపై సమీ క్షించారు. సెన్సస్ డైరెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ రానున్న జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని మొదటిదశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్(హెచ్ఎల్ఓ), రెండవ దశ పాపులేషన్ ఎన్యుమరేషన్ (పీఈ)జరుగుతుందని వివరించారు. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబరు 30 వరకూ హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 3వ వారంలో ప్రిన్సిపల్ సెన్సస్ అధిరారులు, మున్సిపల్ కమిషనర్లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ పాల్గొన్నారు. అలాగే వర్చువల్‌గా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఐఅండ్‌పీఆర్ డైరెక్టర్ కెఎస్.విశ్వనాథన్, జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదు

- అందుకే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత సివిల్స్ శిక్షణ
- ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాల్ని అందిపుచ్చుకోవాలి
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- విజయవాడ అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో మంత్రి ఆకస్మిక తనిఖీ

విజయవాడ (చైతన్యరథం): ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాల్ని అందిపుచ్చుకుని నిరుద్యోగ యువత కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలు సాధించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఉద్బోధించారు. గురువారం విజయవాడ అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో మంత్రి డిఎస్‌బీవీ స్వామి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్లో సిబ్బంది బోధన తీరు, అభ్యర్థులకు అందుతున్న సౌకర్యాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ...విద్య ద్వారానే సమాజంలో పేదరికాన్ని రూపుమాపగలమన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాదనే ఉద్దేశంతో రాష్ట్రంలో 340 మంది ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత సివిల్స్ శిక్షణ ఇస్తున్నాం. శిక్షణ కాలంలో శిక్షణతో పాటు మెటీరియల్, వసతి భోజనం ఉచితంగా అందిస్తున్నాం. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాల్ని అందిపుచ్చుకుని కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలు సాధించాలి. రాష్ట్రంలో నిరుద్యోగాన్ని రూపు మాపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్, దేశ విదేశాలు తిరిగి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడంతోపాటు ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ యువత అభ్యున్నతికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు.



# లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి నిజం

- జగన్‌రెడ్డి పాలనలో అక్రమాలు నిజం
- ఒక ముఠాగా తయారై కుట్ర చేశారు
- సిట్ నివేదికలో నిజాలు వెల్లడయ్యాయి
- అయినా అక్రమాలను కప్పిపుచ్చుకుంటున్నారు
- నెయ్యి కోట్ల ప్రజాధనం అప్పనంగా దోచేశారు
- అప్పటి పాలకవర్గం సమాధానం చెప్పి తీరాలి
- వైవీ సుబ్బారెడ్డి నోరు మెదపాలి
- బయోడైవర్సిటీ బోర్డ్ చైర్మన్ ఎన్.విజయ్‌కుమార్



మంగళగిరి(చైతన్యరథం): పాలు లేకుండా నెయ్యి తయారీ జరిగినట్లు సిట్ నివేదిక ఇవ్వడంతో జగన్ పని గోవింద అని ఏపీ బయోడైవర్సిటీ బోర్డ్ చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ అన్నా రు. గురువారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. గత వైసీపీ పాలనలో తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యినే వాడాడు..ఇది మహాపాపం, అపరాధం, మహాపచారం.. నిజం ఎప్పటికైనా గెలవాలి.. నిజమే గెలవాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తిరుమల లడ్డు ప్రసాదం రెండురోజులకే పాడవుతుం దని ఐదేళ్ల జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మొత్తుకున్నాం. పట్టించుకోకుండా కల్తీని కొనసాగించారు. సుప్రీంకోర్టు నియమించిన సిట్ కల్తీ నెయ్యి వినియోగించిన విషయం మీద దర్యాప్తు చేపట్టి నివేదిక సమర్పించింది. 2019-24 మధ్య కాలంలో లడ్డు ప్రసాదానికి వినియోగించే నెయ్యిని ఐదేళ్ల పాటు కల్తీ చేశారని సిట్ తేల్చింది. ఉత్తరాఖండ్‌లో ఉండే భోళే బాబా డైరీ దాని అనుబంధ సంస్థలు, తమిళనాడులో ఉండే ఏఆర్ డైరీ, ఆంధ్రప్రదేశ్‌లో ఉండే వైష్ణవి డైరీ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో మల్ గంగ డైరీలు, మరోక కంపెనీలు అన్నీ కలిపి తిరుమల టీటీడీకి కల్తీ నెయ్యిని సరఫరా చేశాయి. దీనికి సంబంధించిన కొంతమంది అరెస్టు చేశారు.. మరి కొంతమంది పేర్లు ఛార్జీషీట్‌లో చేర్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తిరుమలకు వచ్చిన నాలుగు ట్యాంకర్ల మీద అనుమానం వచ్చి నాలుగు ట్యాంకర్లను నమూనా లను సేకరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నాలుగు నమూ నాలను ఎన్‌డీడీబీ (నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు) గుజరాత్, ఆనంద్‌లో ల్యాబ్‌కు పంపించారు. వాళ్లు పరిశీలించి ఇది పక్కాగా కెమికల్స్‌తో తయారు చేసిన నెయ్యి అని నిర్ధారించారు. సుప్రీంకోర్టు సిట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సిట్ దాదాపు 15-16 నెలల పాటు దర్యాప్తు చేపట్టి సినిమా మొత్తం మళ్లీ చూపించింది. ఏంటం టే.. ఇది పామాయిల్‌లో కెమికల్స్‌ను వినియోగించి చేశారు.. అసలు ఇది నెయ్యే కాదన్నారు. ఏ భోళే బాబా, ఏ ఏఆర్ డైరీ, ఏ వైష్ణవి డైరీ, ఏ ప్రిమియర్ డైరీ ద్వారా అయితే నెయ్యి సరఫరా చేయించారో.. ఇవన్నీ ఫేక్ సంస్థలు.. ఈ సంస్థల్లో తయారైంది నెయ్యి కాదు.. భోళే బాబా, మిగిలిన వారితో కలిసి ఒక ముఠాగా తయారై కుట్ర చేశారని సిట్ తేల్చింది. పామాయిల్‌లో కెమికల్స్ ను వినియోగించి నెయ్యిని తయారు చేసి ఒక్కొక్క కేజీ రూ.300 నుంచి రూ.500 వరకు కొట్టేశారు. మూడున్నర ఏళ్ల కాలంలో రూ.234 కోట్ల విలువైన 60 లక్షల లీటర్ల కల్తీ నెయ్యిని దేవ స్థానంలో ఉన్న కొంతమంది అధికారులతో కుమ్మక్కయ్యారు. 2019-24 మధ్య కాలంలో తిరుమల దేవస్థానంలో దాదాపు 48 కోట్ల లడ్డూలు తయారైతే..ఆ 60 లక్షల లీటర్ల కల్తీ నెయ్యితో దాదాపు 22 కోట్ల లడ్డూలను తయారు చేశారు. గత ఐదేళ్ల పాలన లో కొన్ని వందల, వేల ట్యాంకర్లు తిరుమలకు వచ్చాయి. ఇన్ని ట్యాంకర్లు వచ్చినప్పుడు తప్పనిసరిగా తనిఖీ చేసి తీరాలి కదా? 2022 ఆగస్టు నాటికి లడ్డూ ప్రసాదం తయారీకి వినియోగిస్తున్నది కల్తీ నెయ్యి అని దేవస్థానానికి తెలుసు. ఇదే విషయాన్ని మైసూర్ సీఎఫ్‌టీఆర్ఐ సైతం రిపోర్టు ఇచ్చినా కూడా అప్పటి దేవస్థాన పాలకులు పట్టించుకోలేదు. ఈ కల్తీ నెయ్యితో తయారు చేసిన 20 కోట్ల లడ్డులను ఒక్కొక్కటి రూ.50 చొప్పున అమ్ముతున్న నేపథ్యం లో దాదాపుగా నెయ్యి కోట్ల ప్రజాధనాన్ని అప్పన్నంగా దోచుకు తిన్నట్లే కదా..? ఇంత జరుగుతున్నా కూడా ఎందుకు నిశ్శబ్దంగా ఉండి పోయారో అప్పటి పాలకవర్గం ప్రజలకు కచ్చితంగా సమా ధానం చెప్పి తీరాలి. సీఎఫ్‌టీఆర్ఐ మైసూర్ నుంచి రిపోర్టు వచ్చిన కూడా చైర్మన్ చర్యలు ఎందుకు చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలి. వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్నకి ఉన్నఫళంగా ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ భవన్‌లో స్పెషల్ లైజన్ ఆఫీసర్ పదవి ఎందుకు కట్టబెట్టారు? అదే చిన్న అప్పన్న ద్వారా దాదాపు రూ.100 కోట్ల వరకు చేతులు మారినట్లు సిట్ చెబుతోంది. 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే లడ్డు తయారీకి అవసరమయ్యే నెయ్యి కోసం టెండర్ నిబంధనలు మార్చేశారు. వీటికి వైవీ సుబ్బారెడ్డి తప్పక సమాధానం చెప్పి తీరాలని కోరారు.

# తిరుమల శ్రీవారికి జగన్ మహాపచారం

- భక్తుల మనోభావాలపై జగన్ రెడ్డికి, వైసీపీ నేతలకు ఏమాత్రం గౌరవం లేదు
- స్వామివారిపై భక్తి, నమ్మకంలేని వైవీ సుబ్బారెడ్డి, భూమనను ఉద్దేశపూర్వకంగా టీటీడీ చైర్మన్లుగా నియమించారు
- టీటీడీని ఆదాయ వనరుగానే భావించారు
- కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూల తయారీతో మహా పాపం
- కల్తీ నెయ్యితో రూ.234 కోట్లు దోచుకున్నారు
- తప్పులను కప్పిపుచ్చుకునేందుకు అబద్ధాలు వల్లెవేస్తున్న జగన్, పేర్ని, రోజా, సాక్షి మీడియా
- ఇప్పటికైనా తప్పు ఒప్పుకుని స్వామివారి భక్తులకు క్షమాపణలు చెప్పాలి
- మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు ఫైర్



తిరుపతి (చైతన్యరథం): కలియుగ ప్రత్యక్షదైవం, ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తుల పూజలందుకుంటున్న తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారిపై జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకు భక్తి, భయం ఏ మాత్రం లేవని మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు, శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎంఎస్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంఎస్ రాజు మాట్లాడుతూ జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో టీటీడీలో శ్రీవారి లడ్డు ప్రసాదం తయారీకి వాడిన నెయ్యి పూర్తిగా కల్తీదని....అసలు అది నెయ్యే కాదని....పామాయిల్, ఇతర రసాయనాలు కలిపి చేసిన ఒక కృత్రిమ పదార్థం అని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ తన నివేదికలో స్పష్టం చేసిందన్నారు. దీంతో దిక్కుతోచని జగన్ రెడ్డి, వైసీపీ నేతలు రోజా, పేర్ని నాని, భూమన కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, వైసీపీ పేటీఎం బ్యాచ్ మొత్తం వారి తప్పులను కప్పిపుచ్చుకునేందుకు అబద్ధాలతో ప్రజలను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. సాక్షి మీడియాలో వాస్తవాలకు దూరంగా...అబద్ధాలతో ప్రజలను నమ్మించేలా తప్పుడు కథనాలు, వార్తలు ప్రచురించడమే కాక... ప్రజల కళ్లు కప్పాలనే ఉద్దేశంతో అసత్యాలతో డిబేట్లు, ప్రెస్ మీట్లు నిర్వహిస్తున్నారు. కానీ సిట్ తన నివేదికలో జగన్ రెడ్డి, ఆయన బ్యాచ్ శ్రీవారి లడ్డు ప్రసాదంలో మహాపాపం చేశారని తేల్చేసిందని ఎంఎస్ రాజు స్పష్టం చేశారు.

**20కోట్ల కల్తీ లడ్డూలతో మహాపచారం**

స్వామివారిపై భక్తి, నమ్మకంలేని వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డిని జగన్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగా టీటీడీ చైర్మన్లుగా నియమించారు. అందరూ కలిసి శ్రీవారి దేవస్థానాన్ని ఆదాయవనరుగా మార్చుకున్నారు. 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యితో 20కోట్ల లడ్డూలు తయారు చేసి మహాపచారానికి ఒడిగట్టారని సిట్ తన నివేదికలో పేర్కొంది. కల్తీ నెయ్యితో రూ.234కోట్లు దోచేశారని తెలిపింది. ఈ మహాపచారం బట్టబయలు కావడంతో జగన్ రెడ్డి అండ్ కో వాస్తవానికి వ్యతిరేకంగా ఎదురుదాడి చేస్తోంది. వీళ్లను తిరుమల శ్రీవారు ఏమాత్రం క్షమించరు. ఇప్పటికే కఠినంగా శిక్షించిన శ్రీవారు భవిష్యత్తులో వీళ్లకు రాజకీయంగా పుట్టగతులు లేకుండా చేస్తారు. తప్పు చేసి దొరికి పోయినవారు క్షమాపణలు చెప్పాల్సింది పోయి అబద్ధాలతో డ్రామాలు ఆడటం పరమ దుర్మార్గం. కమీషన్లు, దోపిడీ కోసం ఐదేళ్ల పాలనలో మద్యాన్ని కూడా కల్తీ చేసి 30వేల మంది మహిళల తాళిబొట్లు తెంచిన దుర్మార్గులు జగన్ రెడ్డి, వైసీపీ నేతలని ఎంఎస్ రాజు మండిపడ్డారు.

**తప్పులు కప్పిపుచ్చుకునేందుకే..**

సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ తన నివేదికలో స్పష్టంగా వైసీపీ పాలనలో తిరుమల లడ్డూల తయారీలో కల్తీ నెయ్యి వాడారని పేర్కొంది. అలాగే ల్యాబ్ రిపోర్టులు కూడా నెయ్యి పూర్తిగా కల్తీ అయిందని స్పష్టం చేశాయి. కానీ జగన్ రెడ్డి సహా వైసీపీ నేతలు మాత్రం అసలు కల్తీ జరగలేదనే విధంగా సుప్రీంకోర్టే క్లీన్ చిట్ ఇచ్చినట్లుగా చెప్పుకోవడం ఘోరం. జగన్ రెడ్డి నోరు తెరిస్తే అబద్ధాలు తప్ప నిజం చెప్పడని గతంలో ఎన్నో సంఘటనలు రుజువు చేశాయి. తిరుమల శ్రీవారి సన్నిధిలో ఏదో జరుగుతోందని ప్రచారం చేసేందుకు భూమన కరుణాకర్ రెడ్డి తన అనుచరులతో కొండమీద మద్యం సీసాలు పెట్టించి సాక్షి ఫొటోగ్రాఫర్‌తో ఫొటోలు తీయించి ప్రభుత్వంపై బురదజల్లాలని చేసిన కుట్ర సహా, అన్ని పన్నాగాలను మేం ఆధారాలతో సహా నిరూపించాం. ఇలాంటి ప్రతి కుట్రలోనూ వైసీపీ నేతలు దోషులుగా తేలుతున్నా....నేడు ఏమీ తెలియనట్లు మాట్లాడడం దుర్మార్గం. జగన్ రెడ్డి, వైసీపీ నేతలు ఇప్పటికైనా చేసిన తప్పును ఒప్పుకుని హిందూ సమాజానికి, శ్రీవారి భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎంఎస్ రాజు డిమాండ్ చేశారు.

# ప్రతి సంవత్సరం అనకాపల్లి ఉత్సవాలు

- జిల్లా వైభవం, సంస్కృతి చాటేలా నిర్వహిస్తాం
- హోంమంత్రి వంగలపూడి అనిత
- ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాట్ల పరిశీలన
- ఉత్సవ్ థీమ్ సాంగ్, పోస్టర్ ఆవిష్కరణ

అనకాపల్లి(చైతన్యరథం): జిల్లాలో తొలిసారిగా నిర్వహిస్తున్న అనకాపల్లి ఉత్సవాలను జిల్లా సంస్కృతి, వైభవం చాటేలా నిర్వహించా లని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు పూర్తిచేయాలని హోంమంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశిం చారు. జిల్లాలో ఈ నెల 30,31 తేదీలలో నిర్వహిస్తున్న అనకాపల్లి ఉత్సవాలలో భాగంగా ప్రధాన వేదిక, ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాట్లను కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, గవర్ కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద్ సత్యనా రాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్‌లతో కలిసి ఆమె పరిశీలించారు. అనకాపల్లి ఉత్సవ్ థీమ్ సాంగ్‌ను, ఉత్సవ్ పోస్టర్‌ను




ఆవిష్కరించారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లు, ప్రవేశ ద్వారాలు, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జన రద్దీని సక్రమంగా నియంత్రించాలని, స్టేడియం బయట కూడా స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రచారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు విశాఖ ఉత్సవాలతో పాటు అనకాపల్లి, అరకు ఉత్సవాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే విశాఖ ఉత్సవం ప్రారంభమైందని, అనకాపల్లి జిల్లాలో నాలుగు చోట్ల వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొండకర్ల ఆవ, ముత్యాలమ్మపాలెం బీచ్, అనకాపల్లి బెల్లం మార్కెట్, ఎన్టీఆర్ స్టేడియంలలో ఉత్తరాంధ్ర, సంస్కృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు జరుగనున్నాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అనకాపల్లి సంస్కృతిని ప్రపం చానికి తెలియజేయాలని తెలిపారు. అనకాపల్లి జిల్లా ఏర్పాటు చేసిన తర్వాత మొదటిసారిగా అనకాపల్లి ఉత్సవ్ నిర్వహిస్తున్నామని, శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషిచేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ కుటుంబాలతో ఈ ఉత్సవాలలో పాల్గొనాలని, ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్‌లో భాగస్వాములు కావాలని తెలిపారు. ఇక నుంచి ప్రతి సంవత్సరం ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, మిగిలిన పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాలలో కూడా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# రూ.6 వేల కోట్ల ట్రాన్స్‌కో ప్రాజెక్టులు

- త్వరితగతిన పూర్తి చేయాలి
- భవిష్యత్తు విద్యుత్ అవసరాలను అందుకోవాలి
- డిమాండ్‌కు తగిన విధంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా
- ట్రాన్స్ కో ప్రాజెక్టుల సమీక్షలో మంత్రి గొట్టిపాటి

అమరావతి (చైతన్యరథం): ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.6 వేల కోట్లతో చేపట్టిన వివిధ విద్యుత్ ప్రాజెక్టులను నిర్ణీతకాల వ్యవధిలోపు పూర్తి చేయాలని అధికారులను ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలులో ఉన్న ట్రాన్స్ కో ప్రాజెక్టుల పురోగతిపై సచివాలయంలో గురువారం నాడు సమీక్ష నిర్వహించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమీక్ష సమావేశంలో సీఎస్ విజయానంద్, టాన్స్ కో జేఎండీ సూర్య సాయి ప్రవీణ్ చంద్ పాల్గొన్నారు. ఈ సమీక్షలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వివిధ ట్రాన్స్‌కో ప్రాజెక్టుల వివరాలను అధికారులను అడిగి మంత్రి గొట్టిపాటి తెలుసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో



ప్రారంభించి పెండింగ్‌లో ఉన్న వాటి వివరాలను కూడా అధికారులు తెలిపారు. పాత ప్రాజెక్టులతో పాటు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను అన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను అందుకునే విధంగా ప్రాజెక్టులన్నీ నిర్ణీత కాల వ్యవధిలో కాంట్రాక్టర్లు పూర్తి చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు.

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వినియోగం, ఉత్పత్తి, సరఫరా వంటి అంశాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. సీఆర్డీఏ పరిధిలో అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో ఆ పనులను కూడా శాకాధికారులతో సమన్వయం చేసుకుని విద్యుత్ శాఖ అధికారులు ముందుకు సాగాలన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఉత్తమ స్థాయిలో టాన్స్‌మిషన్ నెట్ వర్క్‌ను ఏర్పాటు చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలన్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో కీలక సబ్ స్టేషన్ల నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకొచ్చామని మంత్రి గొట్టిపాటి వివరించారు. ప్రజలు, రైతులతో పాటు వ్యాపార, పారిశ్రామిక వర్గాలకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరం సరఫరా చేయాలనే లక్ష్యంతో పని చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మరో రెండు నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 6 ట్రాన్స్ కో ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ట్రాన్స్ కో కు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కళాకారులను జగన్ అవమానిస్తున్నారు



- ఆయనకు సంక్రాంతి సంస్కృతి తెలియదు
- మంత్రులపై చేసే విమర్శలు హాస్యాస్పదం
- కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

అమరావతి(చైతన్యరథం): మగవారి అందాల గురించి మాట్లాడే జగన్..మంత్రులపై చేసే విమర్శలు హాస్యాస్పదమని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. పోలీసుల బట్టలిప్పి చూస్తా అని విచిత్ర వ్యాఖ్యల అర్థం ఏమిటో పులివెందుల ఎమ్మెల్యేకే తెలియాలి. కళాకారులకు, రికార్డింగ్ డాన్సర్లకు కూడా తేడా తెలియకుండా జగన్ కళాకారులను అవమానించారన్నారు. శాంతి స్వరూప్ అనే కళాకారుడితో కలిసి నేను డాన్స్ చేస్తే నన్ను జైల్లో వేయిస్తా అని జగన్ అనటం దుర్మార్గం. శాంతి స్వరూప్ అనే కళాకారుడు ఆడ వేషం ధరించాడనే విషయం కూడా జగన్‌కు చెప్పే వాళ్లు లేరా? తన కళాకార మంత్రి రోజాను అడిగినా శాంతి స్వరూప్ మగో, ఆడో చెప్పేది. ఇంట్లో సెట్టింగ్‌లు వేసుకునే జగన్‌కు మా జిల్లాలో జరిగే సంక్రాంతి సంబరాల సంస్కృతి ఎలా తెలుస్తుంది. వచ్చే ఏడాది కూడా మా సంస్కృతిని చాటేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించి జగన్‌కు చూపిస్తాం. గుమ్మడి సంధ్యారాణి పీఏపై పన్నిన కుట్ర బట్టబయలు అవటంతో నిందితులు ఊచలు లెక్కపెడుతున్న విషయం కూడా జగన్‌కు తెలీదు. బడుగు, బలహీన వర్గాల నాయకులను వాడు వీడు అని జగన్ అవమానించడం ఆక్షేపణీయం. మా నాయకుడు మాకు సంస్కారం నేర్పారు కాబట్టే జగన్‌ను అవమానకరంగా మాట్లాడట్లే దు. సంక్రాంతికి, గణతంత్ర దినోత్సవం నాడు కనీసం జెండా ఎగరేసేందుకు కూడా బయటకు రాని జగన్..సంక్రాంతి వేడుకలను అవమానించేలా మాట్లాడాడు. కోటలో డార్క్ రూమ్ నుంచి బయటకు వచ్చేముందు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. కోటరీ మార్చుకోమని విజయసాయి ఇచ్చే సలహా పాటిస్తే జగన్‌కే మేలేమోనని వ్యాఖ్యానించారు.

# వేగంగా అమరజీవి స్మృతివనం నిర్మాణం

- మార్చి 16న పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ
- పనులు పరిశీలించిన మంత్రి నారాయణ

అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతిలో తలపెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతివనం పనులు వేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. పెదపరిమి సమీపంలో నిర్మిస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతివనంలో మొదటి స్లాబ్ పనులను గురువారం మంత్రి పొంగూరు నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు పరిశీలించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మార్చి 16 నాటికి విగ్రహం ఏర్పాటు చేసేలా అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాట్లు చేస్తోందన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దూండి రాకేష్ మాట్లాడుతూ స్మృతివనం ఏర్పాటుకు ప్రభుత్వం 6.8 ఎకరాలు కేటాయించడంలో మంత్రి నారాయణ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. మార్చి16న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా విగ్రహం ఆవిష్కరణ చేస్తామని తెలియజేసారు.



# మత్స్యకారులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- మత్స్య సొసైటీల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఆక్వా రంగంలో ఏపీని ప్రథమస్థానంలో నిలపడమే లక్ష్యం
- మంత్రులు కొల్లు రవీంద్ర, సవిత, అచ్చెన్నాయుడు

విజయవాడ (చైతన్యరథం): స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గురువారం రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య (ఆఫ్ కాఫ్) చైర్మన్, పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంత్రులు కొల్లు రవీంద్ర, సవిత, కింజరాపు అచ్చెన్నా యుడు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రతి మత్స్యకారుడిని ఒక పారిశ్రామికవేత్తగా తీర్చి దిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రమాణ స్వీకారం చేస్తున్న చైర్మన్ యాటగిరి రాంప్రసాద్, ఉపాధ్యక్షుడు బి.రంగా రావు అభినందనీయులన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబర్ 217 మత్స్యకారుల ప్రయోజనాలకు విరుద్ధమని, దానిపై పోరాడి ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసెంబ్లీలో తీర్మానం ద్వారా దానిని రద్దు చేశామన్నారు. మత్స్యకారుల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు



చేశామన్నారు. వేట నిషేధ కాలంలో ఇచ్చే ఆర్థిక సాయాన్ని 2019లోనే తమ ప్రభుత్వం ప్రారంభించిందని పేర్కొన్నారు. మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ తెలివికి, ధైర్యానికి మారుపేరు మత్స్యకారులు.. సముద్రంతో పోరాడి చేపలను వేటాడి సమాజానికి అందించే మత్స్యకారుల ధైర్యాన్ని, కృషిని అభినందించారు. మత్స్యకారులు ఎప్పటి నుంచో తమ ప్రభుత్వానికి అండగా ఉంటున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వారు చేసిన కృషి అమోఘమని ప్రశంసించారు. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం మత్స్యకారులకు తీవ్ర అన్యాయం చేసింది.. కేంద్ర నిధులను దారి మళ్లించి, కనీసం డీజిల్ సబ్సిడీ, ప్రమాద బీమా వంటివి కూడా సరిగ్గా అందించలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న నష్ట పరిహారాలను విడుదల చేశామని తెలిపారు. రాబోయే మూడేళ్లలో మత్స్యకారుల ఆదాయం గణనీయంగా పెరగాలని, ఆక్వా రంగంలో రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉండేలా అందరం కలిసి పని చేయాలన్నారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటేనే ఆర్థికంగా బలోపేతం కాగలమని తెలిపారు. అనంతరం మత్స్యకార సహకార సంఘాల చైర్మన్, ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, అన్ని జిల్లాల అధ్యక్షులతో మంత్రి అచ్చెన్నాయుడు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ రామ్‌శంకర్ నాయక్, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాపారావు, బెస్త కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్, జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమమే "కూటమి" ధ్యేయం

- బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రి ఫరూక్ సమీక్ష
- ప్రాధాన్యతలను రూపొందించాలని ఆదేశం
- కేంద్ర నిధులను వినియోగించాలని సూచనలు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, మైనారిటీ సంక్షేమ శాఖ వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ప్రస్తుత బడ్జెట్ వినియోగం, వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ రూపకల్పన, పీఎంజేవికే, పీఎం వికాస్ తదితర విషయాలపై సమీక్షించారు. గురువారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష జరిగింది. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో మైనారిటీల సంక్షేమానికి కేటాయించిన బడ్జెట్, వినియోగంలో చేపట్టిన వివిధ అంశాలకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితిపై మంత్రి ఆరా తీశారు. కేటాయించిన బడ్జెట్‌ను సంబంధిత ప్రయోజనాలకు పూర్తిగా వినియోగించాలని ఆదేశించారు. వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మైనారిటీల సంక్షేమానికి ఉద్దేశించి ప్రాధాన్యత అంశాల వారీగా బడ్జెట్ ప్రతిపాదన రూపొందించాలని ఆదేశించారు. కేంద్రం నుంచి వివిధ పథకాల ద్వారా వస్తున్న నిధులను మైనారిటీ వర్గాల సంక్షేమానికి రాబట్టుకోవడంతో పాటు, కేంద్ర నిధులను వినియోగించుకోవడంలో ప్రణాళికా బద్ధంగా, కార్యాచరణ సిద్ధం చేసుకుని ముందుకు నడవాలని హెచ్ఓడీలను మంత్రి ఆదేశించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టాల్సిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనుల కార్యాచరణను కూడా సిద్ధం చేయాలన్నారు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని మంత్రికి మైనారిటీ సంక్షేమ అనుబంధ విభాగాల అధిపతులు వివరించారు. ప్రధాన మంత్రి విరాసత్‌క సంవర్ధన్ (పీఎం వికాస్), ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం (పీఎంజేవీకే), జాతీయ మైనారిటీల అభివృద్ధి ఆర్థిక సంస్థ (ఎన్ఎండీఎఫ్‌సీ) పథకాల ద్వారా రాష్ట్రానికి వచ్చే నిధులను పక్కాగా వినియోగించాలని ఆదేశించారు. 2026-2027 ఆర్థిక సంవ త్సరంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల పంపిణీ, నూర్‌బాషా/ దూదేకుల



కార్పొరేషన్, షేక్ కార్పొరేషన్‌లకు నిధులు కేటాయింపుతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యత క్రమంలో షాదీఖానాలు, క్రిస్టియన్ భవనాల నిర్మాణం, వివిధ అభివృద్ధి పనులు, హజ్ యాత్ర-2026కు ముందస్తు ఏర్పాట్లు, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధి తదితర అంశాలపై మైనారిటీ సంక్షేమ శాఖ విభాగాలు ఏ విధంగా ముందుకు సాగుతున్నాయన్న విషయాలపై చర్చించారు. రాష్ట్రస్థాయి అధికారులు జిల్లాలలో విస్తృతంగా పర్యటించి డిపార్ట్‌మెంట్ ఆస్తులు, షాదీఖానాలు, కమ్యూనిటీ హాల్స్, కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు, లైబ్రరీలు, పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్లు తనిఖీలు చేసి సమస్యలేమైనా ఉంటే సరిదిద్ది సక్రమంగా పనిచేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ, వక్ఫ్‌బోర్డు సీఈవో యాకుబ్ బాషా, క్రిస్టియన్ కార్పొరేషన్ ఎండీ ఏ.శేఖర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, మైనారిటీ కమిషన్ కార్యదర్శి నిజాముద్దీన్, కమిషనర్ కార్యాలయ డీడీ సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి కాలనీ పేరుతో భూమి కబ్జా..

- మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణపై ఫిర్యాదు
- వారసత్వంగా వచ్చిన స్థలం ఆక్రమణ
- ప్రజావినతుల్లో న్యాయం చేయాలని బాధితుల గోడు

మంగళగిరి(చైతన్యరథం): గత ప్రభుత్వంలో వైసీపీ మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో జగనన్న కాలనీ పేరు తో భూమి స్వాధీనం చేసుకున్నారని పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం కె.పెంటపాడు గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ తెలిపారు. తమ గ్రామ పరిధిలోని సర్వే నెం. 6/2లో 0.80 సెంట్లు, సర్వే నెం. 68లో 10 సెంట్ల భూమిని భూమి స్వాధీనంపై అభ్యంతరాలు వ్యక్తం చేసినందుకు ప్రభుత్వ విధులకు హాజరవుతూనే ఉన్నా అధికారుల ఆదేశాలు పాటించలేదని తప్పు డు ఆరోపణలు చేసి ప్రభుత్వ పథకాలకు ఆటంకం కలిగించానని చెప్పి కక్షసాధింపు చర్యలు చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల కార్యక్రమంలో ఈ మేరకు సమస్యను వివరిస్తూ ఫిర్యాదు చేశారు. తన వీఆర్ఏ ఉద్యోగాన్ని తొలగించి తీవ్ర వేధింపులకు గురిచేశారని, వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావుకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.

**భూమిని అక్రమంగా అమ్ముకున్నారు**

కర్నూలు జిల్లా కోడుమూరు మండలం పులకుర్తి గ్రామానికి చెందిన లక్ష్మన్న గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన తల్లి సిద్దిపోగు సువార్త దాన విక్రయం కింద 02-05-2010న సర్వే నెం. 241లో మూడు సెంట్ల ఇంటి స్థలాన్ని తనకు ఇచ్చారు. అనంతరం ఆ స్థలాన్ని 02-07-2024న తన కుమారుడు ఆయుష్ పేరున చట్టబద్ధంగా చేయడం జరిగింది. అయితే తమ దూరపు బంధువు గిడ్డయ్య అనే వ్యక్తి తన తల్లిని మభ్యపెట్టి ఆ స్థలానికి సంబంధించిన పత్రాలను అక్రమంగా దొంగిలించి గూడూరుకు చెందిన యుగంధర్‌రెడ్డి అనే వ్యక్తికి తాకట్టు పెట్టాడు. తదనంతరం



యుగంధర్ రెడ్డి, తన అనుమతి లేకుండా ఆ స్థలాన్ని ధర్మ అనే వ్యక్తికి విక్రయించాడు. ప్రస్తుతం ఆ స్థలాన్ని అక్రమంగా స్వాధీనం చేసుకున్న ధర్మ అనే వ్యక్తి తనను, తన కుమారుడు ఆ స్థలంలోకి వస్తే చంపేస్తానని బెదిరింపులు చేస్తూ ప్రాణహాని కలిగిస్తున్నాడు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**వనసంరక్షణ సమితి నిధుల దుర్వినియోగం**

ఏలూరు జిల్లా చాట్రాయి మండలం పర్వతపురం గ్రామానికి చెందిన చెన్నారావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. వనసం రక్షణ సమితి నిధులు (యుకలిప్టస్ ప్లాంటేషన్ హార్వెస్టింగ్ షేరింగ్ అమౌంట్) దుర్వినియోగం అయినట్లు అటవీశాఖ విచారణలో రుజువైంది. చైర్మన్ మిద్దె సత్యనారాయణ, వైస్ చైర్మన్ మిద్దె రమాదేవి కలిసి నిధులను వ్యక్తిగత అవసరాలకు వినియోగించి నట్లు నివేదికలో తేలింది. ఈ వ్యవహారంపై పోలీస్ కేసు నమోదు చేసి దుర్వినియోగమైన నిధులు రికవరీ చేయడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు.

**ఇంటిని కబ్జా చేసి అక్రమ కేసులు**

బాపట్ల జిల్లా మార్టూరుకు చెందిన తిరుపతిరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో అసెస్మెంట్ నెం. 5238 గల నివాస గృహం వలమాల సునీత పేరున నమోదై ఉంది. ఈ ఇంటిని నలమాల బాబురావు అక్రమంగా కబ్జా చేసి అక్కడ ఉండ కుండా అడ్డుకుంటున్నారు. అక్రమంగా 4 సెంట్ల స్థలానికి సేల్స్ అగ్రిమెంట్ కూడా రాయించారు. హౌసింగ్ శాఖ ద్వారా 2001--2002 సంవత్సరాలలో ఇల్లు నిర్మించుకునేందుకు మంజూరు లభించింది. ఎలాంటి గొడవలు లేదా దాడులు జరగకపోయినా తమపై తప్పుడు కేసులు నమోదు చేశారు. వారిపై చర్యలు తీసు కుని తమ మీద పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహ రించడంతో పాటు ఇంటి అక్రమ కబ్జాపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరాడు.

**భూమి సర్వే చేయకుండా తిరస్కరించారు**

అనకాపల్లి జిల్లా చోడవరం మండలం వెంకన్న పాలెం గ్రామానికి చెందిన నారాయణ రావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.468/23లోని మొత్తం భూమి లో 67 సెంట్లు కొనుగోలు చేయగా దస్తావేజు నెం. 1201/2013 ద్వారా రిజిస్ట్రేషన్ జరిగింది. తదనంతరం 468/23ఏగా తన పేరున పట్టాదారు పాసు పుస్తకం, అడంగల్, 1-బీ, భూమి స్కెచ్ తదితర రెవెన్యూ రికార్డులు జారీ అయ్యాయి. అప్పటి నుంచి నేటి వరకు సదరు భూమి తమ స్వాధీన అనుభవంలో ఉంది. భూమిపై అక్రమణ ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో రక్షణ కోసం సర్వే, సబ్ డివిజన్ చేయాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేయగా రెవెన్యూ సర్వే రిపోర్ట్ తీసుకురావాలని సూచించారు. చోడవరం తహసీల్దార్ కార్యాలయంలో చలానా చెల్లించి దరఖాస్తు చేయగా నోటీసులు ఇచ్చినా సర్వే నిర్వహించలేదు. అనంతరం దరఖాస్తు తిరస్కరించబడింది. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

చైతన్యరథం

# వర్షాకాలం నాటికి రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన



### - మంత్రి పొంగూరు నారాయణ

అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు, రాజధాని గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుక వెళుతున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. రాజధాని గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం గురువారం ఉద్దండరాయునిపాలెం, వెలగపూడి, వెంకటపాలెంల్లో జరిగిన గ్రామ సభల్లో పాల్గొన్న మంత్రి నారాయణ, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. రాజధానికి భూములిచ్చిన గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై గ్రామస్థుల అభిప్రాయాలను మంత్రి నారాయణ తెలుసుకున్నారు. భూములుచ్చిన రైతుల సమస్యలపై అర్జీలు స్వీకరించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామన్నారు. 2017 చివరిలో అమరావతి నిర్మాణానికి రూ.48000 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచాం. గత ప్రభుత్వం రాజధానిపై మూడుముక్కలాట ఆడింది. కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించలేదు. ప్రస్తుతం అమరావతిలో 350 కి.మీ ట్రంక్ రోడ్లు, 1500 కి.మీ లే అవుట్ రోడ్ల పనులు, క్వార్టర్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. ఏప్రిల్ నాటికి అధికారులు, ఉద్యోగులకు 3500 ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తాం. రాజధాని నిర్మాణంతో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. 29 గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లు, సీసీ రోడ్లు నిర్మిస్తాం. వర్షాకాలం నాటికి అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన పూర్తి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# అన్ని పాఠశాలల్లో 'ముస్తాబు' తప్పనిసరి

- విద్యతో పాటు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- ఫ్రెండ్లీ టీచింగ్ విధానంతో తల్లిదండ్రుల్లా ప్రేమను పంచాలి
- కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా 100% ఉత్తీర్ణత సాధించాలి
- పేద విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం
- అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు పనిచేయాలి
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



అమరావతి (చైతన్యరథం): విద్యతో పాటు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సూచించారు. ఇటీవల డీఎస్సీ ద్వారా నూతనంగా డా. బీఆర్ అంబేద్కర్ గురుకులాల్లో నియమితులైన టిజిటి, పిఈటీలకు శిక్షణ కార్యక్రమం గురువారం నాడు గుంటూరు ఆచార్య నాగార్జున వర్సిటీలో నిర్వహించారు. AP SWREIS (ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ), SARDS (సోషల్ యాక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ), రికెట్ ఇండియా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో డెటాల్ బనేగా స్వచ్ఛ ఇండియా కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి డిఎస్బీవీ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ.. అన్ని పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమం తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. విద్యతో పాటు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఫ్రెండ్లీ టీచింగ్ విధానాన్ని పాటించాలి. విద్యార్థులకు తల్లిదండ్రుల్లా ప్రేమను పంచాలని ఉపాధ్యాయులకు మంత్రి సూచించారు.

**100 శాతం ఉత్తీర్ణత లక్ష్యం**

కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలి. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న కేర్ టేకర్ పోస్టులు త్వరలో భర్తీ చేస్తాం. విద్యార్థుల భద్రత, రక్షణ కోసం రూ.14 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. గురుకులాలు, సంక్షేమ వసతి గ్రహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు వంట మనుషులకు శిక్షణ ఇస్తున్నాం, సురక్షిత తాగు నీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశాం. అంబేద్కర్ గురుకులాల్లో ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 10కి పెంచాం. గతేడాది ఐఐటీ, నీట్‌లో సీటు సాధించిన 57 మంది విద్యార్థులకు ప్రోత్సాహంగా ఒక్కొక్కరికి రూ. లక్ష అందజేశాం. విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ ఎంట్రన్స్ ఎగ్జామ్ కూడా విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నాం. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని, ఆ లక్ష్యానికనుగుణంగా విద్యార్థుల్ని ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని మంత్రి స్వామి పిలుపు ఇచ్చారు.

# స్వచ్ఛాంధ్ర చైర్మన్ పట్టాభి ఆకస్మిక తనిఖీలు

### - ఒంగోలు బయోమైనింగ్ కేంద్రం పరిశీలన
### - పనుల వేగం పెంచాలని అధికారులకు ఆదేశం



ఒంగోలు (చైతన్యరథం): నగరంలోని కొప్పోలు బయోమైనింగ్ కేంద్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ జరు గుతున్న పనులను పరిశీలించారు. సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. లెగసీ వేస్ట్ పనులు జరుగుతున్న తీరును నిశితంగా పరిశీలించారు. స్థానిక అధికారులు, కాంట్రాక్టర్ల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పనుల వేగం పెంచాలని అధికారు లను ఆదేశించారు. ఆర్డీఎఫ్ డిస్పోజల్‌పై దృష్టిసారించాలని, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. ఈ సంద ర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. రోజుకు 160 టన్నుల వ్యర్థాలను ప్రాసెస్ చేసే ఐఎస్ డబ్ల్యూఎం(ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) కేంద్రం ఏర్పాటుకు తగిన స్థలం త్వరితగతిన సేక రించమని అధికారులను ఆదేశించారు. ఐఎస్ అడబ్ల్యూఎం ద్వారా ఏ రోజు చెత్త ఆ రోజు ప్రాసెసింగ్ జరుగుతుంది. కొప్పోలు బయోమైనింగ్ కేంద్రంలో 61,929 మెట్రిక్ టన్నుల వేస్ట్ కోసం టెండర్లు పిలిచామని, అందులో 41 శాతం డిస్పోజల్ జరిగిందని చెప్పారు. అదనంగా 75,000 మెట్రిక్ టన్నుల వేస్ట్ తొలగింపు కోసం టెండర్ ప్రక్రియ జరుగుతోందని తెలిపారు.

# మహిళా సాధికారతకు చంద్రబాబు బాటలు

### - అనాడే డ్వాక్రా, మెప్మా గ్రూపులకు శ్రీకారం
### - నేడు వారు వ్యాపారవేత్తలుగా రాణిస్తున్నారు
### - గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి



ఏలూరు/ నూజివీడు(చైతన్యరథం): నూజివీడు పురపాలక సంఘం పరిధిలో గురువారం స్త్రీశక్తి భవనంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) మహాజన సభలో గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్యఅతిథిగా పాల్గొన్నా రు. మెప్మా మహిళలతో మమేకం అయ్యారు. పట్టణంలో 990 గ్రూపులు ద్వారా 10,115 మంది మహిళలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన రుణాలు, పెట్టుకున్న వ్యాపారాలు, పొందుతున్న లాభాలను, విజయగాథలను వివరించారు. వ్యాపారాలు బాగా చేసుకుని స్ఫూర్తిగా నిలిచిన మహిళలను మంత్రి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ పేదలు సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను మహిళా సంఘాలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని అన్నారు. మోసాలపై చైతన్యం కావాలంటే చదువు ఒక్కటే మార్గమన్నారు. మహిళలు సాధికారతకు పెద్దపీట వేసిన మన ముఖ్యమంత్రి సుమారు 30 సంవత్సరాలు క్రితమే డ్వాక్రా, మెప్మా గ్రూపులు ఏర్పాటు ద్వారా మహిళలు చిరు వ్యాపారాలతో ఆర్థికంగా ఎదుగుతూ వ్యాపార వేత్తలుగా మారడానికి బాటలు వేశారన్నారు. వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ మహిళా సంఘాలకు అండగా ఉంటుందని, ఏమి కావాలన్నా అన్ని వేళలు అందుబాటులో ఉంటానని భరోసానిచ్చారు. ఈ సమావేశంలో మెప్మా పీడీ పి.మాధవి, వివిధ బ్రాంచీలు బ్యాంకు మేనేజర్లు, మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్ పగడాల సత్యనారాయణ, కౌన్సిలర్లు, మెప్మా సాంకేతిక నిపుణులు పార్వతి, మహాలక్ష్మి, దుర్గాచౌదరి, మెప్మాద్వారా రుణాలు పొందిన వివిధ సంఘాలు ప్రెసిడెంట్లు, సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దర్శిలో వైసీపీ మూకల అరాచకం

### - శ్రీవారి భక్తుల ఫ్లెక్సీలు చించేసి, దగ్ధం

దర్శి (చైతన్యరథం): ప్రకాశం జిల్లా దర్శిలో వైసీపీ మూకలు రెచ్చిపోయారు. శ్రీవారి లడ్డూలో కలిపింది పవిత్రమైన ఆవు నెయ్యి కాదు.. అది అపవిత్రమైన కల్తీ పదార్థమని సిట్ విచారణలో నిజాలు నిగ్గుతేలుతుంటే తల్లడిల్లిపోయిన భక్తులు.. తమ వేదనను ఫ్లెక్సీల రూపంలో వ్యక్తం చేస్తే.. దాన్ని జీర్ణించుకోలేని వైసీపీ శ్రేణులు, విచక్షణ కోల్పోయి పశువుల కంటే హీనంగా ప్రవర్తించారు. తిరుమల శ్రీవారి ప్రసాదంలో కల్తీనెయ్యి వాటినట్లు సుప్రీంకోర్టు నియమించిన సిట్ విచారణలో వెల్లడయిందంటూ.. ఇది నిజం– మహా పాపం.. అంటూ శ్రీవారి భక్తులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వైసీపీ కార్యకర్తలు చింపేసి దగ్ధం చేశారు. చించేసిన ఫ్లెక్సీలను నడిరోడ్డుపై తగలబెట్టి పైశాచికానందం పొందారు. అవి కేవలం ఫ్లెక్సీలు కావు.. కోట్ల మంది భక్తుల ఆక్రందనలు. కలియుగ దైవం ప్రసాదం పవిత్రతను, నెయ్యిలోని స్వచ్ఛతను ప్రశ్నించినందుకు ఇంతటి కక్షా.. ధర్మం కోసం గళమెత్తిన అక్షరాలను కాల్చివేస్తే సత్యం మరుగున పడిపోతుందా అని శ్రీవారి భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఫ్లెక్సీలు తగులబెట్టిన వైసీపీ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



# ప్రతిష్టాత్మకంగా అనకాపల్లి ఉత్సవ్

**- ఏర్పాట్లను పరిశీలించిన హోంమంత్రి అనిత**

**- భద్రతా చర్యలు తీసుకోవాలని సూచనలు**

అనకాపల్లి(చైతన్యరథం): ముత్యాలమ్మపాలెం సాగరతీరంలో నిర్వహించనున్న ఉత్సవాలను పగడ్బందీగా, భద్రతా ఏర్పాట్లతో నిర్వ హించాలని హోంమంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. అనకాపల్లి ఉత్సవ్ నేపథ్యంలో గురువారం ఉదయం ముత్యాలమ్మపాలెం తీరంలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సముద్ర తీరంలో గజ ఈతగాళ్లను అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు. ఈ నెల 30, 31 తేదీల్లో అనకాపల్లి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వ హించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ముత్యాలమ్మపాలెం తీరంలో విద్యుద్దీపాల అలం కరణ, బీచ్ స్పోర్ట్స్, వాటర్ స్పోర్ట్స్, లైవ్ బ్యాండ్, ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర పర్యాటక శాఖ వేగంగా అభివృద్ధి చెందుతోందని, గతంలో విశాఖ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉత్సవాలను నిర్వహిస్తోందని, అందులో భాగంగానే విశాఖ ఉత్సవ్‌తో పాటు ఉమ్మడి విశాఖ జిల్లాలోని అనకాపల్లి, అరకు జిల్లాల్లో కూడా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, స్థానిక కళాకారులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ముత్యాల మ్మ పాలెం తీరంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు కుటుంబసభ్యులతో కలిసి పాల్గొని ఆనం దంగా గడపాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ముత్యాలమ్మపాలెం తీరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.



# టీడీపీ క్యాడర్‌కు 11వ బ్యాచ్ శిక్షణ తరగతులు



**ప్రారంభించిన వేపాడ చిరంజీవిరావు, టీడీ జనార్దన్**

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో 11వ బ్యాచ్ క్యాడర్ శిక్షణ తరగతులు గురువారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. శాసనమండలి ప్రభుత్వ విప్, పార్టీ మానవ వనరుల విభాగం చైర్మన్ వేపాడ చిరంజీవి రావు, పొలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్ నేతృత్వంలో నాయ కులు తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ పార్టీ కేడర్‌ను అన్ని రకాలుగా సన్నద్ధం చేసి, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఒక బలమైన వారధిగా నిలపడమే ఈ శిక్షణ తరగతుల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో భాగంగా మండల స్థాయి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు పార్టీ ప్రస్థానం, సిద్ధాంతాలు, పార్టీ నిర్మాణ క్రమంపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ విజయాలు, అభివృద్ధి పనులతో పాటు ముఖ్యంగా 'సూపర్ సిక్స్' పథకాల ద్వారా లభిస్తున్న ప్రయోజనాలు ప్రజల్లోకి ఎలా బలంగా తీసుకెళ్లాలో వివరిస్తున్నారు. కార్యకర్తల విధులు, బాధ్యతలు, కేడర్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై లోతైన శిక్షణ ఇస్తూనే నేటి కాలానికి అనుగుణంగా సోషల్ మీడియా, ఆధునిక కమ్యూనికేషన్ సాధనాలను సమర్థవంతంగా ఎలా వాడుకోవాలో నిపుణులచే శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. వీటితో పాటు క్షేత్రస్థాయి అనుభవాలను ప్రతిబింబిం చేపలు కేస్ స్టడీలను కూడా ఈ శిక్షణ ప్రణాళికలో భాగంగా చర్చిస్తున్నామని వివరించారు.

# రాయలసీమకు ద్రోహం చేసిన క్రెడిట్ జగన్‌దే

- **డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని రద్దు చేశారు**
- **అన్నిరంగాల్లో వెనుకబాటుకు గురిచేశారు**
- **సీమ రూపురేఖలు మార్చిన ఘనత చంద్రబాబుదే**
- **టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి**



మంగళగిరి(చైతన్యరథం): రాయలసీమ రైతాంగానికి గత ఐదేళ్ల పాలనలో ద్రోహం జరిగితే.. రాయలసీమ కరువును శాశ్వత ంగా పరిష్కరించే దిశగా సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీని వాసరెడ్డి అన్నారు. గురువారం ఆయన మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. అన్న ఎన్టీఆర్ రాయలసీమ కరువు సీమ, కరువుకు శాశ్వత పరిష్కారం కనుగొనాలనే ఆలోచనతో తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి, వెలిగొండ, కేసీ కెనాల్, ఎస్ఆర్బీసీ ప్రారంభించారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలను కలుపుకొని గ్రేటర్ రాయలసీమకు నీరు పారించే విధంగా అంకురార్పణకు చేశారు. నేడు సీఎం చంద్రబా బు ఆ ప్రాజెక్టులను పూర్తి చేసి రాయలసీమను ఉద్యాన పంటల సీమగా మార్చారు. దేశంలోనే తొలిసారి డ్రిప్ ఇరిగేషన్‌ను 1999 - 2004 మధ్య కాలంలో సీఎం చంద్రబాబు తీసుకొచ్చారు. 2014-19 మధ్య కాలంలో బిందు సేద్యం ద్వారా రాయలసీమ జిల్లాలను ఉద్యాన పంటలకు హబ్‌గా మార్చే కార్యక్రమానికి శ్రీకా రం చుట్టారు. 2018లో దేశంలోనే డ్రిప్ ఇరిగేషన్‌లో అనంత పురం జిల్లాను రెండో స్థానంలో నిలిపారు. 2019-24 మధ్య కాలంలో జగన్‌రెడ్డి డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని రద్దు చేశాడు. అనం తపురం జిల్లాలో దాదాపు రూ.890 కోట్లతో ప్రారంభించి మెగా డ్రిప్ ప్రాజెక్టును జగన్ రెడ్డి కనీసం పట్టించుకోలేదు. తిరిగి కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రిప్ ఇరిగేషన్‌ను 100 శాతం సబ్సిడీతో రైతులకు పరికరాలు అందజేసి ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించింది. బొట్టు బొట్టు ఒడిసిపట్టి నేడు కరువు సీమగా ఉన్న రాయలసీమ రతనాల సీమగా చంద్రబాబు విజన్‌తో రతనాల సీమగా రూపాంతరం చెందిందని స్పష్టం చేశారు.

**మన్‌కీబాత్‌లో అనంతపురం నీటి నిర్వహణకు కితాబు**

పదేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్ ఎడారి ప్రాంతంగా ఉన్న రాయలసీ మలోని అనంతపురం జిల్లా నేడు.. డ్రిప్ ఇరిగేషన్ విధానం అమలులో దేశంలోనే అగ్రస్థానం సంపాదించింది. స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్‌లో అనంతపురం జిల్లాలో అమలవుతున్న ఉద్యాన సాగు విధానాలు, చంద్రబాబు కృషి ఫలితా న్ని వివరిం చారు. కరువు కటకాలకు నిలయమైన రాయలసీమ నేడు పుర్వోదయ పథకం ద్వారా ఉద్యాన హబ్‌గా మారబోతోంది. దానికి సీఎం చంద్రబాబు నాయకత్వంలో తొలి అడుగులు పడబోతున్నాయి. పుర్వోదయ స్కీమ్ ద్వారా దాదాపు రూ.40 వేల కోట్లతో నీళ్లు తీసుకొ చ్చేందుకు చర్యలు చేపట్టారు. కేంద్రం నుంచి రూ.10 వేల కోట్ల నిధులు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో రాయలసీమ ప్రపంచ దేశాలకు పండ్లు ఎగుమతి చేసే గొప్ప అవకాశం రాబోతుంది. ఫుడ్ పరిశ్రమలు రాబోతున్నాయని తెలిపారు.

**సీమలోని సాగునీటి ప్రాజెక్టులు కళకళ**

ప్రతి బొట్టును ఒడిసి పట్టి పొలాలకు మళ్లించే దిశగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు అనే దానికి రాయలసీమలోని సాగు నీటి ప్రాజెక్టులే ఉదాహరణ. రాయలసీమలోని అన్ని ప్రాజెక్టుల నీటి సామర్థ్యం 464 టీఎంసీలు కాగా.. నేడు 90 శాతం నీటిని వినియో గించుకుని మరీ నిల్వ ఉంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. 190 రోజుల్లో హంద్రీనీవా ద్వారా 40 టీఎంసీల నీటిని తరలించాం. శ్రీశైలం నుంచి కుప్పం వరకు రూ.3,870 కోట్లు ఖర్చు చేసి తమిళనాడు బార్డర్ వరకు తీసుకెళ్లి రాయలసీమ రైతాంగానికి 40 టీఎంసీల కృష్ణా జలాలు అందించిన ఘనత చంద్రబాబుది. రాయలసీమకు టీడీపీ ప్రభుత్వంలో 43 ఏళ్లలో 22 ఏళ్ల పాలనలో కృష్ణా జలాలు అత్యధికంగా వినియోగించింది చంద్రబాబు ప్రభుత్వమేనని తెలిపారు.

**సీమకు తీరని ద్రోహం చేసిన జగన్**

రాయలసీమను వ్యవసాయ, సాగునీటి రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో వెనక్కి నెట్టి సీమ ప్రజలకు సీమ రైతాంగానికి జగన్ రెడ్డి తీరని ద్రోహం చేశారు. రాయలసీమకు ద్రోహం చేసిన క్రెడిట్ జగన్‌దే. ఐదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో సీమ ప్రాజెక్టులకు రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే..చంద్రబాబు పాలనలో 2014-19లో రూ.12,011 కోట్లు ఖర్చు చేశారు. ఈ 19 నెలల కూటమి ప్రభుత్వంలో రూ.8 వేల కోట్లు ఖర్చు చేశాం. రాయలసీమ హక్కులకు కాపాడేందుకు కృష్ణా జలాల్లో 512 టీఎంసీల నీటిని సాధించిన ఘనత చంద్రబాబుది. రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో జగన్‌రెడ్డి రూ..1000 కోట్ల ప్రజాధనం వృథా చేశాడు. చట్టబద్ధత లేకుండా అక్రమ సంపాదన ఆర్జించిన క్రెడిట్ జగన్‌ది. దేశంలోనే అత్యంత ధనిక రాజకీయ నాయకుడిగా జగన్‌కు క్రెడిట్ ఉంది. తల్లిని చెల్లిని ఇంట్లో నుంచి గెంటేసిన క్రెడిట్ జగన్‌ది. రాయలసీమకు, రాయలసీమ ప్రాజెక్టులను ఆది నుంచి జగన్ రెడ్డి, తండ్రి వైఎస్ఆర్ అడ్డుపడ్డారు. పోలవరం పూర్తి చేసి తద్వారా గోదావరి వరద జలాలైన 3 వేల టీఎంసీల నుంచి 200 టీఎంసీలను వెలిగొండ ప్రాజెక్టులో భాగమైన నల్లమలసాగర్ తరలించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. గ్రేటర్ రాయలసీమను సస్యశామలం చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తుంది. వెలిగొండ పూర్తి చేయకుండా ప్రాజెక్టును జాతికి అంకితం చేసి జగన్‌రెడ్డి... ఒక్క చుక్కనీరు కూడా ఒక ఎకరానికి అందించలేదు. హంద్రీనీవా పేరుతో కుప్పంలో సెట్టింగ్‌తో గేట్లు పెట్టి నీళ్లు ఇస్తున్నట్టు డ్రామా ఆడాడు. కరువు సీమలో ఉద్యాన సిరులు పండించేలా చంద్రబాబు పనిచేస్తున్నారని తెలిపారు.

**రాయలసీమకు విమానాల తయారీ రంగ పరిశ్రమ**

మంత్రి నారా లోకేష్ కృషితో రాయలసీమ డిక్లరేషన్ ద్వారా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు రాయలసీమ ప్రజలకు అందుతున్నాయి. కూటమి పాలనలో రాయలసీమను మానుఫ్యాక్షరింగ్ హబ్‌గా మారింది. త్వరలో రాయలసీమకు విమానాల తయారీ రంగ పరిశ్రమను తీసుకువచ్చే విధంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు కృషి చేస్తున్నారు. రాయలసీమకు ఎన్నికల ముందు చెప్పిన విధంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పథకాలను అమలు చేస్తున్నారు. ఇప్పటికే లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు వచ్చేలా కృషి చేశారు. డ్రోన్ హబ్‌గా, ఉద్యాన హబ్‌గా రాయలసీమను మార్చేశారు. అనేక దిగ్గజ కంపెనీలను ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక ఏరియాల్లో గ్రౌండింగ్ అవుతున్నాయని తెలిపారు.

# iGOT కర్మయోగి వేదికపై చరిత్ర సృష్టించిన ఆంధ్రప్రదేశ్

●కోటి మంది కోర్సుల నమోదు చేసుకోగా, 80 లక్షల కోర్సుల పూర్తి సాధించిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుదల

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరోసారి జాతీయ స్థాయిలో చారిత్రక విజయాన్ని సాధించింది. కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రతిష్ఠాత్మక మిషన్ కర్మయోగి కార్యక్రమంలో భాగంగా నడుస్తున్న iGOT కర్మయోగి డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫాంపై రాష్ట్రం నుంచి కోటి మంది కోర్సుల నమోదు చేసుకోగా, 80 లక్షల కోర్సులు పూర్తి చేసిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. ఈ అసాధారణ విజయం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్య వృద్ధికి, నిరంతర శిక్షణకు, ఆధునిక పాలనా విధానాలకు ప్రభుత్వం ఇస్తున్న అత్యుత్తమ ప్రాధాన్యతకు సాక్ష్యంగా నిలుస్తోంది. ప్రజలకు మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా సేవలు అందించాలనే దృఢ సంకల్పాన్ని ఇది స్పష్టం చేస్తోంది.

**పాలనలో సామర్థ్య విప్లవం**

iGOT కర్మయోగి వేదిక ద్వారా రాష్ట్రంలోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాలనా నైపుణ్యాలు, ఆర్థిక నిర్వహణ, సాంకేతిక జ్ఞానం, ప్రజాసేవ, నాయకత్వం, విధాన రూపకల్పన వంటి కీలక రంగాల్లో శిక్షణ పొందుతున్నారు. వ్యక్తిగత అభివృద్ధితో పాటు సంస్థాగత సామర్థ్యాన్ని పెంచడమే ఈ కార్యక్రమాల లక్ష్యం.

**ప్రజలకు నేరుగా ప్రయోజనం**

ఈ శిక్షణల ఫలితంగా ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను మరింత సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నారు. దీంతో ప్రభుత్వ సేవలు వేగంగా, నాణ్యతగా ప్రజల చేతికి చేరుతున్నాయి. ప్రజా కేంద్రీకృత పాలన (Citizen-centric governance) దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ప్రయత్నాలకు ఇది బలమైన పునాది.

**లిదేశానికి ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్**

iGOT కర్మయోగి వేదికపై ఇంత పెద్ద స్థాయి పురోగతి సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచింది. సామర్థ్య నిర్మాణమే అభివృద్ధికి మూలమనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తూ, 'లెర్నింగ్ స్టేట్'గా రాష్ట్రం తన ప్రత్యేకతను చాటుతోంది.. రాబోయే రోజుల్లో మరిన్ని విభాగాల వారీ ప్రత్యేక కోర్సులు, ఆధునిక టెక్నాలజీ ఆధారిత లెర్నింగ్ మాడ్యూళ్లు, అదనపు శిక్షణా కార్యక్రమాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నిరంతరం నేర్చుకుంటూ ప్రజాసేవలో ఉత్తమతను సాధించాలన్నదే ముఖ్య ఉద్దేశ్యం. ఈ అద్భుత విజయానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాటు, రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. iGOTకర్మయోగి వేదికపై ఈ మైలురాయి సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ మరోసారి దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచింది.




# ఆలయం వెలుపల అన్నప్రసాద కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలంలోని తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వెలుపల ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వరస్వామి టీ, టిఫిన్ మరియు భోజనం కేంద్రాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆలయానికి వచ్చే భక్తులకు స్వచ్ఛమైన, నాణ్యమైన ఆహారం అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి వ్యాపారాలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు గ్రామ ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. హోటల్ యాజమాన్యానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఆలయ భక్తులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కయాకింగ్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖ (రుషికొండ): విశాఖ ఉత్సవ్లో భాగంగా రుషికొండ బీచ్లో లో కయాకింగ్ పోటీలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. మొత్తం 50 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. సింగిల్ కయాకింగ్లో 25 మంది.. డబుల్ కయాకింగ్లో 25 మంది పోటీ పడుతున్నారు. విజేతలకు రూ. 10 వేలు, రూ.5 వేలు చొప్పున ప్రైజ్ మనీ అందజేయనున్నారు. పోటీల్లో పాల్గొన్న వారిని అధికారులు ఎమ్మెల్యేకు పరిచయం చేశారు. దేశంలో జరుగుతున్న అతిపెద్ద బీచ్ ఫెస్టివల్ విశాఖ ఉత్సవ్ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 9 రోజుల పాటు నిర్వహిస్తున్న ఉత్సవ్లో భాగం కావడానికి ఇతర ప్రాంతాల నుంచి కూడా పర్యాటకులు వస్తున్నారని తెలిపారు.

# 30,31 తేదీల్లో అనకాపల్లి ఉత్సవ్ - ఆవ చరిత్రను వివరించే గైడ్లు, ఫోటో గ్యాలరీ



అనకాపల్లి జిల్లా ఏర్పడిన తరవాత మొదటిసారిగా జరుగుతున్న 'అనకాపల్లి ఉత్సవాల'కు అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 30, 31వ తేదీల్లో జరగనున్న ఉత్సవం ప్రజల గుండెల్లో నిలిచిపోయే విధంగా నిర్వహించేందుకు యంత్రాంగం సంసిద్ధమైంది. కొండకర్ల ఆవ వేడుకల ప్రారంభానికి వేదిక కానుంది. సహజసిద్ధ అందాలతో ఉన్న ఈ ఆవ వద్ద యంత్రాంగం చకచకా పనులు చేపడుతున్నారు. ఆవ వద్ద నీటిపై తేలియాడే రబ్బరు వంతెనను మరింత ముస్తాబు చేస్తున్నారు. పువ్వుల ప్రదర్శన, ఫుడ్‌స్టాల్స్, బోటు షికారు, పిల్లల ఆటప్రాంగణం, బాణసంచా వెలుగులు, ఆవ చరిత్రను వివరించే గైడ్లు, ఫొటో గ్యాలరీలు, ప్రవేశ ద్వారాన్ని కూడా నిర్మిస్తున్నారు. వీటితోపాటు కేరళ తరహా బోట్లను ఈ ప్రాంతానికి రప్పిస్తున్నారు. వీటిని ఆవ మధ్యలో ఉంచి పర్యాటకులకు కొత్త అనుభూతిని ఈ ఉత్సవాల్లో కల్పించనున్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఈ ఉత్సవాల్లో ఏర్పాటు చేస్తున్నారు.

**స్పీడ్‌బోట్లు, ఆహార పదార్థాలను విక్రయించే స్టాల్స్? :**

పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం సముద్ర తీరంలో సేదతీరే విధంగా, సాయంకాల కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ ఉన్న సముద్రంలో క్రీడలను కూడా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన స్పీడ్?బోట్లను ఈ ప్రాంతానికి తీసుకొస్తున్నారు. కబడ్డీ, బీచ్‌వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేశారు. ఆట, గృహ వస్తువులు, రుచికరమైన ఆహార పదార్థాలను విక్రయించే స్టాల్స్?ను ఉత్సవాల సందర్భంగా తీరంలో ఏర్పాటు చేయనున్నారు. స్వీయచిత్రాలను తీసుకోవడానికి ప్రత్యేక బూత్‌లను కూడా ఏర్పాటు చేశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా బయో టాయిలెట్లను ఈ ప్రాంతంలో సిద్ధం చేస్తున్నారు. అనకాపల్లిలో ఉత్సవాల ముగింపు సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్నివాల్స్‌తో పాటు యువతీ, యువకుల ప్రతిభను ప్రోత్సహించే విధంగా కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులకు ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయడానికి ఒక్కో విభాగానికి సంబంధించి ఒక్కో అధికారిని పర్యవేక్షకులుగా నియమించారు. పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, రవాణా, రోడ్లు, తాగునీరు, సాంస్కృతిక కార్యక్రమాలకు బాధ్యతలు అప్పగించి ఎక్కడా ఇబ్బంది లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# అప్పన్న సన్నిధిలో టీమ్ ఇండియా క్రికెటర్లు



సింహాచలం (చైతన్యరథం): ఐదు టీ20 మ్యాచ్ల సిరీస్లో భాగంగా విశాఖ వేదికగా టీమ్ ఇండియా, న్యూజిలాండ్ జట్ల మధ్య నాలుగో టీ20 బుధవారం జరగనుంది. మ్యాచ్కు ముందు భారత క్రికెట్ జట్టు సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. జట్టు కోచ్ గౌతమ్ గంభీర్, టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న క్రికెటర్లకు అధికారులు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకొని అంతరాలయంలో స్వామిని దర్శించుకున్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేష వస్త్రాలు అందజేశారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు క్రికెటర్లకు దగ్గరుండి దర్శనాలు చేపించారు.

# బంగ్లాదేశ్ జైలు నుంచి విశాఖ మత్స్యకారుల విడుదల

అలల కడలిలో ఆటుపోట్లు. సరిహద్దు దాటితే సంకెళ్లు. జైల్లో జాలరులు - కన్నీటి సంద్రంలో కుటుంబ సభ్యులు. వేటకెళ్లి బంగ్లాదేశ్ కోస్ట్‌గార్డ్‌లకు చిక్కిన విశాఖ మత్స్యకారులకు మిగిలిన చేదు అనుభవం ఇదే. ఆర్నెల్లపాటు బంగ్లా జైల్లో బందీ అయిన విశాఖ జాలరులు ఎట్టకేలకు విడుదలయ్యారు. కళ్లలో ఒత్తులేసుకుని నిరీక్షిస్తున్న కుటుంబసభ్యులు సంతోషంలో మునిగిపోయారు. 9 మంది విశాఖ జిల్లాకు చెందిన మత్స్యకారులూ ఉన్నారు. గతేడాది వేటకెళ్లిన వీరిని తమ జలాల్లోకి అక్రమంగా ప్రవేశించారంటూ బంగ్లాదేశ్ కోస్ట్‌గార్డ్ పోలీసులు అరెస్ట్ చేశారు. దాదాపు ఆర్నెళ్లు అక్కడి జైల్లో నరకయాతన అనుభవించారు. వీరిని విడిపించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు చేట్టినా, బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అస్థిరత, ఇతరత్రా కారణాలు విడుదలలో జాప్యానికి దారి తీశాయి. అసలు తమ వారు తిరిగొస్తారా? రారా? అనే సందిగ్ధంలో ఉండిపోయిన మత్స్యకార కటుంబాలు ఇప్పుడు విడుదలయ్యారని తెలుసుకుని సంతోషంలో మునిగిపోయాయి.

# గంజాయి అక్రమ రవాణా నిందితులకు పదేళ్లు కఠిన కారాగార శిక్ష

చోడవరం (చైతన్యరథం): అనకాపల్లి జిల్లాలో గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితులకు పదేళ్లు కఠిన కారాగార శిక్ష విధిస్తూ చోడవరం 9వ అదనపు జిల్లా జడ్జి తీర్పు వెలువరించారు. శిక్షతో పాటు రూ. లక్ష జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. 2017 జనవరిలో కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో 80 కేజీల గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నిందితులు దొండపూడి చెకోపోస్టు గేట్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు అధికారి ఎస్సై డి. శేఖరం కేసును దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. నేరం రుజువుకావడంతో న్యాయస్థానం తీర్పు వెలువరించింది.



# కల్తీ నెయ్యితో భక్తుల మనోభావాలు దెబ్బతీశారు : నక్కా ఆనందబాబు

## ● శ్రీవారి భక్తుల ఆధ్వర్యంలో వేమూరులో నిరసన కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే



వేమూరు (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో ఉపయోగించిన నెయ్యిలో భారీ స్థాయిలో కల్తీ జరిగినట్లు వెలుగులోకి వచ్చిన దర్యాప్తు నివేదికలు భక్తుల్లో తీవ్ర ఆవేదన, ఆగ్రహాన్ని కలిగిస్తున్నాయి. కోట్లాది మంది హిందూ భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన శ్రీవారి ప్రసాదం విషయంలో ఇటువంటి విషయాలు బయటపడటం అత్యంత బాధాకరమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. గురువారం అమర్తలూరులో భక్తుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... "తిరుమల శ్రీవారి ప్రసాదాల తయారీలో ఉపయోగించిన నెయ్యిలో భారీ స్థాయిలో కల్తీ జరిగినట్లు దర్యాప్తు నివేదికలు వెల్లడించడం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది." అని అన్నారు. "2019 నుంచి 2024 మధ్యకాలంలో రసాయనాలతో తయారుచేసిన కల్తీ నెయ్యి సరఫరా చేసి ప్రసాదాల తయారీలో వినియోగించినట్లు విచారణలో నిర్ధారణ అయినట్లు సమాచారం వస్తోంది. మొత్తం సుమారు 59.71 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా చేయబడినట్లు, దాంతో రూ.234 కోట్లకు పైగా ఆర్థిక నష్టం జరిగినట్లు లెక్కలు చూపుతున్నాయి." "ఈ నెయ్యి తయారీలో పాలు, వెన్న బదులు రసాయన పదార్థాలు మరియు వృక్ష ఆధారిత కొవ్వు పదార్థాలు ఉపయోగించినట్లు గుర్తించడం అత్యంత ఆందోళన కలిగించే విషయం. NDDB వంటి సంస్థల పరీక్షల్లో నాణ్యత లోపాలు బయటపడిన విషయాన్ని కూడా దర్యాప్తు పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది." "టెండర్ నిబంధనల్లో మార్పులు చేసి సరఫరా ప్రమాణాలను సడలించడం వల్లే ఈ అవకతవకలకు అవకాశం కలిగిందని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ వ్యవహారంలో పలువురు సంస్థలు, వ్యక్తులు ప్రమేయం ఉన్నట్లు గుర్తించి క్రిమినల్ కోణంలో విచారణ కొనసాగుతోందని తెలుస్తోంది." "తిరుమల వంటి మహా పవిత్రక్షేత్రంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం అత్యంత దురదృష్టకరం. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి పారదర్శక దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నక్కా ఆనందబాబు కోరారు.

# టీటీడీ లడ్డూల తయారీలో అవినీతి నీచం

## ● భక్తుల మనోభావాలతో ఆటలా ?

## ● తిరుమల తిరుపతి పవిత్రతను దెబ్బతీస్తారా ?

## ● జగన్‌పై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఫైర్



గుంటూరు (చైతన్యరథం): దేవదేవుడు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ లడ్డు ప్రసాదాల తయారీలోనూ అవినీతికి పాల్పడిన నీచచరిత్ర వైసీపీ దని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. తిరుమల లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వినియోగించిన విషయంపై గురువారం స్థానిక లాలాపేట వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులు, కూటమి నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ జగన్ సైకో పాలనలో అంతా అవినీతి, అరాచకం రాజ్యమేలిందని విమర్శించారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ తిరుమల తిరుపతి దేవస్థానానికి సరఫరా చేసే నెయ్యిలో కల్తీకి పాల్పడటం దుర్మార్గమని మండిపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా తెలుగుదేశం పార్టీ చెప్పింది నిజమైందన్నారు. సుమారు 20 లక్షలకుపైగా లడ్డూలు అయ్యాయనే విషయం స్పష్టం చేశారన్నారు. కల్తీ నెయ్యి విషయంలో బుకాయించే అంబటి రాంబాబు తమ ప్రభుత్వంలో తప్పు జరగలేదని విషయాన్ని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రమాణం చేసి చెప్పగలరా అని ప్రశ్నించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తుల విషయంలో అవినీతికి పాల్పడటం నీచమైన విషయమన్నారు. అప్పటి తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులుగా ఉన్న వారిలో కొందరిని గిర్హాజరు పరిచి దుర్మార్గాలకు పాల్పడ్డారని విమర్శించారు.

# ప్రజా క్షేత్రంలో శిక్ష పడిన వైసీపీ నాయకులకు కోర్టులో శిక్షపడాలి

## ● బుద్దువారి గుడి చైర్మన్ పిళ్లా సుదర్శన్ ఆధ్వర్యంలో శుద్ధి కార్యక్రమం... పాల్గొన్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్




విజయవాడ (చైతన్యరథం): ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గం వన్ టౌన్‌లోని బ్రాహ్మణ వీధిలోని శ్రీ వసంత మల్లి ఖార్జున స్వామి వారి దేవస్థానం (బుద్దువారిగుడి) చైర్మన్ పిళ్లా సుదర్శన్ ఆధ్వర్యంలో తిరుపతి లడ్డు ప్రసాదం కల్తీ నెయ్యి వినియోగించి తిరుమలను అపవిత్రం చేసినందుకు, భక్తుల మనోభావాలు దెబ్బ తీసినందుకు నిరసనగా ఆలయ శుద్ధి కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్యవైశ్య కార్పొరేషన్ డూండీ రాకేష్ మాట్లాడుతూ... తిరుపతి మహాప్రసాదం లడ్డూ తయారీలో రసాయనాలతో కూడిన కల్తీ నెయ్యి వినియోగించి భక్తుల మనోభావాలను వైసీపీ ప్రభుత్వం కాలరాసిందని దుయ్యబట్టారు. తిరుపతి లడ్డూ ప్రసాదం పవిత్రతను దెబ్బతీసే విధంగా ఆవు, పంది కొవ్వులతో తయారు చేసిన కల్తీ నెయ్యిను వినియోగించిన వైసిపి నాయకులు నిజం నిర్ధారణ అయిన తర్వాత కూడా కలరింగ్ ఇవ్వటం వైసీపీ నాయకులకే సాధ్యమంటూ ఎద్దేవా చేశారు. జగన్మోహన్‌రెడ్డితో పాటు వైసీపీ నేతలు ఇప్పటికైనా బుద్ది తెచ్చుకోవాలన్నారు. ఈ ప్రాంతానికి చెందిన వెల్లంపల్లి శ్రీనివాస్ దేవదాయ శాఖ మంత్రిగా వుండి ఒక దేవాలయానికి న్యాయం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయాల అభివృద్ధి కోసం పనిచేయకుండా తన జేబులు నింపుకునేందుకు మాత్రమే పనిచేశాడని విమర్శించారు. జగన్ పాలనలో జరిగిన ప్రతి అన్యాయంపై ఆనాడు ఎన్డీయే కూటమి నాయకులు పోరాటాలు చేయటంతోపాటు ప్రశ్నించటం జరిగిందని, ఇప్పుడు వైసీపీ అవినీతిని కోర్టులు కూడా ప్రశ్నిస్తున్నాయన్నారు. అవినీతి జరిగిందని నిర్ధారణ జరిగిన తర్వాత కూడా నిజం ఒప్పుకోకుండా నీతిమాలిన రాజకీయాలు చేయటం వైసీపీ నాయకులకు చెల్లిందన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి పిళ్లా శ్రీనివాసరావు, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సోలంకి రాజు మాట్లాడుతూ భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన వైసీపీ నాయకులకి కోర్టులు సరైన శిక్ష విధిస్తాయన్నారు.

# తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీ... ఆలయాన్ని శుద్ధి చేసిన టీడీపీ నేతలు



వినుకొండ (చైతన్యరథం): వినుకొండ పట్టణం శ్రీనివాస నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో భారీ కల్తీ జరిగినట్లు వెలుగులోకి రావడం స్వామివారి ప్రసాదంలో స్వచ్ఛమైన నెయ్యికి బదులుగా, పామాయిల్ మరియు ఇతర రసాయనాలు కలిపిన ద్రవాన్ని వినియోగించారని సిట్ విచారణలో స్పష్టమవ్వడంతో భక్తులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన లడ్డూ ప్రసాదంలో కల్తీ జరగడాన్ని భక్తులు "మహా పాపం"గా అభివర్ణిస్తున్నారు. గత కొద్ది రోజులుగా జరుగుతున్న దర్యాప్తులో భాగంగా, ప్రసాదం తయారీలో వాడింది నెయ్యి కాదని, అది పామాయిల్ మరియు కెమికల్స్ మిశ్రమమని అధికారులు తేల్చారు. ఈ అపవిత్రతను తొలగించేందుకు టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ప్రాంగణాన్ని శుద్ధి చేసి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పాలే లేకుండా నెయ్యి తయారీ... జగన్మోహన్‌రెడ్డి పని గోవింద



విజయవాడ (చైతన్యరథం): పాలు లేకుండా నెయ్యి తయారీ జరిగినట్లు సిట్ నివేదిక ఇవ్వడంతో జగన్మోహన్‌రెడ్డి పని ఇక గోవిందా అని గౌడ కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు, వీరంకి గురుమూర్తి మరియు పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కల్తీ లడ్డు వ్యవహారంలో దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం కోనేరు సెంటర్ నుండి రేవతి సెంటర్ భద్రాద్రి రామాలయం వరకు ర్యాలీగా కూటమి నాయకులు, కార్యకర్తలు వచ్చి, భద్రాద్రి రామాలయంలో తిరుమలలో జరిగిన లడ్డు కల్తీ అపచారాన్ని క్షమించాలని కోరుతూ దేవాలయంలో సంప్రోక్షణ కార్యక్రమం కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి, గౌడ కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, వీరంకి గురుమూర్తి మీడియాతో మాట్లాడుతూ... జగన్మోహన్‌రెడ్డి తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యిని వాడాడు. మహా పాపం, అపరాధం, మహాపచారం బహుశా ప్రపంచం మొత్తంలో ఎక్కడ కూడా దేవుడికి ఇలాంటి మహాపచారం చేసి ఉండరేమో అన్నారు. చుక్క పాలు లేకుండా 60 లక్షల లీటర్లు నెయ్యి కొనుగోలు చేసి డబ్బులు కొట్టేశారు అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో దేవుడితో ఆటలాడారు అని మండిపడ్డారు. నిజం ఎప్పటికైనా గెలుస్తుందని, కల్తీ నెయ్యి జరిగిన మాట వాస్తవమేనని సిట్ విచారణలో తేలడం జరిగింది అన్నారు. గతంలో అక్రమాస్తుల కేసులో ఏ 6 ముద్దాయిగా ఉండి, హౌసింగ్ బోర్డు భూముల కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొన్న వైవి సుబ్బారెడ్డి, తన నేరపూరిత అనుభవంతో చేసిన కుట్రలో భాగమే హిందువులు పవిత్రంగా భావించే లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి అన్నారు. హిందువుల మనోభావాలతో ఆటలాడుకున్న వైసీపీ నేతలకు పుట్టగతులు ఉండవు అన్నారు. తిరుమల వంటి మహా పవిత్ర క్షేత్రంలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరం అన్నారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి పారదర్శక దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడటం ప్రభుత్వాల మొదటి బాధ్యత అని, దేవాలయాల పవిత్రతను దెబ్బతీసే వారిపై చట్టపరమైన చర్యలు కచ్చితంగా తీసుకోవాలి అని అన్నారు.

# గోవిందా... పాలు లేకుండా నెయ్యి తయారీ

## ● ఆ మహాపాపమే వైకాపాను పాతాళానికి నెట్టింది : ఎమ్మెల్యే ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం (చైతన్యరథం): గోవిందా... పాలు లేకుండానే వైకాపా హయాంలో నెయ్యి ఎలా తయారైందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డు తయారీలో కల్తీ జరిగినట్లు సిట్ నివేదికతో వైకాపా నాయకులు చేసిన కుంభకోణం బట్టబయలైన నేపథ్యంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూటమి నాయకులతో కలిసి ఆర్యాపురం సత్యనారాయణ స్వామి ఆలయానికి ర్యాలీగా చేరుకుని ఆలయాన్ని శుద్ధి చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తిరుమల లడ్డు కల్తీపై గట్టిగా అనుమానం వ్యక్తం చేశామన్నారు. నాడు తాము ఏవైతే ఆరోపణలు చేశామో, నేడు సుప్రీం కోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తులో అవే నిజాలని నిగ్గు తేలాయన్నారు. ఇది తెలుగుదేశం పార్టీ నైతిక విజయమని అన్నారు. నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారికి అభిషేకాలు నిర్వహించి, కోట్లాది భక్తులు పవిత్రంగా భావించే లడ్డూలను తయారు చేశారని సిట్ ఛార్జ్ షీట్ ద్వారా బట్టబయలైందని పేర్కొన్నారు. వైకాపా నేతలు దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. తాము ఏ తప్పు చేయలేదు, ప్రమాణం చేస్తాం" అని ప్రగల్భాలు పలికిన వైకాపా నాయకుల ముఠా ఇప్పుడేమంటారని నిలదీశారు. తప్పు చేయలేదని చెప్పేవారు ఎందుకు ముందస్తు బెయిల్ కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ప్రశ్నించారు. కల్తీ నెయ్యి గురించి ఎవరూ మాట్లాడకూడదని కోర్టు నుంచి స్టే ఎందుకు తెచ్చుకున్నారని, వారి బ్యాంక్ ఖాతాల వివరాలు ఇవ్వడానికి ఎందుకు భయపడుతున్నారని మండిపడ్డారు. ఈ కల్తీ నెయ్యితో 20.01 కోట్ల శ్రీవారి లడ్డూలు, ఇతర ప్రసాదాలు తయారు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారు.

# బ్రిడ్జి నిర్మాణ లోపాలు సరిచేసి ప్రజల ప్రాణాలు కాపాడండి

◆పసుమర్రు గ్రామస్తులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యపై ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులతో మాట్లాడిన ప్రత్తిపాటి

◆ ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించిన ఎమ్మెల్యే



చిలకలూరిపేట (చైతన్యరథం): 167ఏ జాతీయ రహదారి బైపాస్ నిర్మాణంలో భాగంగా పసుమర్రు వద్ద నిర్మించిన బ్రిడ్డి నిర్మాణంలోని లోపాలు.. వాహనదారుల ప్రాణాలు హరిస్తున్నాయని, సమస్య పరిష్కారంపై వెంటనే దృష్టి సారించాలని మాజీమంత్రి ప్రత్తిపాటి ఎన్.హెచ్.ఏ.ఐ విభాగాన్ని ఆదేశించారు. బ్రిడ్డి నిర్మాణం సరిగా లేనందున ఆ ప్రదేశంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పసుమర్రు గ్రామస్తులు ప్రత్తిపాటికి తెలియచేశారు. గురువారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బార్) నిర్వహించి, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యను నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి దృష్టికి తీసుకెళ్లిన ప్రత్తిపాటి.. వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించాలని కోరారు. పసుమర్రు బ్రిడ్డి ఒక్కటే కాకుండా. నియోజకవర్గంలో నుంచి వెళ్లే జాతీయ రహదారి, బైపాస్ నిర్మాణంలో ఎక్కడెక్కడ లోపాలున్నాయో, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలేమిటో గుర్తించి, వాటి పరిష్కారంపై వెంటనే దృష్టి పెట్టాలని ఆయన ఎన్.హెచ్.ఏ.ఐ వారికి సూచించారు. రోడ్లు, డ్రైనేజ్ లనిర్మాణానికి సంబంధించిన వచ్చిన వినతుల పరిష్కారంపై మున్సిపాలిటీ సిబ్బంది తక్షణమే దృష్టి పెట్టాలన్నారు. పట్టణంలో కుక్కల బెడద ఎక్కువైందని కొన్ని వార్డుల ప్రజలు ప్రత్తిపాటికి తెలియచేశారు. సమస్యపై స్పందించిన ఆయన.. కుక్కల్ని సురక్షితంగా ఇతర ప్రాంతాలకు తరలించాలని, కుక్కకాట్లతో ప్రజలు ఇబ్బంది పడకుండా అవసరమైన ఇంజక్షన్లు, మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రధానాసుపత్రిలో అందుబాటులో ఉండేలా చూడాలని, వైద్యసిబ్బందితో సమన్వయం చేసుకోవాలని ప్రత్తిపాటి మున్సిపల్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యిపై జగన్ అసెంబ్లీలో చర్చకు రావాలి

◆వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి సవాల్



గుంటూరు (చైతన్యరథం): కల్తీ నెయ్యి వ్యవహారంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ధైర్యం ఉంటే అసెంబ్లీలో చర్చకు రావాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సవాల్ విసిరారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... 2019-24 వైసీపీ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానానికి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని, సుప్రీంకోర్టు నియమించిన సిట్ స్పష్టంగా నిర్ధారించిందని, అదే నెయ్యిని శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో ఉపయోగించడంతో కోట్లాది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమలకు నెయ్యి సరఫరా టెండర్లకు సంబంధించిన కఠిన నిబంధనలను సడలించి, కల్తీ నెయ్యి సరఫరా చేసే సంస్థలకు మార్గం సుగమం చేసిందన్నారు. 29-02-2020న టీటీడీ బోర్డు తీర్మానం ద్వారా నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చారని విమర్శించారు. ఐదేళ్లలో టీటీడీకి 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో సుమారు 60 లక్షల కిలోలు కల్తీ నెయ్యి ఉండటంతో దాదాపు 20 కోట్ల లడ్డూలు తయారయ్యాయని సిట్ వెల్లడించిందన్నారు. ఈ అంశంపై వైసీపీ సభ్యులతో కలిసి జగన్మోహన్‌రెడ్డి అసెంబ్లీలో చర్చకు రావాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే బూర్ల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

వట్టిచెరుకూరు (చైతన్యరథం): వట్టిచెరుకూరు మండలంలోని వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్తిపాడు నియోజకవర్గంలో మూడో విడతగా స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళాను నిర్వహించామన్నారు. ఇప్పటికే ప్రత్తిపాడు నియోజకవర్గంలో 600 మంది ఉద్యోగమేళాలో ఉపాధి అవకాశాలు పొందినట్లు చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న ఉద్యోగమేళాకు 36 కంపెనీలు వచ్చాయని, 1100 మంది విద్యార్థులు ఇందులో పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఈ మేళాలో సుమారు 600 మంది ఉద్యోగాలు పొందనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, కోయి శేఖర్, కొత్తపల్లి హరిబాబు, జడ్పీ సీఈఓ పాల్గొన్నారు.

# బొట్టు బొట్టులో కల్తీ... శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ 'నెయ్యి' వాస్తవమే

◆వైసీపీ కేటుగాళ్ల గుట్టురట్టు చేసిన సిట్ ఛార్జ్ షీట్... మన్నవ మోహనకృష్ణ మండిపాటు



గుంటూరు (చైతన్యరథం): "కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరుని ప్రసాదంలో కలిపింది నెయ్యి కాదు, ఆ మహా పాపం నిజం అని సాక్షాత్తూ కోర్టుకు సమర్పించిన సిట్ రిపోర్టు సాక్షిగా తేటతెల్లమైంది. చుక్కపాలు లేకుండా రసాయనాలు, అపవిత్ర పదార్థాలతో లడ్డూలు చేసి... కోట్లాది భక్తుల మనోభావాలను వైసీపీ దెబ్బతీసింది. అయిదేళ్ల వైసీపీ పాలనలో 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా... అందులో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేసి మహాపాపానికి పాల్పడ్డారు." అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారి లడ్డూలో సువాసనలు వచ్చేందుకు బీటా కెరోటిన్ లాంటి రసాయనాలను కలిపినట్లు సిట్ నివేదికలో తెలిందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో 20 కోట్లకు పైగా లడ్డూలు, ఇతర ప్రసాదాలు తయారు చేశారని, ఈ కుంభకోణంలో 250 కోట్ల టీటీడీ నిధులు దుర్వినియోగానికి పాల్పడడమే కాకుండా, కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసినట్లు నివేదిక వివరించిందన్నారు. దేవదేవుడి ప్రసాదం విషయంలో జరిగిన మహా కల్తీ గుట్టు రట్టైందని, నాటి వైసీపీ నేతలు తల్లి పాలు కూడా కల్తీ చేయగలిగే దుర్మార్గులని మోహనకృష్ణ ధ్వజమెత్తారు. కోడికత్తి, గులకరాయి, గుండెపోటు, గొడ్డలివేటు, పరకామణి దొంగతనం సహా వారే చేసి.. వాటిని కూటమి ప్రభుత్వంపై నెట్టేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి లేని కరుణాకర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి లాంటి వారిని ఛైర్మన్‌లుగా నియమించి భక్తుల మనోభావాలు దెబ్బ తీసిన వారిని కఠినంగా దండించాలి. పాలతో పనిలేకుండా రసాయనాలు ఉపయోగించి నెయ్యి ఎలా తయారు చేయవచ్చో వైసీపీ నేతలకు బాగా తెలుసునని, తిరుమల పవిత్రతకు భంగం కలిగించేలా, భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా వ్యవహరించిన వారికి వెంటనే శిక్షించాలి. ఇప్పటికైనా శ్రీవారి లడ్డూ నెయ్యి కల్తీ గాళ్ళు తప్పు తెలుసుకొని స్వామివారిని క్షమాపణ అడిగి చేసిన పాపానికి ప్రాయశ్చిత్తం దక్కుతుందని, అలా కాకుండా ఇంకా బుకాయించాలనకుంటే జన్మ జన్మల పాపం మూటగట్టుకున్నట్లే అవుతుందని మోహనకృష్ణ హెచ్చరించారు.

# సుప్రీంకోర్టు పర్యవేక్షణ విచారణతో వైసీపీ పాపాలు బట్టబయలు : దేవినేని ఉమా




విజయవాడ (చైతన్యరథం): సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సీబీఐ, సిట్ విచారణలు కొనసాగుతున్న నేపథ్యంలో వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. గురువారం గొల్లపూడిలోని తన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నెయ్యి కల్తీ చేయాలన్న ఉద్దేశంతోనే అప్పట్లో నిబంధనలను కావాలని మార్చారని ఆరోపించారు. వైసీపీ పాలనలో చిన్నప్పన్నను ఢిల్లీలో పెట్టి మొత్తం తతంగాన్ని నడిపించారని, చుక్క పాలు లేకుండా, కేజీ నెయ్యి కూడా లేని రసాయనాల కల్తీతో కోట్లాదిమంది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారని విమర్శించారు. ఈ వ్యవహారంలో తెర వెనక ఉన్న అసలు పెద్దలు, గద్దలు కూడా త్వరలోనే జైలుకెళ్లడం ఖాయమని స్పష్టం చేశారు. సాక్షి పత్రిక, ఛానల్‌లలో అబద్ధాలు, అసత్యాలు వండి వారుస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దేవినేని ఉమా ఆరోపించారు. ఐదేళ్ల పాలనలో అరాచకాలు, విధ్వంసాలతో రాష్ట్రాన్ని నాశనం చేసి, మళ్లీ తగుదునమ్మా అంటూ అధికారంకోసం అరువులు చాస్తున్నారని ఎద్దేవా చేశారు. వారి పాపాల్లో భాగస్వాములైన నాయకులు, అధికారులు నేడు కోర్టులు, జైళ్ల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు.

# కల్తీ నెయ్యి ఘటన నేపథ్యంలో ఆలయాన్ని శుద్ధి చేసిన టీడీపీ నేతలు



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ పాలనలో తిరుమలను సైతం దోచుకున్నారని, ఏకంగా స్వామి వారికి సమర్పించే అన్నప్రసాదాలు, లడ్డూలు కూడా కల్తీ చేసి మహాపాపానికి పాల్పడ్డారని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ మాజీ కార్పొరేటర్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ యేదుపాటి రామయ్య వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు గురువారం భవానీ పురం పరిధిలోని శ్రీకృష్ణ మందిరంలో ఆలయ పరిసరాలను శుభ్రం చేసి, ఆలయ శుద్ధి అనంతరం పూజా కార్యక్రమం నిర్వహించారు. గత ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానంలో కల్తీ లడ్డూ వల్ల ఆలయ ప్రతిష్టను భ్రష్టుపట్టించారని యేదుపాటి రామయ్య మండిపడ్డారు. కల్తీ నెయ్యి కల్తీ మద్యం ఇలా ప్రజలు మనోభావాలను దెబ్బతీసే, ప్రజల ఆరోగ్యంతో ఆడుకున్నారని పశ్చిమ బీసీ సెల్ ప్రెసిడెంట్ శివాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జ్ స్రవంతి, పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఆలీ, కో యూనిట్ ఇన్‌ఛార్జ్ కాకోల్లు సురేష్, బూత్ ఇన్‌ఛార్జ్ నెలకుర్తి వెంకట్రావు, సతీష్, కాళిదాసు, అందే మేరీ, శివ, ఆటో యూనియన్ నాయకులు హనుమంతు, కమిటీ సభ్యులు బోయపాటి శ్రీను, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు బయోమైనింగ్ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

◆పనుల వేగం పెంచాలని అధికారులకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ ఆదేశాలు



ఒంగోలు (చైతన్యరథం): ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలోని కొప్పోలు బయోమైనింగ్ కేంద్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. లెగసీ వేస్ట్ పనులు జరుగుతున్న తీరుని నిశితంగా పరిశీలించారు. స్థానిక అధికారులు, కాంట్రాక్టర్ల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీఎఫ్ డిస్పోజల్‌పై దృష్టిసారించాలని, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ... ఒంగోలు నగరంలో ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. రోజుకు 160 టన్నుల వ్యర్థాలను ప్రాసెస్ చేసే ఐఎస్ డబ్ల్యూఎం (ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్) కేంద్రం ఏర్పాటుకు తగిన స్థలం త్వరితగతిన సేకరించమని అధికారులను ఆదేశించారు. ఐఎస్ అడబ్ల్యూఎం ద్వారా ఏ రోజు చెత్త ఆ రోజు ప్రాసెస్సింగ్ జరుగుతుంది. కొప్పోలు బయోమైనింగ్ కేంద్రంలో 61,929 మెట్రిక్ టన్నుల వేస్ట్ కోసం టెండర్లు పిలిచామని, అందులో 41 శాతం డిస్పోజల్ జరిగిందని చెప్పారు. అదనంగా 75,000 మెట్రిక్ టన్నుల వేస్ట్ తొలగింపు కోసం టెండర్ ప్రక్రియ జరుగుతోందని పట్టాభిరామ్ తెలిపారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# పాలు లేని నెయ్యితో భక్తి లేని వైసీపీ పాలన

## జగన్ రెడ్డిని నిలదీసిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి




శ్రీకాళహస్తి, (చైతన్యరథం): గత వైసీపీ పాలనలో తిరుమల పవిత్రతను ఏ విధంగా మంటగలిపారో నేడు సిట్ దర్యాప్తు, ఛార్జ్ షీట్ ద్వారా స్పష్టమైందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. కనీసం చుక్క పాలు లేకుండా, కేవలం రసాయనాలతో తయారు చేసిన కల్తీ నెయ్యితో కోట్లాది లడ్డూలను తయారు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆయన మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో మొత్తం 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో 20.01 కోట్ల శ్రీవారి లడ్డూలు తయారు చేసి భక్తులకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. తమకు కావాల్సిన కంపెనీలకు టెండర్లు కట్టబెట్టేందుకు నిబంధనలను యథేచ్ఛగా మార్చేసి, సుమారు రూ.235 కోట్ల స్వామివారి నిధులను దుర్వినియోగం చేశారని సుధీర్ రెడ్డి గారు ధ్వజమెత్తారు. 'చిన్న అప్పన్న' వంటి వ్యక్తుల ద్వారా ఐదేళ్లలో రూ.4.69 కోట్లు వసూలు చేసి ఎవరి ఖాతాలకు మళ్లించారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పు చేయకపోతే వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం కోర్టులకు ఎందుకు పరిగెడుతున్నారని, కల్తీ నెయ్యి గురించి ఎవరు మాట్లాడకూడదని కోర్టు నుంచి ఆదేశాలు ఎందుకు తెచ్చుకున్నారని ప్రశ్నించారు. హిందూ ధర్మంపై, దేవాలయాలపై జరిగిన ఈ దాడులకు అపచారాలకు కాలమే సమాధానం చెబుతుందని, ఇప్పటికైనా కల్తీగాళ్లు తప్పు తెలుసుకుని స్వామివారిని క్షమాపణ అడగాలని, లేకపోతే ఆ పాపానికి నిష్కృతి లేదని హెచ్చరించారు. మన కూటమి ప్రభుత్వం తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# తల్లిపాలు కూడా కల్తీ చెయ్యగల దుర్మార్గులు

## గూడూరు టీడీపీ నేతల ఫైర్



గూడూరు, (చైతన్యరథం): శ్రీవారి లడ్డులో కల్తీ నెయ్యి వేసి 251 కోట్లు దోచుకున్న గత ప్రభుత్వం తీరుకు నిరసనగా శాసన సభ్యుడు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సూచనల మేరకు పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణం నందు గుడి మెట్లను, ఆలయ ప్రాంగణాన్ని టీడీపీ నాయకులు శుద్ధి చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పాలు లేకుండా నెయ్యి తయారీ గతంలో మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తిరుపతిలో జరిగే కల్తీ లడ్డు వ్యవహారంపై అనుమానం వ్యక్తం చేశామన్నారు. చెప్పినట్లు గానే తాజాగా సుప్రీం కోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తు నిగ్గు తేల్చిందన్నారు. నెయ్యిలో కల్తీ జరిగిందని, ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారికి ప్రసాదాలు తయారు చేశారని, దేవదేవుడి ప్రసాదం విషయంలో జరిగిన ఈ మహా కల్తీ గుట్టు రట్టయిందన్నారు. దీనికి వైసీపీ నేతలు ఏం సమాధానం చేపుతారని నిలదీశారు. కనీసం చుక్క పాలు లేకుండా పూర్తిగా రసాయనాలతో 'నెయ్యి' తయారు చేసి కోట్లాది లడ్డూలు సరఫరా చేశారన్నారు. ఇలాంటి అభూత 'ఇన్నోవేషన్'కు వైసీపీ మురాకు నోబెల్ కెమిస్ట్రీ అవార్డు ఇవ్వాల్సిందే తల్లిపాలు కూడా కల్తీ చెయ్యగల దుర్మార్గులను ఉరితీసినా పాపం లేదని పేర్కొన్నారు. "తప్పు లేదని చెప్పేవారు ఎందుకు కోర్టుకు వెళ్లారు? కల్తీ నెయ్యిగురించి ఎవరు మాట్లాడకూడదని కోర్టు నుంచి ఎందుకు ఆదేశాలు తెచ్చుకున్నారు? బ్యాంకు ఖాతాల వివరాలు ఇవ్వడానికి ఎందుకు తిరస్కరించారు "నెయ్యి కల్తీ చేయలేదు, స్వామివారికి ద్రోహం చేయలేదు" అని ప్రమాణం చేయగలరా అని సవాలు విసిరారు.

# పేదల వైద్యానికి కూటమి పెద్దపీట

## ఆయుష్ హోమియోపతి డిస్పెన్సరీ యూనిట్ నిర్మాణానికి శ్రీకారం

నెల్లూరు, (చైతన్యరథం): పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో నెల్లూరులో శిథిలావస్థకు చేరుకున్న హోమియోపతి కేంద్రం పునర్నిర్మాణానికి రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ ఇటీవల శంకుస్థాపన చేశారు. నెల్లూరు నగరం 47వ డివిజన్‌లో రూ.30 లక్షల వ్యయంతో ఆయుష్ హోమియోపతి డిస్పెన్సరీ యూనిట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సుమారు 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ హోమియోపతి ఆస్పత్రి కాలక్రమేణా శిథిలావస్థకు చేరడంతో, నూతన భవనం నిర్మించి పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. మూడు నెలల్లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర బీసీ సెల్ నాయకులు, ధర్మవరం సుబ్బారావు సూచనలు మేరకు, మంత్రి ఆదేశాల అమలులో భాగంగా 47వ డివిజన్, కమటి వీధిలో హోమియోపతి ఆసుపత్రి అభివృద్ధి పనులు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మార్కింగ్‌లు, ప్రాథమిక పనులు 47వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ డా. గణేష్ కుమార్ పర్యవేక్షణలో ఏఈ చిరంజీవి బృందం చేపట్టింది. ఈ కార్యక్రమంలో రాజకీయ బృందం అధ్యక్షులు ఎనికిపాటి చెంగయ్య,ఉపాధ్యక్షులు మాధనంబేటి మునిశేఖర్, టీఎన్టీయూసీ నెల్లూరు నగర ఉపాధ్యక్షులు సురేందర్ సింగ్, స్థానిక బూత్ ఇంచార్జీలు నీలకంఠం మునికృష్ణ, కంచి కృష్ణ, కంచి రాధాకృష్ణ, నెల్లూరు సిటీ మైనారిటీ నాయకులు మహభాష పాల్గొన్నారు. పునర్నిర్మాణం పూర్తయ్యాక ఈ హోమియోపతి హాస్పిటల్ ద్వారా పేద ప్రజలకు ఉచితంగా, అందుబాటులో వైద్య సేవలు అందనున్నాయని నాయకులు తెలిపారు.







# జగన్ గ్యాంగ్ క్షమాపణ చెప్పాలి

## కూటమి నేతల డిమాండ్

పుంగనూరు, (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన టిటిడి కల్తీ నెయ్యి వ్యవహారాన్ని సిట్ బట్టబయలు చేయడంతో వైసీపీ ప్రభుత్వంలో ఏ మేరకు అవినీతి జరిగిందో తెలుస్తుందని ఈ సందర్భంగా రొంపిచర్లలో ప్రసిద్ధిగాంచిన శివాలయం వద్ద భక్తులతో కలిసి పాప పరిహారంగా కర్పూర హారతులు గుడిలో వెలిగించి వైసిపి వారు చేసిన అవినీతిని చూపిస్తూ వారు ఇప్పటికైనా వారి తప్పు తెలుసుకొని ఆ దేవదేవుడికి క్షమాపణలు చెప్పాలని ఇందులో ప్రమేయం ఉన్నవారిని కఠినంగా శిక్షించాలని పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. చిన్న అప్పన్న బ్యాంకు ఖాతాల్లో 2019 నుంచి 2024 మధ్య ఐదేళ్లలో రూ.4.69 కోట్లు జమ కాగా అందులో రూ.4.64 కోట్లు వివిధ ఖాతాలకు మళ్లించారన్నారు. ఏమాత్రం పలుకుబడి లేని ఓ సామాన్య వ్యక్తి డెయిరీలను బెదిరించి నెయ్యి కి కమిషన్ వసూలు చేసి నకిలీ నెయ్యి సరఫరా చేసినా దాన్ని ప్రసాదం వరకూ ఎలా పంపగలడని నిలదీశారు. అధికారులను బలిచేయటం వైసీపీ కి అలవాటేనన్నారు. వెంకటేశ్వర స్వామి మీద నమ్మకం లేని గ్యాంగ్ ని తెచ్చి అందలం ఎక్కించి తిరుమల పవిత్రత మంటగలిపాదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి పని గోవిందా... గోవిందా!

## లడ్డూలో కల్తీ నెయ్యి కలిపి అడ్డంగా బుక్కయ్యారు : డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం): పశ్చాత్తాపం పొంది దేవునికి క్షమాపణ చెప్పాల్సిన జగన్‌రెడ్డి , ఆనాటి టీటీడీ చైర్మన్ ప్రజలను రెచ్చగొట్టి అలజడి సృష్టించాలనుకుంటే చట్టం చూస్తు ఊరుకోదని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ హెచ్చరించారు. ప్రజల ఆస్తులను దోచుకున్నారు బడుగు బలహీన వర్గాలను దోపిడీ చేశారు, ఐదేళ్ళ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. చివరకు వెంకటేశ్వర స్వామి లడ్డు లో నెయ్యిలో కల్తీ చేసి అడ్డంగా దొరికిపోయారని ఎద్దేవా చేశారు. ప్రమాదకరమైన కెమికల్స్ ఆయిల్స్‌తో నెయ్యి తయారు చేసి పాలు వాడకుండా 250 కోట్లు దోచుకున్నారని, సుప్రీంకోర్టు నియమించిన సిట్ లో అడ్డంగా దొరికిపోయారని దొరికిపోయిన దొంగలు దేవుడికి క్షమాపణ చెప్పకుండా రాష్ట్రంలో అలజడులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే అభివృద్ధి ప్రభుత్వంలో సైకో బ్యాచ్ గొడవలు సృష్టిస్తే ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటుంది అన్నారు.






# లడ్డూ ప్రసాదాన్నీ వదలని జగన్ గ్యాంగ్

## తిరుమల దేవర ఆలయంలో ఆలయశుద్ధి చేపట్టిన ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, (చైతన్యరథం) : గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ రెడ్డి అతని గ్యాంగ్ చివరకు తిరుమల లడ్డూని కూడా వదలకుండా కల్తీ చేసి కోట్లు గడించారని రాప్తాడు ఎమ్మెల్యే పరటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ కల్తీపై సిట్ సుప్రీం కోర్టుకు నివేదిక ఇచ్చిన నేపథ్యంలో ఆమె రామగిరి మండలం తిరుమల దేవర ఆలయంలో ఆలయ శుద్ధి కార్యక్రమం చేపట్టారు. టీడీపీ నాయకులతో కలిసి ఆలయాన్ని శుద్ధి చేసిన అనంతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో టీడీపీ నాయకులు కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికంగా ఉన్న నరిగమ్మ దేవాలయంలో ఆలయ శుద్ధి చేశారు. జగన్ రెడ్డికి ఇప్పటికైనా మంచి బుద్ధినివ్వాలని వారు అమ్మవారిని కోరుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తిరుపతిలో జరిగే కల్తీ లడ్డు వ్యవహారంపై అనుమానం వ్యక్తం చేశామని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక, సుప్రీం కోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తు చేసి నిగ్గు తేల్చిందన్నారు. నెయ్యిలో కల్తీ జరిగిందని, ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారికి ప్రసాదాలు తయారు చేశారని సిట్ ఇచ్చిన ఛార్జి షీట్ లో పేర్కొందన్నారు. అయినప్పటికీ లడ్డూ కల్తీ జరగలేదన్నట్లుగా వైసీపీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. అసలు ఆవులే లేకుండా 60లక్షల లీటర్లు ఎలా సరఫరా చేస్తారని నిలదీశారు. అవకాశం ఉంటే తల్లిపాలు కూడా కల్తీ చెయ్యగల దుర్మార్గులు వైసీపీ నాయకులన్నారు. నెయ్యి కల్తీ చేయలేదు, స్వామివారికి ద్రోహం చేయలేదని ప్రమాణం చేయగలరా అని ఎమ్మెల్యే సునీత సవాల్ విసిరారు. ఇప్పటికైనా ఆ వెంకటేశ్వరస్వామిని క్షమాపణ కోరి పాప విమోచన చేసుకోవాలని సూచించారు.



# ఇక ప్రభుత్వానిదే టీటీడీ ఆనకట్టల బాధ్యత

తిరుమల, (చైతన్యరథం): తిరుమలలోని ఆనకట్టల పునఃనిర్మాణ పనులు, నిర్వహణ కోసం జాతీయ ఆనకట్టల భద్రతా అథారిటీ చట్టం 2021 నిబంధనల ప్రకారం జలవనరుల శాఖకు అప్పగించారు. ఆనకట్టలను చాలా ఏళ్ల క్రితం నిర్మించడం వల్ల, జలాశయాల్లో పూడిక ఏర్పడింది. దీని ఫలితంగా జలాశయాల సామర్థ్యం తగ్గుతోంది. పూడిక పరిమాణాన్ని అధ్యయనం చేయడానికి, బయోమెట్రిక్ సర్వే అవసరం. దానిలో భాగంగా, మొదటగా, గోగర్భం ఆనకట్టలో బాతిమెట్రిక్ సర్వే నిర్వహించనున్నారు. ఈ అధ్యయనం తర్వాత, రిజర్వాయర్ పూర్తి సామర్థ్యాన్ని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటారు. అదేవిధంగా ఈ సర్వేతోపాటు డ్రోన్, డీజీపీఎస్ సర్వే కూడా తిరుమలలోని అన్ని ఆనకట్టల్లో చేపట్టనున్నారు.

# వైసీపీ పాప నిష్కృతికి దేవాలయంలో సంప్రోక్షణ



కర్నూలు, (చైతన్యరథం): 2019 నుండి 2024 వరకు ఉన్న గత వైసిపి ప్రభుత్వ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు తయారీలో వాడింది ముమ్మాటికి కల్తీ నెయ్యి అని సిట్ అధికారులు తేల్చినందున తెలుగుదెశంపార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు ఈ రోజు కర్నూలు నగర పార్టీ అధ్యక్షుడు కొరకంచి రవికుమార్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం నందు పూజారుల సమక్షంలో దేవాలయం సంప్రోక్షణ చేసి పూజలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గుడిసె ఆది క్రిష్ణమ్మ, పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రం సింహ్, రాష్ట్ర డైరెక్టర్లు సంజీవ లక్ష్మి (బోయ కార్పోరేషన్), ఆనంద రావు (బ్రాహ్మణ కార్పోరేషన్), జిల్లా పార్టీ కమిటీ సభ్యులు సోమిసెట్టి శ్రీకాంత్ (ఉపాధ్యక్షులు) రాజశేఖర రెడ్డి (కార్యాలయ కార్యదర్శి), కార్పోరేటర్లు సుంకన్న, కె.పరమేష్, శ్రీయుతులు పెనికలపాటి నాగేశ్వరరావు, రవి మొదలగూ వారితో పాటూ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదర్శ పట్టణంగా దర్శి

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వెల్లడి

దర్శి, (చైతన్యరథం): దర్శి మున్సిపల్ పరిధిలో గురువారం సాయంత్రం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అధికారులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత సాగర్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారాపుశెట్టి పిచ్చయ్య, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి సంక్షేమం మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చే దిద్దే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. కుల, వర్గ వైషాల్యాలకుతీతంగా ప్రజలందరికీ అవసరాలు తీర్చే లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. 19 నెలల కూటమి పాలనలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖామాత్యులు నారా లోకేష్ మన మున్సిపల్ శాఖ మాత్యులు నారాయణ పట్టణాల లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. అందులో భాగంగానే నగర పంచాయతీగా ఉన్న దర్శిని గ్రేడ్ 3 మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకున్నామన్నారు. అందులో భాగంగానే ఏడు కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు తీస్తున్నాయన్నారు. గత ఐదేళ్ల దర్శి పట్టణాన్ని వర్గ వైషమ్యాలతో అభివృద్ధిని పట్టించుకోకుండా గత వైసిపి పాలకులు వదిలేసారని విమర్శించారు. కులాల మధ్య చిచ్చు పెట్టడం, అభివృద్ధిని అడ్డుకోవడం, చిన్నదానికి గొడవలు సృష్టించడం వైసిపి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. మన కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత దర్శి పట్టణంలో టిటిడి కళ్యాణ నిర్మాణం, రోడ్లు, డ్రైన్ నిర్మాణాలు, ఎలక్ట్రిసిటీ పునరుద్ధరణ మెరుగైన విద్యుత్ కోసం సబ్ స్టేషన్ నిర్మాణం, కోల్డ్ స్టోరేజీ, డిగ్రీ కాలేజీ ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, మినీ స్టేడియం నిర్మాణం, త్వరలో అన్న కాంటీన్ ఏర్పాటు ఇలా అభివృద్ధి జరుగుతుందన్నారు. దర్శి పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చి దిద్దే లక్ష్యంగా అడుగులు వేస్తున్నానని ఆమె వివరించారు. అందుకు ప్రజలందరూ కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని, అభిమానించాలని, దీవించాలని వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం జెండా తిరిగి ఎగరవేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# భీతిలేని పాపాత్ములు వైసీపీ నేతలు



నందికొట్కూరు, (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థాన ప్రసాద లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వినియోగంతో జరిగిన ఘోర అపకతవకలకు నిరసనగా, నందికొట్కూరు పట్టణం లోని శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఆలయ శద్ధి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అనంతరం చౌడేశ్వరీదేవికి పూజ కార్యక్రమం నిర్వహించి, పత్రికా సమావేశంలో పాల్గొన్న సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, నాయకులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ సమయంలో చేసిన ఆరోపణలపై అనుగుణంగా నేడు సుప్రీం కోర్టు సిట్ దర్యాప్తు ద్వారా నిజాన్ని నిగ్గుతేల్చిందన్నారు. కనీసం పాలు, పాలపదార్థాలు లేకుండా నెయ్యి తయారు చేయడం ఏమిటని నిలదీశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, బీజేపీ నాయకులు దామోదర్ రెడ్డి, జెనసేన నాయకులు నల్లమల్ల రవికుమార్, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, మైనారిటీ నాయకులు షకీల్ అహ్మద్, సొసైటీ చైర్మన్ ముర్తుజావలి, కౌన్సిలర్ రబ్బానీ జాకీర్, క్లస్టర్ ఇంచార్జ్ మద్దిలేటి, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రసన్న లక్ష్మి, పట్టణ మహిళా అధ్యక్షురాలు మీనాక్షి దేవి, వనజ, అనురాధ, రూబియా, రజనికుమార్ రెడ్డి, శేఖర్, ఆర్ట్ శ్రీను, ధర్మారెడ్డి, అబ్దుల్లా, శాలిబాషా, గోవర్ధన గిరి, శ్రీకాంత్ గౌడ్, కళాకర్, హుసేనయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమాజాన్ని వెనక్కి తీసుకెళ్తున్నామా?



## యూజీసీకి సుప్రీం నోటీసులు

కుల వివక్షను రూపుమాపి, ఉన్నత విద్యాసంస్థల్లో సమానత్వాన్ని పెంపొందించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకొచ్చిన కొత్త నిబంధనలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ నిబంధనలను సవాల్ చేస్తూ దాఖలైన పిల్‌పై గురువారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ మార్గదర్శకాలు అస్పష్టంగా ఉన్నాయని, వీటిని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేసింది. ఈ సందర్భంగా కేంద్రం, యూజీసీకి సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. తదుపరి నోటీసులు ఇచ్చేంతవరకు నిబంధనలపై స్టే అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. “స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని దశాబ్దాల తర్వాత.. కులవివక్ష లేని సమాజం కోసం మనం ఏం సాధించాం.? ఈ విషయంలో మనం మళ్ళీ సమాజాన్ని వెనక్కి తీసుకెళ్తున్నామా? అనే భావన కలుగుతోంది. దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలు ఇలా దేశంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు తమ సంప్రదాయాలకు అనుగుణంగానే వ్యవహరిస్తారు. అలాంటి వారిని ర్యాగింగ్ పేరుతో కొందరు అవహేళన చేస్తుండటం అత్యంత బాధాకరం. వాటిని అరికట్టేందుకు ప్రత్యేక హాస్టళ్లు ఉండాలని మాట్లాడుతున్నారు. కానీ, ప్రస్తుతం సమాజంలో కులాంతర వివాహాలే జరుగుతున్నాయి. హాస్టళ్లలోనూ అందరూ కలిసే ఉంటున్నారు. అలాగే, ఐక్య భారత విధానం మన విద్యాసంస్థల్లో స్పష్టంగా ప్రతిబింబించాలి. విద్యా సంస్థల్లో స్వేచ్ఛాయుత, సమానత్వ, సమ్మిళిత వాతావరణాన్ని మేం కోరుకుంటున్నాం” అని విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రతి ఉన్నత విద్యాసంస్థలోనూ సమానత్వ (ఈక్విటీ) కమిటీల ఏర్పాటును యూజీసీ ఇటీవల తప్పనిసరి చేసింది. ఆయా కమిటీల్లో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని స్పష్టంచేసింది. రోహిత్ వేముల కేసులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు యూజీసీ(ఉన్నత విద్యాసంస్థల్లో సమానత్వ ప్రోత్సాహం) నిబంధనలు–2012 స్థానంలో కొత్త నిబంధనలను ఈనెల 13 నుంచి అమలులోకి తెచ్చింది. అయితే, కొత్త నిబంధనలలోని కులవివక్ష నిర్వచనాన్ని ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, అధ్యాపక సిబ్బందికే పరిమితం చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే యూజీసీ నిబంధనలను సవాల్ చేస్తూ ఓ న్యాయవాది సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కుల ఆధారిత వివక్ష కేవలం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు వ్యతిరేకంగా మాత్రమే జరుగుతుందన్న భావన ఆధారంగా ఈ ఉత్తర్వులను యూజీసీ రూపొందించిందని అందులో పేర్కొన్నారు. కులం ఆధారంగా జనరల్ లేదా నాన్ రిజర్వుడు కేటగిరీ విద్యార్థులు కూడా వివక్షను ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. కులానికి తావివ్వనిరీతిలో వివక్ష అనే పదాన్ని నిర్వచించేలా యూజీసీకి ఆదేశాలు ఇవ్వాలని పిల్లో పిటిషనర్ కోరారు. దీనిపైనే న్యాయస్థానం విచారణ జరిపింది.



# సుస్థిర దేశంగా భారత్

## పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ

బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీ పార్లమెంట్ వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఐరోపా సమాఖ్యతో కుదిరిన స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించారు. అది శుభసూచికమన్నారు. రీఫార్మ్– పెర్ఫామ్– ట్రాన్స్ ఫామ్ అంటూ బడ్జెట్ పరిభాషలో మాట్లాడారు. ప్రస్తుతం భారత్ రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్లో ముందుకెళ్తోందన్నారు. ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు. అలాగే సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని మోదీ అన్నారు. “రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించింది. ప్రపంచానికి భారత్ ఆశాకిరణం. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా భారత్ దూసుకెళ్తోందన్నారు. వికసిత్ భారత్ కోసం ఎంపీలు కృషి చేయాలన్నారు. పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండటంతో భారత్‌ను సుస్థిరదేశంగా ప్రపంచం చూస్తోందన్నారు. ట్రేడ్‌లో కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని వాటినుంచి తయారీదారులు. లబ్ది పొందాలని కోరుతున్నాను.

ఈయూలోని 27 దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలి’ అని పేర్కొన్నారు. “మనం టెక్నాలజీతో పోటీపడతాం. దానిని అందిపుచ్చుకుంటాం.. దాని సామర్థ్యాన్ని అంగీకరిస్తాం. అయితే అది మనుషులను భర్తీ చేయలేదు” అని అన్నారు.

# పేపర్ ప్లేట్‌పై బ్యాంకు ఖాతాదారు జాతకం

## బాంకర్ల నిర్వాకంపై సర్వత్రా ఆగ్రహం




రోడ్డుపక్కన తినుబండారాలు అమ్మే పేపర్ ప్లేట్లో బ్యాంక్ ఖాతా వివరాలు ఉండటం కలకలం రేపుతోంది. ఓ వ్యక్తి ఎక్స్ వేదికగా షేర్ చేసిన ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ క్రమంలో వ్యక్తిగత డేటా గోప్యతపై నెటిజన్లు ఆందోళనలు వ్యక్తంచేస్తున్నారు.‘భారతదేశంలో మీ డేటా గోప్యత మీ చేతుల్లో కూడా లేదు’ అంటూ ఓ కస్టమర్ ఓ పోస్టు పెట్టాడు. దీనిని బ్యాంక్ ఖాతా వివరాలు ఉన్న పత్రంతో తయారుచేసిన పేపర్ ప్లేట్ ఫొటోను పంచుకున్నారు. ఇందులో పేరు, లొకేషన్, చెల్లింపు వంటి వివరాలు రాసి ఉన్నాయి. ఈ ఫొటో అత్యంత రద్దీగా ఉండే రైల్వే లేదా మెట్రోస్టేషన్లలో తీసినట్లుగా కన్పిస్తోంది. కస్టమర్ వివరాలు ఉన్న కాగితాలను రోడ్డు పక్కన ఆహార పదార్థాల విక్రేతలకు ఎందుకు అమ్ముతున్నారో బ్యాంకులు సమాధానం చెప్పాలి’ అని ఓ నెటిజన్ ప్రశ్నించాడు. ‘ఎవరైనా ఈ పేపర్ ప్లేట్లోని వివరాలు ఉపయోగించి వారి డబ్బు కాజేస్తే ఏంటి పరిస్థితి’ అని మరొకరు ఆందోళన వ్యక్తం చేశారు.


# అజిత్ పవార్‌కు కన్నీటి వీడ్కోలు

## హాజరైన అమిత్‌షా, గడ్కరీ, దేవేంద్ర, ఏక్‌నాథ్, నారా లోకేశ్



విమాన ప్రమాదంలో కన్నుమూసిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు ముగిశాయి. గురువారం బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అజిత్‌కు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ శిండే ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్, తదితర రాజకీయ ప్రముఖులు అంతక్రియల్లో పాల్గొన్నారు.. అజిత్ పవార్‌ను కడసారి చూసేందుకు ఎన్సీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున మైదానానికి వచ్చి పార్టీ అధినేతకు కన్నీటి వీడ్కోలు పలికారు. బుధవారం ఉదయం బారామతి విమానాశ్రయం సమీపంలో జరిగిన ప్రమాదంలో అజిత్ పవార్ దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. విమానం రన్‌వేపై దిగేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో కుప్పకూలి మంటల్లో చిక్కుకుంది. దీంతో అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం నిమిత్తం బారామతికి వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పవార్‌కు భార్య సునేత్ర పవార్ (రాజ్యసభ సభ్యురాలు), ఇద్దరు కుమారులు ఉన్నారు.

# గగన్ వ్యవస్థ ఉంటే ఇలా జరిగేదా!



మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదానికి సంబధించి కొత్త విషయాలు బయటికొస్తున్నాయి ఆదేత్ ప్రయాణించిన విమానంలో అటిరైట్ ఆధారిత భద్రతా వ్యవస్థ గగన్ గైడెన్స్ సిస్టమ్ లేకపోవచ్చని ప్రాథమిక దర్యాప్తులో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ప్రమాదానికి (ఇది కూడా ఓ కారణమై ఉండొచ్చని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. విమానాల్లో ఈ భద్రతా వ్యవస్థను తప్పనిసరిగా అమర్చాలన్న నిబంధనలు ఆమెల్లోకి రావడానికి కేవలం 28 రోజుల ముందు అజిత్ ప్రయాణించిన విమానం రిజిస్టర్ అయినట్లు తెలుస్తోంది. అందులో గగన్ గైడెన్స్ సిస్టమ్ ఉండకపోవచ్చని సాధారణంగా ప్రధాన విమానాశ్రయాల్లో ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్ (ఈఐల్‌ఎస్) సాయంతో విమానాలు బ్యాండ్ అవుతాయి. ఇది భూ ఆధారంగా విబులిటీ తక్కువగా ఉన్న పరిస్థితుల్లో ఫైలట్‌కు ల్యాండింగ్ సమయంలో ఖచ్చితమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. ఈ సాంకేతికతను ‘ఇన్విజిబుల్ గైడ్ పాత్‌గా పేర్కొంటారు. వర్షం లేదా పొగమంచు కమ్మేసినప్పుడు ఫైట్లు సజావుగా రన్వేపై దిగడానికి ఇది దోహదపడుతుంది. అయితే, చాలా ఖర్చుతో కూడుకున్ని సాంకేతికత బారామతి వంటి చిన్న ప్రాంతీయ విమానాశ్రయాల్లో ఈ సదుపాయం అందుబాటులో లేదు. ఈ నేపథ్యంలో చిన్న ఎయిర్ పోర్టుల కోసం కేంద్రం స్వదేశీ పరిజ్ఞానంతో శాటిలైట్ ఆధారిత ‘గగన్ (జీపీఎస్ ఎయిడెడ్ జియో అగ్యుమెంటెడ్ నేవిగేషన్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. గ్రౌండ్ పరిసరాలతో అవసరం లేకుండా గగన్ వ్యవస్థ శాటిలైట్ సమాచారాన్ని ఆధారంగా చేసుకుని ఫైలట్లకు ల్యాండింగ్ సమయంలో మార్గనిర్దేశనం చేస్తుంది. గగన్ వ్యస్థను కొత్తగా రిజిస్టర్ అయ్యే అన్ని విమానాల్లో తప్పనిసరిగా ఏర్పాటుచేయాలని స్పష్టం చేసింది. అయితే అజిత్ ప్రయాణించిన విమానం 28 రోజుల క్రితం రిజిస్టరయ్యింది. ఇలాంటి పరిస్థితుల్లో శాటిలైట్ వ్యవస్థ అందుబాటులో లేకపోతే ఫైలట్లు సంప్రదాయ స్టెప్ డౌన్ ప్రక్రియను అనుసరిస్తారు. స్థిరమైన రైడ్ పాత్ కాకుండా. దశలవారీగా కిందకు వస్తుంది. ఫైలట్లు పూర్తిగా, స్పష్టంగా రన్వేను చూసిన తర్వాత విమానాన్ని ల్యాండింగ్ చేస్తారు. అనుకూల వాతావరణ పరిస్థితుల్లో ఇది సాదారణమే కానీ పొగమంచు వంటి సందర్భాల్లో ల్యాండింగ్ చాలా కష్టంతో కూడుకున్న పని అని విమానయాన రంగ విశ్లేషకులు చెబుతున్నారు. ఒక చిన్న. పొరపాటు జరిగినా నష్టం వాటిల్లుతుందని తెలిపారు.

# ఇజ్రాయెల్ ప్రధాని ఫోన్ కెమెరా..



సాధారణంగా ఒక దేశ పార్లమెంట్, ఇతర సెన్సిటివ్ ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టంగా ఉంటుంది. సాధారణ వ్యక్తులు అలాంటి ప్రాంతాలకు వెళ్లలేరు. వీఐపీలు కూడా అక్కడ కొన్ని ప్రోటోకాల్స్ పాటించాల్సి ఉంటుంది. ఆ ప్రోటోకాల్స్ విషయంలో ప్రధాని లేదా దేశ అధ్యక్షులకు మినహాయింపులు ఉంటాయి. అయితే ఇజ్రాయెల్‌లో ప్రధానికి కూడా సెక్యూరిటీ విషయంలో మినహాయింపు ఉండదు. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ఫోన్ వెనుక కెమెరాకు రెడ్ టేప్ వేసి ఉండడం చర్చనీయాంశంగా మారింది. జెరూసలేంలోని ఇజ్రాయెల్ పార్లమెంట్, నెస్సెట్ సెల్లార్ పార్కింగ్ ప్రాంతంలో తీసిన నెతన్యాహు ఫొటో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెత న్యాహు తన కారు పక్కన నిలబడి ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడు తున్నారు. ఆ సమయంలో ఆయన్ ఫోన్ కెమెరాకు రెడ్ టేప్ అంటించి ఉంది. నెతన్యాహు ఫోన్ కెమెరాకు అతికించిన ఎరుపు రంగు స్టిక్కర్ సాధారణమైనది కాదు. ఇది ట్యాంపర్ ఎవిడెన్స్ సీల్. అధిక భద్రతా ప్రాంతాల్లో ఉపయోగించే ప్రత్యేక

## రెడ్ టేప్ వెనుక కథ..

స్టిక్కర్. ఈ స్టిక్కర్ ఫోన్ కెమెరాను కవర్ చేస్తుంది. ఎవరైనా అనుకోకుండా లేదా ఉద్దేశపూర్వకంగా సున్నితమైన సమాచారాన్ని ఫోటోలు తీయకుం డా నిరోధిస్తుంది. ఫోన్‌లలో కెమెరాలు, మైక్రోఫోన్‌లు, ఇతర అనేక సెన్సార్‌లు ఉంటాయి. వీటిని ఉపయోగించి రహస్య సమా చారాన్ని రికార్డ్ చేయవచ్చు. జెరూసలేంలోని నెస్సెట్ వంటి నిషేధిత ప్రభుత్వ ప్రాంతాలలో ఫోటోలు తీయడంపై పూర్తి స్థాయిలో నిషేధం ఉంది. జాతీయ భద్రతా సమస్యల దృష్ట్యా ఇజ్రాయెల్‌లో కొన్ని స్మార్ట్‌ఫోన్‌లను, టిక్‌టాక్ వంటి కొన్ని యాప్‌లను ఉపయోగించడంపై కఠినమైన నియమాలు ఉన్నాయి. ఈ కారణంతోనే ఇజ్రాయెల్ ప్రధాని అయినప్పటికీ నెతన్యాహు ఫోన్ కెమెరాను కూడా రెడ్ టేప్‌తో సీల్ చేశారు. అధునాతన గూఢచర్య సాంకేతిక పరిజ్ఞానం ఇజ్రాయెల్ సొంతం. ఇజ్రాయెల్ పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి అనేక దేశాలలోని జర్నలిస్టు లు, కార్యకర్తలు, రాజకీయ ప్రత్యర్థులు, ప్రపంచ నాయకులపై కూడా నిఘా ఉంచిందని కొన్ని సంవత్సరాల క్రితం ఆరోపణలు వచ్చాయి. 2022లో ఇజ్రాయెల్ పోలీసులు స్పైవేర్ పరికరాలను ఉపయోగించి సాధారణ పౌరులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారు లపై కూడా నిఘా ఉంచారని విమర్శలు వచ్చాయి.

# ఖమేనీని తప్పిస్తే ఏం జరుగుతుందో...



పశ్చిమాసియాలో అమెరికా యుద్ధనౌకల మోహరింపు నేపథ్యంలో ఇరాన్‌పై ఏ క్షణాన దాడి చేస్తుందోనన్న భయాందోళ నలు నెలకొన్నాయి. ఈ క్రమంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమే నీని తొలగిస్తే.. అధికారం ఎవరి చేతుల్లోకి వెళ్తుందో ఎవరికీ తెలియద న్నారు. సెనెట్ ఫారిన్ రిలేషన్స్ కమిటీ ముందు ఇచ్చిన వాంగ్మూలంలో రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో పాలన మార్పు తర్వాత ఏం జరుగు తుందనే ప్రశ్నలకు రూబియో బదులిస్తూ.. 'అది ఒక బహిరంగ ప్రశ్న. ఎవరు అధికారం చేపడతారో ఎవరికీ తెలియదు. ఇరాన్లో పాలన ఖమేనీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌తో పాటు ఎన్నికైన వ్యక్తుల మధ్య విభజించి ఉంది. వారంతా చివరికి ఖమేనీ ఆదేశాల మేరకే నడుచుకుంటారు. సుప్రీం లీడర్, పాలన పడిపోతే.. అక్కడ తర్వాత ఏం జరుగుతుందనే ప్రశ్నకు బదులివ్వ డం కష్టం. ఇది వెనెజువెలా కంటే చాలా సంక్లిష్టంగా ఉంటుంది. ప్రస్తుతం అక్కడ ఉన్న ప్రభుత్వం ఎన్నోఏళ్ల నుంచి పాతుకుపోయి ఉంది. అలాంటి పరిస్థితులు ఎదురైతే దానిపై చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది' అని అన్నారు. పశ్చిమాసియా అంతటా అమెరికా సైన్యాన్ని బలోపేతం చేయాలనే ట్రంప్ నిర్ణయంపై రూబియో స్పందించారు. ఈ ప్రాంతంలో మోహరించిన అమెరికన్ సైనికు లను కాపాడటమే ఈ చర్య లక్ష్యమన్నారు. సైనిక చర్య అవసరం ఉండకూదని తాను ఆశిస్తున్నానన్నారు. అమెరికన్ బలగాలు, భాగస్వాములపై దాడి చేసేందుకు ఇరాన్ సామర్థ్యాన్ని కూడగట్టు కుంటుందన్నారు.

## భారత్, చైనా వాహనాలపై 50 శాతం దాకా సుంకాలు!



న్యూఢిల్లీ: రానున్న కాలంలో దక్షిణాఫ్రికాకు వాహనాలను ఎగుమతి చేసే భారత ఆటోమొబైల్ కంపెనీలపై ప్రభావం పడే సంకేతాలు కనిపిస్తున్నాయి. భారత్, చైనా నుంచి దిగుమతి చేసు కునే వాహనాలపై 50 శాతం వరకు సుంకాలను విధించే అంశాన్ని ఆ దేశం పరిశీలిస్తున్నట్టుగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ అంశాన్ని దక్షిణాఫ్రికా వాణిజ్య, పరిశ్రమ, పోటీ శాఖ సమీక్షిస్తున్నట్టు సమాచారం. దక్షిణాఫ్రికాకు భారత్, చైనా దేశాలు భారీగానే వాహనాలను ఎగుమతి చేస్తున్నాయి. 2024లో ఈ రెండు దేశాలు దక్షిణాఫ్రికాకు అతిపెద్ద వాహన సరఫరాదా రులుగా నిలిచాయి. దేశ మొత్తం దిగుమతుల్లో భారత్ వాటా 53 శాతం, చైనా వాటా 22 శాతం ఉంది. గత నాలుగేళ్లలో చైనా నుంచి దిగుమతులు 368, భారత్ నుంచి దిగుమతులు 135 పెరిగాయి.

## కొలంబియాలో కూలిన విమానం

### 15 మంది దుర్మరణం



నార్త్ ఈస్ట్ కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం సంభవించింది. టేకాఫ్ అయిన కొద్ది నిముషాల్లోనే నోర్టే డి శాంటాండర్ ప్రావిన్సులో బుధవారం సాటేనా ఎయిర్‌లైన్ బీచ్‌క్రాఫ్ట్ 1900డీ వాణిజ్య విమానం కూలిపోయింది. ఈ ఘటనలో విమానంలో ఉన్న 15 మంది ప్రాణాలు కోల్పోయారు. కొలంబియా – వెనెజువెలా సరిహద్దు సమీపంలో ఈ ఘటన జరిగినట్టు అక్కడి ప్రభుత్వ విమానయాన సంస్థ సాటేనా ధ్రువీకరించింది. ఈ ఘటనలో కొలంబియా ఛాంబర్ ఆఫ్ డిప్యూటీస్ సభ్యుడు డియోజెనెస్ క్వింటెరో, ఎన్నికల అభ్యర్థి కార్లోస్ సాల్సెడోలు మరణించినట్టు అక్కడి అధికారులు తెలిపారు. క్వింటెరో.. కొంత కాలంగా కాటాటుంబో ప్రాంతంలోని యుద్ధ బాధితుల తరఫున పోరాటం చేస్తున్నారని సమాచారం. కుకుట విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన 9 నిమిషాల్లోనే సిగ్నల్స్ తొలగిపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడిం చారు. రెస్క్యూ టీమ్ ఘటనా స్థలానికి చేరుకునేలోపే ఫ్లైట్ కాలిపోయిందని పేర్కొన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ప్రతికూల వాతావరణం లేదా సాంకేతిక లోపం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని అధికారులు భావిస్తున్నారు. కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ఈ ఘటనపై సంతాపం వ్యక్తం చేశారు. విమాన ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు.



## చర్చలకు రాకుంటే దాడులే..

*వాషింగ్టన్: అణు ఒప్పందంపై చర్చలకు రాని పక్షంలో ఇరాన్‌పై భీకర స్థాయిలో విరుచుకుపడ తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం హెచ్చరించారు. "అణు ఒప్పందం కోసం ఇరాన్ త్వరగా చర్చలకు వస్తుందని భావిస్తున్నాను. అణ్వా యుధాలను నిషేధించే ఒప్పందం అందరికీ మేలు చేస్తుంది. భారీగా యుద్ధ నౌకలు ఇరాన్ వైపు గొప్ప శక్తితో, ఉత్సాహంతో, వేగంతో, ఓ లక్ష్యంతో వెళుతున్నాయి. సమయం లేదు. ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరాన్‌కు మరోసారి చెబుతున్నా" అని 'ట్రూత్ సోషల్లో ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ చర్చలకు రాకపోతే గతంలో కంటే భీకరస్థాయిలో దాడులు చేస్తాం.. నాశనం తప్పదని హెచ్చరించారు. మరోవైపు అమెరికా దాడికి సిద్ధమవుతున్న సూచనలు కనిపిస్తుండటంతో పశ్చిమాసియా దేశాల మద్దతు కూడగట్టే పనిలో ఇరాన్ నిమగ్నమైంది. ఇరాన్పై దాడికి అమెరికా తమ ఆకాశ మార్గాన్ని వినియోగించడానికి అనుమతించబోమని సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లు భరోసా ఇచ్చా యని తెలిసింది. ట్రంప్ హెచ్చరికపై ఇరాన్ ఘాటుగా స్పందించింది. తమను యుద్ధం దిశగా నెడితే.. గతంలో ఎన్నడూ చేయని స్థాయిలో దాడి చేస్తామంది. తాము చర్చలకు సిద్ధంగా ఉన్నామని పేర్కొంది.*

## ఢాకాలో డ్రోన్ల తయారీ కేంద్రం!



బంగ్లాదేశ్ రక్షణ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా డ్రోన్ల (యూఏవీ) తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చైనాతో రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. మంగళవారం ఢాకాలో జరిగిన సమావేశంలో బంగ్లాదేశ్ వైమానిక దళం (బీఏఎఫ్), చైనాకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థ 'చైనా ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ గ్రూప్ కార్పొరేషన్ (సీఈటీసీ) ప్రతినిధులు ఈ ఒప్పందంపై సంతకాలు చేసినట్లు రక్షణ శాఖ తెలిపింది. ఈ ఒప్పందం ప్రకారం, బీఏఎఫ్, సీఈటీసీ సంయుక్తంగా అత్యాధునిక డ్రోన్ల తయారీ, అసెంబ్లింగ్ కేంద్రాన్ని బంగ్లాదేశ్‌లో నెలకొల్పుతా యి. కేవలం యంత్రాలను సరఫరా చేయడమే కాకుండా, చైనా ఈ ప్రాజెక్టు ద్వారా కీలకమైన సాంకేతికతను బంగ్లాకు బదిలీ చేస్తుంది. దీనివల్ల దీర్ఘకాలంలో బంగ్లాదేశ్ ఎవరిపైనా ఆధారప డకుండా స్వయంగా డ్రోన్లను నిర్మించుకునే సామర్థ్యాన్ని, సాంకే తిక నైపుణ్యాన్ని సాధిస్తుంది.

# బీరాల పాక్.. లంకకు పయనం!

పాకిస్థాన్ మేకపోతు గాంభీర్యమే అని మరోసారి తేలిపోయింది. బంగ్లాదేశ్‌కు మద్దతుగా తాము సైతం టీ20 వరల్డ్ కప్-2026ను బహిష్కరిస్తామంటూ బీరాలకు పోయిన పాక్ జట్టు దారిలోకి వచ్చింది. తమ మ్యాచ్‌లు ఆడేందుకు శ్రీలంకకు పయనం కాబోతోంది. కొలంబో వెళ్లేందుకు ఆ జట్టు సభ్యులకు టికెట్లు బుక్ అయినట్లు 'ఏషియా స్పోర్ట్స్'లో కథనం వచ్చింది. శుక్రవారం నాటికి ఈ విషయంలో స్పష్టత వచ్చే అవకాశముంది. అప్పటికి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చీఫ్ నక్వీ.. వరల్డ్ కప్‌లో పాక్ జట్టు పాల్గొనే అంశంపై అధికారికంగా క్లారిటీ ఇచ్చే చాన్స్ ఉంది.

పీసీబీ చీఫ్ మోహ్సిన్ నక్వీ ఈ విషయమై ఇప్పటికే ఇస్లామాబాద్‌లో పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ సమావేశమైనట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. బంగ్లాదేశ్‌కు మద్దతు తెలిపే విషయంలో పాక్ ప్రధాని సానుకూలంగా ఉన్నప్పటికీ, ఆర్థికంగా నష్టం వాటిల్లే ప్రమాదమున్న కారణంగా వరల్డ్‌కప్‌లో పాక్ జట్టు పాల్గొనాలని ఆయన ఆదేశించినట్లు తెలుస్తోంది.

భద్రత కారణాలను సాకుగా చూపుతూ ఈ టోర్నీలో తమ మ్యాచ్‌లను భారత్‌లో ఆడబోమని, శ్రీలంకకు తరలించాలని ఐసీసీని బంగ్లాదేశ్ కోరింది. అయితే చాలా తక్కువ సమయం ఉన్నందున, భారత్‌లో బంగ్లాదేశ్ జట్టుకు ముప్పు వాటిల్లే పరిస్థితులు కనిపించనందున ఐసీసీ దీనికి ఒప్పుకోలేదు. దీంతో బంగ్లా వరల్డ్‌కప్ నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. ర్యాంకింగ్స్ ఆధారంగా బంగ్లా స్థానంలో స్కాట్లాండ్‌ను ఐసీసీ ఎంపిక చేసింది.



అయితే.. తమకు సంబంధం లేని విషయంలో పాక్ తలదూర్చుతూ, బంగ్లాకు మద్దతుగా తామూ వరల్డ్ కప్ నుంచి వైదొలుగుతామంటూ బెదిరింపులకు దిగింది. కానీ అది పీసీబీకి భారీ నష్టాన్నే కలిగించే అవకాశముంది. దీంతో పాక్ తన మనసు మార్చుకుని.. వరల్డ్‌కప్‌లో ఆడబోతున్నట్లు తెలుస్తోంది.

**సొంత ప్రజలనే వెర్రివాళ్లను చేసి..**

టీ 20 వరల్డ్‌కప్‌లో పాల్గొనే విషయంలో అనవసర బీరాలు పలుకుతూ పీసీబీ చీఫ్ మొహిసిన్ నక్వీ సొంత దేశ ప్రజలనే వెర్రివాళ్లను చేశాడు. పైకి డ్రామాలు ఆడుతూ, లోలోపల ప్రపంచకప్ బరిలోకి దిగేందుకు అన్నీ సిద్ధం చేశాడు. పాక్ జట్టు ప్రస్తుతం తమ దేశంలో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా జట్టుతో కలిసి (మూడు మ్యాచ్ల టీ20 సిరీస్ ముగిసిన తర్వాత) ప్రపంచకప్ కోసం కొలొంబోకు ప్రయాణించనుంది. ఈ విషయం తెలిసి పాక్ ప్రజలు నక్వీపై మండిపడుతున్నారు. ప్రపంచకప్‌లో పాల్గొనే అంశం ఎందుకు గోప్యంగా ఉంచారని నిలదీస్తున్నారు. పాక్ క్రికెట్‌కు నక్వీ వల్లే సగం దరిద్రం పట్టిందంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు

## నేనెదుర్కున్న బ్యాటర్లలో టాప్ 5 వీళ్లే: మెక్‌గ్రాత్



ఆస్ట్రేలియా దిగ్గజ బౌలర్లలో ఒకరైన గ్లెన్ మెగ్రాత్ 1993 నుంచి 2007 మధ్య అంతర్జాతీయ క్రికెట్‌లో 124 టెస్టులు, 250 వన్డేలు, రెండు టీ20 మ్యాచ్‌ల్లో భాగమయ్యాడు. తన కెరీర్లో మొత్తంగా టెస్టుల్లో ఏకంగా 563 వికెట్లు కూల్చిన రైటార్మ్ ఫాస్ట్ మీడియం పేసర్.. మెగ్రాత్... వన్డేల్లో 381, టీ20లలో ఐదు వికెట్లు పడగొట్టాడు. టీమిండియా, వెస్టిండీస్, సౌతాఫ్రికా, ఇంగ్లండ్ జట్ల వంటి మేటి జట్లకు చెందిన బ్యాటర్లకు సమర్థవంతంగా బౌలింగ్ చేసిన ఘనత అతడికి ఉంది.

తాజాగా యూట్యూబ్ చానెల్‌తో మాట్లాడిన గ్లెన్ మెగ్రాత్ తన కెరీర్లో ఎదుర్కొన్న అత్యంత కఠినమైన ఐదుగురు బ్యాటర్ల పేర్లను వెల్లడించాడు. తాను ఎదుర్కొన్న అత్యంత కఠినమైన బ్యాటర్గా వెస్టిండీస్ లెజెండ్ బ్రియన్ లారా పేరు చెప్పాడు. టీమిండియా దిగ్గజం, వంద సెంచరీల వీరుడు సచిన్ టెండూల్కర్‌కు రెండో స్థానం ఇచ్చాడు.

మూడో స్థానంలో భారత టెస్టు స్పెషలిస్టు వీవీఎస్ లక్ష్మణ్, నాలుగో స్థానంలో సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్, ఐదో స్థానంలో ఇంగ్లండ్ లెఫ్టాండర్ బ్యాటర్, దివంగత గ్రాహమ్ థోర్ఫ్ పేర్లు చెప్పాడు.

కాగా మెగ్రాత్ టాప్-5లో ఉన్న వారంతా అంతర్జాతీయ క్రికెట్లో పరుగుల వరద పారించిన వారే, గ్రాహమ్ థోర్ఫ్ 9000. పరుగులు చేయగా.. డివిలియర్స్ ఖాతాలో ఇరవై వేల రన్స్ ఉన్నాయి. ఇక లక్ష్మణ్ టెస్టుల్లో 8781 పరుగులు సాధించగా... సచిన్ 34,357 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అదే విధంగా లారా 430 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో కలిపి 22000 పరుగులు సాధించాడు. టెస్టుల్లో అత్యధిక పరుగుల (400) రికార్డు లారా పేరుమీదనే ఉంది.

## నాకు గౌరవం లభించలేదు.. అందుకే రిటైరయ్యా!



టీమిండియా మేటి క్రికెటర్లలో యువరాజ్ సింగ్ ఒకడు. ముఖ్యంగా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అతడు అందించిన సేవలు మరువలేనివి. టీ20 ప్రపంచకప్- 2007, 2011లో వన్డే వరల్డ్‌కప్ టైటిల్లను భారత్ గెలవడంలో ఈ ఆల్‌రౌండర్‌ది కీలక పాత్ర. ఎంతో క్రికెట్ ఉండగానే అందరినీ ఆశ్చర్యపరుస్తూ .. 2019లో అంతర్జాతీయ క్రికెట్‌కు యువీ రిటైర్‌మెంట్ ప్రకటించాడు. ఆ ఏడాది వన్డే ప్రపంచ కప్ కోసం ప్రకటించిన భారత జట్టులో చోటు దక్కకపోవడంతో యువరాజ్ అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్ నుంచి తప్పుకొన్నాడు. అయితే అప్పట్లో తాను రిటైర్‌మెంట్ ఎందుకు ప్రకటించాల్సి వచ్చిందో తాజాగా వెల్లడించాడు.

ఇటీవల భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో యువరాజ్ సింగ్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా యువీ మాట్లాడుతూ.. కెరీర్ భారంగా మారింది. అలానే నా ఆటను నేను ఆస్వాదించలేకపోయాను. మరోవైపు నాకు మద్దతు, గౌరవం లభించలేదని అనిపించింది. అలాంటప్పుడు నేను ఇంకా ఎందుకు క్రికెట్ ఆడాలని భావించాను. ఆట నాకెంతో ఇచ్చింది. నేను అత్యుత్తమ ప్రదర్శనలు చేశాను. ఇంకా నేను ఏం నిరూపించుకోవాలి. మానసికంగా, శారీరకంగా ఇంతకుమించి చేయలేననిపించింది. అలానే నాలో ఏదో తెలియని బాధ. ఈ కారణాలన్నింటితో ఆటను ఇక ఆపేయాలనే నిర్ణయానికి వచ్చాను. అందుకే క్రికెట్ నుంచి రిటైరయ్యానని చెబుతూ తాను పడిన మానసిక వేదనను యువరాజ్ బయటపెట్టాడు. ఇక యువీ కెరీర్ విషయానికి వస్తే.. 2007 ప్రపంచకప్ టోర్నీలో ఇంగ్లాండ్ మ్యాచ్‌లో 12 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించి అరుదైన రికార్డు నెలకొల్పాడు. ఇంగ్లాండ్ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్‌లో ఒకే ఓవర్‌లో ఆరు సిక్సులు బాది మరో రికార్డు సృష్టించాడు. వన్డే వరల్డ్‌కప్-2011లో 362 పరుగులు చేయడంతో పాటు 15 వికెట్లు కూల్చి సత్తా చాటాడు. తద్వారా 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు అందుకున్నాడు. టీమిండియా తరపున 2014, 2016 టీ20 ప్రపంచకప్ టోర్నీల్లో పాల్గొన్న యువీ.. 2017 చాంపియన్స్ ట్రోఫీలోనూ భాగమయ్యాడు. యువరాజ్ సింగ్ తన కెరీర్‌లో 40 టెస్టు మ్యాచుల్లో 1,900 రన్స్ చేశాడు. అందులో 3 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలున్నాయి. 304 వన్డేల్లో 8,701 పరుగులు సాధించాడు. అందులో 14 సెంచరీలు, 52 హాఫ్ సెంచరీలున్నాయి. 58 టీ20ల్లో 1,177 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్లో 8 హాఫ్ సెంచరీలు చేశాడు. ఐపీఎల్లో 132 మ్యాచుల్లో 2,750 పరుగులు సాధించాడు. 13 అర్ధశతకాలు బాదాడు.

## సంజూలో అసలు ఫుట్‌వర్కే లేదు: గవాస్కర్



సంజుశాంసన్ ఆటతీరుపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. న్యూజిలాండ్‌తో జరుగుతునంన టీ20 సిరీస్ లో అతడు వరుసగా నాలుగు మ్యాచుల్లోనూ విఫలమయ్యాడు. బుధవారం విశాఖపట్నం వేదికగా జరిగిన నాలుగో టీ20లోనూ అతడు బ్యాట్‌తో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. కేవలం 24 పరుగులు మాత్రమే చేసి శాంట్నర్ బౌలింగ్లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అయితే అతడు ఔటైన తీరు విమర్శలకు దారితీస్తోంది. ఆ సమయంలో అతడి పాదాల్లో ఏ మాత్రం కదలిక లేదు. బ్యాక్‌ఫుట్‌లో.. జీరో ఫుట్వర్క్‌తో ఆ షాట్ను పేలవంగా ఆడాడు. సూటిగా వచ్చిన బంతి.. వికెట్లను నేరుగా తాకింది. దీంతో సంజు శాంసన్ పెవిలియన్ బాట పట్టాల్సి వచ్చింది.

సంజూ ఔటైన విధానంపై సునీల్ గవాస్కర్ స్పందించాడు. నేను మొదట గమనించింది ఏంటంటే.. సంజుశాంసన్ ఆడిన షాట్‌లో అసలు ఫుట్‌వర్కే లేదు. బంతి అనూహ్యంగా టర్న్ కూడా కాలేదు. అతడు వికెట్ల ముందు నిల్చొని ఆఫ్‌సైట్ షాట్ ఆడాలని చూశాడు. అతడి పాదాల్లో అప్పుడు అసలు కదలికే లేదు. ఉన్నచోట నిలబడే షాట్ కొట్టాలనుకున్నాడు. లెగ్ స్టంప్ అవతల.. మూడు స్టంపులూ.. బౌలర్‌కు కనిపించేలా నిలబడ్డాడు. అలాంటి సమయాల్లో బ్యాట్ బంతిని మిస్ అయితే.. బాల్ నేరుగా వెళ్లి వికెట్లనే గిరాటేస్తుంది. సంజు శాంసన్ విషయంలో ఇలా రెండోసారి జరిగిందని గవాస్కర్ విశ్లేషించాడు.

మరికొన్ని రోజుల్లోనే టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానున్న నేపథ్యంలో సంజు బ్యాటింగ్ వైఫల్యాలు టీమ్ ఇండియాను ఇబ్బంది పెడుతున్నాయి. ఒకవేళ తిలక్ వర్మ తిరిగి జట్టులోకి వస్తే.. సంజుశాంసన్ స్థానానికి ప్రమాదం వాటిల్లే అవకాశముంది. మరోపక్క దేశవాళీ క్రికెట్‌లో వీరవిహారం చేసి జాతీయజట్టులోకి వచ్చిన ఇషాన్ కిషన్ .. సంజుశాంసన్‌కు గట్టి పోటీ ఇస్తున్నాడు. సంజూ ఈ సిరీస్‌లో ఇప్పటివరకు వరుసగా 10, 6, 0, 24 పరుగులు మాత్రమే చేశాడు. నాలుగు మ్యాచుల్లో కలిపి కనీసం 50 రన్స్ కూడా పూర్తి చేసుకోలేకపోయాడు.



## మైండ్‌సెట్ మార్చుకోవడంతోనే..!

మైండ్‌సెట్ మార్చుకుని ఆటతీరు మెరుగుపర్చుకున్నానని టీమిండియా ఆల్ రౌండర్ శివం దూబె అన్నాడు. బుధవారం విశాఖపట్నం వేదికగా న్యూజిలాండ్ తో జరిగిన నాలుగో టీ20లో బ్యాట్‌తో దూబె అలరించాడు. ఓ మోస్తరు స్కోర్ చేసిన రింకు సింగ్ (39) మినహా మిగతా భారత బ్యాటర్లంతా విఫలమైన వేళ.. శివమ్ దూబె (65, 23 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్సులు) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. భారత్ ఈ మ్యాచ్లో 216 లక్ష్యఛేదనలో 165 స్కోరైనా చేయగలిగిందంటే.. అది శివమ్ దూబె వల్లే. మ్యాచ్ అనంతరం తన ఆటతీరు పై అతడు మాట్లాడాడు. కఠిన పరిస్థితుల్లో ఆడటం వల్ల బౌలర్ల వ్యూహాలను పసిగట్టగలిగానని అన్నాడు. ప్రస్తుతం నేను చాలా హార్డ్ వర్క్ చేస్తున్నా. నా మైండ్‌సెట్‌తోనే నా ఆట మెరుగవుతోంది. కఠిన పరిస్థితుల్లో ఆడటం అలవాటవుతోంది. దీంతో బౌలర్ల వ్యూహాలను ముందుగానే పసిగట్టగలుగుతున్నాను. వారు నాకు ఎలాంటి బంతులు సంధించబోతున్నారో ఊహించగలుగుతున్నానని శివమ్ దూబె అన్నాడు. అలాగే ఇష్ సోధీ బౌలింగ్ గురించి కూడా అతడు మాట్లాడాడు. స్పిన్నర్ల బౌలింగ్లో పెద్ద షాట్లు కొట్టడం కష్టం. ఇష్ సోధీ చక్కగా బౌలింగ్ వేశాడు. అతడి నుంచి చెడ్డ బంతుల కోసమే ఎదురుచూసి పై చేయి సాధించానని శివమ్ దూబె పేర్కొన్నాడు. కివీస్ స్పిన్నర్ ఇష్ సోధీ వేసిన ఇన్నింగ్స్ 12వ ఓవర్లో శివమ్ దూబె ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. మూడు సిక్సులు, రెండు ఫోర్లు బాదాడు. అలా ఆ ఒక్క ఓవర్లోనే 29 పరుగులు వచ్చాయి. శివమ్ దూబె గొప్పగా పోరాడినప్పటికీ ఈ మ్యాచ్ లో 50 పరుగుల తేడాతో భారత్ ఓటమి పాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి. 215 పరుగులు చేసింది. ఛేదనలో తడబడిన టీమ్ ఇండియా 18.4 ఓవర్లలో 165 రన్స్‌కు ఆలౌటైన విషయం తెలిసిందే.

# గ్యాంగ్‌స్టర్ పాత్రల్లో.. సంక్రాంతి బరిలో?



ఒకే తరహా కథలతో వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో మెగాస్టార్ చిరంజీవి, నటసింహం బాలకృష్ణ పోటీపడనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద అత్యధిక సంవత్సరాలు ఢీ అంటే ఢీ అంటూ సాగిన స్టార్ హీరోలు చిరంజీవి, బాలకృష్ణ అనే చెప్పాలి. వీరిద్దరి సినిమాలు పోటీ పడితే చూడాలని సినీ ఫ్యాన్స్ కూడా ఆశిస్తూ ఉంటారు. ఒకసారి చిరుది పైచేయిగా సాగితే, మరోమారు బాలయ్యది పైచేయిగా ఉన్న సందర్భాలున్నాయి. అందువల్లే పోటీ అంటే వీరిద్దరి మధ్యే అన్నది తెలుగు సినీ ఫ్యాన్స్ అభిప్రాయం. అందుకు తగ్గట్టుగానే ఇప్పుడు ఇద్దరూ ఒకే తరహా కథల్లో నటిస్తున్నారని టాక్. పైగా ఆ రెండు చిత్రాలు వచ్చే 2027 సంక్రాంతికి రిలీజ్ అవుతాయని కూడా వినిపిస్తోంది.

చిరంజీవి హీరోగా బాబీ కొల్లి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం గ్యాంగ్ స్టర్ నేపథ్యంలో తెరకెక్కబోతోందట. ఈ సినిమాను రాబోయే సంక్రాంతి కానుకగా రిలీజ్ చేయాలని భావిస్తున్నారు. ఇక మరోవైపు బాలకృష్ణ కథానాయకునిగా గోపీచంద్ మలినేని తెరకెక్కించబోయే మూవీ కూడా గ్యాంగ్ స్టర్ కథతోనే సాగనుందట. అందువల్ల సినీ ఫ్యాన్స్‌లో అమితాసక్తి నెలకొంది. పైగా 2023లో కూడా ఓ వైపు బాలకృష్ణ- గోపీచంద్ మలినేని తమ 'వీరసింహారెడ్డి'తో బరిలోకి దూకారు. ఆ సినిమా వచ్చిన మరుసటి రోజునే చిరంజీవి- బాబీ కాంబోలో 'వాల్తేరు వీరయ్య' వెలుగు చూసింది. రెండు సినిమాలను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించగా, ఈ చిత్రాలు విజయం సాధించటం విశేషం. అందువల్ల చిరు-బాలయ్య బాక్సాఫీస్ వార్ మళ్ళీ సంక్రాంతిలోనే సాగితే రంజుగా ఉంటుందని సినీజనం భావిస్తున్నారు.

గతంలోనూ చిరంజీవి, బాలకృష్ణ కొన్ని చిత్రాల్లో గ్యాంగ్ స్టర్స్ గా నటించి అలరించారు. అయితే నవతరం ప్రేక్షకులను ఈ సీనియర్ స్టార్స్ గ్యాంగ్ స్టర్స్ గా ఏ విధంగా మెప్పిస్తారోనన్న ఆసక్తి కలుగుతోంది.

# దసరాకు ప్రభాస్ 'ఫౌజీ'




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఈ ఏడాది సంక్రాంతి కానుకగా 'ది రాజాసాబ్'తో జనం ముందుకొచ్చాడు. ఆ సినిమాకు డివైడ్ టాక్ వచ్చినా... కలెక్షన్స్ మాత్రం అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాయి. 'ది రాజాసాబ్' సినిమా రూ. 200 కోట్లకు పైగా గ్రాస్ ను వసూలు చేసింది. టాక్ తో సంబంధం లేకుండా ఈ స్థాయి కలెక్షన్స్ రావడానికి పండగ సీజన్ కూడా ఓ కారణమని ట్రేడ్ పండిట్స్ చెబుతున్నారు. అదే సమయంలో ప్రభాస్ కు ఉన్న ఫాలోయింగ్ ను ఈ లెక్కలు చెప్పకనే చెబుతున్నాయని అంటున్నారు.

ఇదిలా ఉంటే... ఈ ఏడాది ప్రభాస్ నటించిన మరో సినిమా కూడా జనం ముందుకు రాబోతోంది. మొదటి సినిమా సంక్రాంతి సీజన్ లో వస్తే... ఈ ఏడాది రెండో సినిమా దసరాకు బరిలో దిగుతోంది. అది ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న 'ఫౌజీ' చిత్రం. ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్‌తో కలిసి టి సిరీస్ సంస్థ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా పూర్తి అయ్యే వరకూ కంటిన్యూగా షూటింగ్ జరుపుతామని, దసరా కానుకగా అక్టోబర్ రెండోవారంలో మూవీని రిలీజ్ చేస్తామని మేకర్స్ తెలిపారు.

హను రాఘవపూడి, ప్రభాస్‌ని ఇంతకు ముందు ఎప్పుడూ చూడని పవర్ ఫుల్ అవతార్ లో చూపించబోతున్నారు. ప్రభాస్ సరసన హీరోయిన్‌గా ఇమాన్వీ నటిస్తోంది. అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద, భాను చందర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సినిమాటోగ్రఫీని సుదీప్ చటర్జీ నిర్వహిస్తుండగా, సంగీతాన్ని విశాల్ చంద్రశేఖర్ అందిస్తున్నారు. పాటలను కృష్ణకాంత్ రాస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ భాషల్లో విడుదల కానుంది.

# 'యుఫోరియా'తో హిట్ కొడతా!



ప్రేమ కథలనైనా, దేశభక్తి చిత్రాలైనా, చారిత్రక సినిమాలనైనా తనదైన శైలిలో తెరకెక్కించగల దర్శకుడు గుణశేఖర్. ఇప్పుడాయన 'యుఫోరియా'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన కెరీర్ గురించి మాట్లాడారు. కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదని 'యుఫోరియా'తో హిట్ కొడతానన్న నమ్మకం ఉందన్నారు.

కొన్ని సంవత్సరాలు సినిమాలకు దూరంగా విలువైన సమయాన్ని వృథా చేశానని గుణశేఖర్ చెప్పారు. కానీ, ఇప్పుడు పూర్తిగా సినిమాలపై దృష్టిసారించినట్లు తెలిపారు. ఇకపై ఎలాంటి విరామం లేకుండా నిరంతరం సినిమాలు చేస్తానని, బలమైన కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకురావడమే తన లక్ష్యమని వెల్లడించారు. గతంతో పోలిస్తే తన అనుభవం, ఆలోచనా విధానం ఇప్పుడు మరింత ఉన్నతస్థాయికి చేరాయన్నారు. రాబోయే ప్రాజెక్టులు మరింత ప్రత్యేకంగా ఉంటాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.

1992లో ఇండస్ట్రీకి వచ్చిన గుణశేఖర్ వరుస సినిమాలతో అలరించారు. 2015లో 'రుద్రమదేవి' తర్వాత 8 సంవత్సరాలు విరామం తీసుకున్నారు. తర్వాత 2023లో సమంతతో 'శాకుంతలం' తీశారు. అది కూడా అనుకున్న స్థాయిలో విజయం సాధించలేదు. ఇప్పుడు మూడేళ్ల తర్వాత 'యుఫోరియా' అనే కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను పలకరించనున్నారు. నేటి యువతకు, కుటుంబ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే వైవిధ్యమైన కథతో రూపొందిన చిత్రమిదని ఆయన తెలిపారు. భూమిక, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి ప్రధాన పాత్రలు పోషించారు.

# నేటినుంచి నెట్‌ఫ్లిక్స్‌లో 'ధురంధర్'

బాక్సాఫీసు వద్ద ఘన విజయం సాధించిన 'ధురంధర్' ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యేందుకు సిద్ధమైంది. శుక్రవారం నుంచి 'నెట్‌ఫ్లిక్స్'లో అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెట్‌ఫ్లిక్స్ ఒక పోస్టర్‌ను పంచుకుంది. థియేట్రికల్ వెర్షన్ రన్‌టైమ్ 3 గంటలా 34 నిమిషాలు కాగా, ఓటీటీలో దాన్ని 3.25 గంటలకు కుదించారు. ఓటీటీలో అన్‌కట్ వెర్షన్ రిలీజ్ చేస్తారని సామాజిక మాధ్యమాల వేదికగా ప్రచారం జరిగినా రన్ టైమ్ తగ్గడం గమనార్హం.




ఎలాంటి అంచనా లేకుండా 2025 డిసెంబరు 5న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా.. తొలి షో నుంచే మౌత్ టాక్‌తో దూసుకెళ్లింది. సీక్రెట్ ఏజెంట్‌గా హీరో రణ్‌వీర్ సింగ్ లుక్స్, యాక్టింగ్, విలన్‌గా అక్షయ్ ఖన్నా పెర్ఫామెన్స్, పోరాటాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అందుకు తగ్గట్టే ఈ చిత్రం వసూళ్ల రికార్డులు సృష్టించింది. దాదాపు రూ.1400 కోట్లతో గత ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా 'ధురంధర్' రికార్డు నెలకొల్పింది. ఎక్కువ కలెక్షన్లు రాబట్టిన భారతీయ చిత్రాల జాబితాలో నాలుగో స్థానంలో ఉండగా, కేవలం ఒక్క భాషలోనే (హిందీ) విడుదలై, అత్యధిక వసూళ్లు సాధించిన రెండో మూవీగా రికార్డు సాధించింది. హిందీలో విడుదలైన కొన్ని రోజులకే తెలుగులోనూ రిలీజ్ చేసేందుకు ప్రయత్నాలు జరిగినా.. సాధ్యం కాలేదు. అయితే ఓటీటీలో తెలుగు ఆడియో అందుబాటులో ఉంటుందనే తెలుస్తోంది.

1999లో జరిగిన ఐసీ-814 విమాన హైజాక్, 2001 భారత పార్లమెంట్‌పై జరిగిన ఉగ్రదాడి ఘటనల తర్వాత భారత ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ అజయ్ సన్యాల్ (మాధవన్) ఓ కీలక నిర్ణయం తీసుకుంటాడు. పాకిస్థాన్‌ను చావు దెబ్బ కొట్టేందుకు ఆ దేశంలోని ఉగ్రవాద సంస్థల్ని సమూలంగా అంతం చేసేందుకు ఆపరేషన్ ధురంధర్ పేరుతో ఓ రహస్య మిషన్‌కు శ్రీకారం చుడతాడు. ఈ మిషన్ లో భాగంగా పంజాబ్‌లో జైలు జీవితం గడుపుతున్న ఓ కుర్రాడిని భారత ఏజెంట్గా హమ్జా (రణ్‌వీర్ సింగ్) అనే మారుపేరుతో పాక్ లోకి పంపుతాడు. మరి ఆ తర్వాత ఏమైంది? రహస్య ఏజెంట్‌గా శత్రు దేశంలో అతడి ప్రయాణం ఎలా సాగింది? ఈ కథలో సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ పాత్రలకున్న ప్రాధాన్యత ఏంటి? అన్నది పూర్తి చిత్ర కథ.

# సాయం చేయటంలోనే ఆనందం..

ఇతరులకు సాయం చేయడంలోనే ఆనందం ఉందని తమిళ అగ్ర నటుడు విజయ్ సేతుపతి అన్నారు. చేసే పనిలోనే తనకు సంతోషం ఉంటుందన్నారు. ఏం చేసినా వంద శాతం కష్టపడతానని చెప్పారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'గాంధీ టాక్స్' సినిమా జనవరి 30న విడుదల కానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీకి రాకముందు ఎన్నో ఉద్యోగాలు చేశాను. అకౌంటెంట్‌గా చేసినప్పుడు ఆ పనిలోనే నాకు ఆనందం ఉండేది. సంపాదించిన డబ్బుతో మన వాళ్లను చూసుకున్నప్పుడు కూడా అంతే సంతోషం. వస్తుంది. సమాజసేవ కూడా చేశాను. ఎంతోమందికి ఉద్యోగం వచ్చేలా చేశాను. గత ఆరేళ్లుగా ఉపాధి లేనివారికి ఉద్యోగ అవకాశాలు ఇప్పించడం కోసం నెలకు రూ. లక్షన్నర ఖర్చు చేస్తున్నా. ఉచితంగా దుస్తులు పంపిణీ చేస్తున్నాను. నేను డబ్బు సంపాదిస్తేనే ఇవన్నీ చేయగలను. ఇవి చేస్తేనే నేను సంతోషంగా ఉండగలను. సొంత ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించాను. కానీ, అందులో డబ్బులు పోగొట్టుకున్నాను. దానిపై నిర్మించిన సినిమాలు అనుకున్న ఫలితాన్ని ఇవ్వలేదు. అలాగే, నేను నటించిన కొన్ని సినిమాలు విడుదల చేయడానికి నిర్మాతలు ఇబ్బందిపడుతుంటే నా రెమ్యునరేషన్ వదులుకున్నా. ఏం చేసినా నా చుట్టూ ఉండేవాళ్ల కోసమే చేస్తాను. అలా చేయడంలోనే నాకు నిజమైన తృప్తి ఉంటుందని విజయ్ సేతుపతి తెలిపారు. 'గాంధీ టాక్స్' గురించి మాట్లాడుతూ.. ఈ సినిమాను ప్రారంభించినప్పుడు ఫలితం విషయంలో చిత్రబృందం చాలా ఆందోళనకు గురైందని.. కానీ, ఇటీవల కొంతమంది ప్రముఖులకు స్క్రీనింగ్ వేశాక టీమ్ భయమంతా పోయిందని చెప్పారు. ఇది కచ్చితంగా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందని అన్నారు.

